ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
1-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 334 పేజీలు: 14 వెల: 6.50

మహాకుంభ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

భారత్‌పై సైబర్ నేరగాళ్ల పంజా 5లో

2025
కొత్త సంవత్సరం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్

## పేదల జీవితాల్లో వెలుగులే లక్ష్యం


మంగళవారం ఎల్లమందలో జరిగిన సభలో లబ్దిదారులకు ఇంటి నిర్మాణ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు

### పల్నాడు జిల్లా ఎల్లమంద గ్రామంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన సిఎం చంద్రబాబు

### 64లక్షల మందికి పెన్షన్లు ఎపిలోనే ఇస్తున్నాం..

### ప్రజలకు మాత్రమే జవాబుదారీని: సిఎం

**నరసరావుపేట, డిసెంబరు 31 ప్రభాతవార్త :** పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే నిజమైన సంక్షేమం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం నరసరావుపేట మండలంలోని ఎల్లమంద గ్రామంలో లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా ఆయన పింఛన్లు అందించారు. అనంతరం గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. తనకు హైమాండ్ ప్రజలనేని తెలిపారు. వారికి మాత్రమే జవాబుదారిగా ఉంటానని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా నిలిచిన్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల ముఖాల్లో చిరునవ్వు లేదన్నారు. గత ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నారంటే పరదాలు కట్టి, జనాన్ని బలవంతంగా తరలించేవారని విమర్శించారు. తాను మాత్రం సాదా సీదాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు చూసుకోవడమే బాధ్యతగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేశంలో 64లక్షల మందికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపి అన్నారు. ప్రతి నెల రూ.4వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

పేదరికం లేని సమాజం స్థాపించాలని కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకొని వృద్ధిలోకి తీసుకురావాలన్న ఎన్టీఆర్ ఆశయాలను అనుగుణంగా ముందు కెళ్తున్నాం అన్నారు. గాడి తప్పిన పాలనను తిరిగి గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు చెత్తపై పన్ను ఎత్తి వేసామన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217జివో రద్దు చేసామన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ >>2



## 2025లో మనమే 'గ్లోబల్ లీడర్'

### కొత్త సంవత్సరంలో 'వికసిత్ భారత్' సాకారం

### గతేడాది ఎన్ని విజయాలు సాధించినా మరింత ఉత్సాహంతో ముందుకు.. : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** సమిష్టిగా కృషిచేసి ఈ ఏడాదిలో అనేక విజయాలు అందుకున్నామని, 2025లో మరింత కష్టపడి వికసిత్‌భారత్ కలలను సాకారంచేసుకుందామని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. ప్రగతి, ఐక్యత, వికసిత్‌భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుందన్నారు. దేశం ఈ ఏడాదికాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఒక విడియో షేర్‌చేసారు. దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిన సంవత్సరం 2024 అని ప్రధాని తెలిపారు. గ్రామీణ విద్యుదీకరణ ఆర్థిక చేకూర్పు, డిజిటల్ కనెక్టివిటీ, లింగ సమానత్వం వంటి అంశాల్లో ఈఏడాది అసాధారణ ప్రగతిని సాధించామని అన్నారు. దేశ విధానాలు కార్యక్రమాలతో దేశంలో నిలకడగా మార్పులువచ్చాయని ముఖ్యంగా గ్రామీణ పట్టణ అసమతుల్యత తొలగిపోయిందన్నారు. గ్రామీణ భారత్‌లోని ప్రజల స్థితిగతులను మెరుగుపరచడంపై ఈ ఏడాది ఎక్కువ ఫోకస్ పెట్టామన్నారు. పిఎం జన్‌ధన్ యోజనతో సహా అనేక పథకాలు మంచి ఫలితాలిచ్చాయని, 54 కోట్ల మందికి మొట్టమొదటిసారి బ్యాంక్ ఖాతాదారులయ్యారని పిఎం ఆవాస్‌యోజనతో గ్రామీణ హౌసింగ్ ముఖచిత్రమే మారిపోయిందని, 3.2 కోట్లకుపైగా గృహాలు మంజూరుచేయగా 2.7 కోట్ల గృహాలు పూర్తయ్యాయని వివరించారు. లబ్దిదారల్లో 74శాతం మహిళలే ఉన్నారని చెప్పారు. గ్రామీణ విద్యుదీకరణతో గ్రామాల్లో పదేపదే పవర్‌కట్స్‌కు తెరపడిందన్నారు.

దేశంలోని ప్రతి గ్రామానికి ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చేవిధంగా నిరంతర కృషిచేసామన్నారు. ఆరులక్షల గ్రామాలకు 4జి కనెక్టివిటీ వచ్చిందన్నారు. ఇండియా గ్రోత్‌స్టోరీలో గ్రామీణభారతం ఇపుడు కీలక భాగస్వామ్యంతో ఉందన్నారు. పాలనలో మహిళల భాగస్వామ్యం పెరిగిందని, శాసనసభలు పంచాయితీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని, ఓటింగ్‌లో పాల్గొంటున్న మహిళల శాతం కూడా పెరిగిందన్నారు. యుపిఐ ఈ ఏడాది మరింతగాపెరిగిందని, 2017లో 400 మిలియన్ లావాదేవీలు జరగ్గా 2024లో 170 బిలియన్‌ల లావాదేవీలు జరిగాయన్నారు. ఈ ఏడాది ఒక్క అక్టోబరు మాసంలోనే రికార్డు స్థాయిలో 500 మిలియన్ లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. పారిశుధ్యం, ప్రజారోగ్యం పరంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి సాధించామని, 2021లో ఒకేరోజు 25 మిలియన్ కొవిడ్ వ్యాక్సిన్లువ ఏసామన్నారు. వ్యాక్సిన్ పంపిణీలోకూడా గ్లోబల్ లీడర్‌గా భారత్‌నిలిచిందనిమోడీ అన్నారు. ఆపన్న దేశాలకు 300 మిలియన్ డోసుల >>2

## జీవవైవిధ్య నగరం - అమరావతి

### డ్రోన్లద్వారా పచ్చదనం.. పరిరక్షణ

### సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట చెట్లపై సూక్ష్మ పోషకాల పిచికారీ

### పర్యావరణ, బయోడైవర్సిటీ నిపుణుల సహకారంతో వివిధ కార్యక్రమాలు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని జీవ వైవిధ్య నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సిఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఎక్స్‌వేదికలో సిఎం చంద్రబాబు, సిఎంవో తెలిపిన సమాచారాన్ని అనుసరించి డ్రోన్ల ద్వారా పచ్చదనం పరిరక్షణ ప్రయోగం ఫలితాన్ని ఇచ్చింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న చెట్లపై సూక్ష్మ పోషకాలను పిచికారి చేశారు. దీంతో ఇకపై ఇదే విధంగా డ్రోన్ల సాయంతో సమర్థంగా పర్యవేక్షించాలని ఎడిసి (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. వీటి పర్యవేక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న బఫర్ జోన్‌లో గతంలో టిడిపి ప్రభుత్వం 10 కి.మీ మేర పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీ సర్కారు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో చెట్లు ఎండిపోయాయి.

అమరావతి పునర్నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించింది.? వివిధ రకాల మొక్కలు, పక్షులు, జీవ జాతులతో ఆకర్షణీయంగా మార్చేందుకు, ఉష్ణోగ్రతలు పెరగకుండా చూసేందుకు ప్రముఖ పర్యావరణశాస్త్ర ప్రొఫెసర్, బయోడైవర్సిటీ నిపుణులు, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ సిఆర్ బాబు సూచనలు తీసుకుంటోంది. ఇప్పటికే ఆయన మిషన్ క్లీన్ గంగా ప్రాజెక్టుకు పని చేస్తున్నారు.

వివిధ రాష్ట్రాలకు పర్యావరణ సలహాదారుడిగా కూడా ఉన్నారు. సిఆర్ బాబు అమరావతిలో పర్యటించి సీడ్ యాక్సెస్ రహదారి, శాఖమూరు పార్కు, నీరుకొండ రిజర్వాయర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వాటి వివరాలు నమోదు చేసుకున్నారు. మల్కాపురంలో ఉన్న రుద్రమదేవి కొలను, పక్కనే ఉన్న శివాలయం, ఏకశిలా శాసనాలను పరిశీలించారు. కొలను చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మించడంతో పాటు వివిధ రకాల పూల మొక్కలు నాటాలని సిఆర్‌డిఎ ఆలోచన చేస్తోంది. రాజధానిలో డ్రోన్లతో పచ్చదనం, పరిరక్షణ పెంచే ప్రక్రియను సీఆర్‌డీఏ అధికారులు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.

గత ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం వీటిని సంరక్షించే చర్యలు చేపట్టకపోవడంతో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. దీనిని గమనించిన అధికారులు డ్రోన్ల ద్వారా రక్షణ చర్యలను ఉద్యాన విభాగం చేపట్టింది. దాదాపు 10 కిలోమీటర్ల మేర చెట్లపై డ్రోన్ సహాయంతో పోషకాలను పిచికారి చేయించారు. రాజధానిలో అందమైన పూల మొక్కలు, చెట్లపై సూక్ష్మ పోషకాలతో పిచికారి చేసి వాటిని సంరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో >>2

## రూ. 1016 కోట్లతో అమరావతిలో మౌలిక సదుపాయాలు

**అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 1206.79కోట్ల వ్యయంతో సిఆర్‌డిఎ మంగళవారం టెండర్లు పిలిచింది. ప్రపంచ బ్యాంక్ ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అమరావతి అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన విశయం తెలిసిందే. ఆనిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎపి సిఆర్‌డిఎ టెండర్ నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజి, నీటిసరఫరా, మురికి కాలువలు, విద్యుత్, వాటర్ లైన్, మొక్కల పెంపకం, ఇతర అభివృద్ధి పనులు చేపడతారు. లేఅవుట్ల అభివృద్ధి పథకాలనుకూడ చేపడతారు. భూ సమీకరణ పథకాలను చేపడతారు. జోన్-5బీలో ఈపనులను చేపడతారు. భూ సమీకరణ జరిగిన అబ్బరాజుపాలెం, గొర్రుపాలెం, దొండపాడు, రాయపూడి పంచాయతీల్లో అభివృద్ధి పనులను చేపడతారు. రెండేళ్లలోగా ఈ పనులను పూర్తిచేయాలని ఏపీ సీఆర్‌డీఏ టెండర్ ఉత్తర్వులో పేర్కొంది. అలాగే జోన్ 5-డీ ఏరియాలో కూడ పైన పేర్కొన్న విధంగానే మౌలిక సదుపాయాలను తుళ్లూరు, రాయపూడి, అబ్బరాజుపాలెం పంచాయతీల పరిధిలో మరికొన్ని పనులు చేపడతారు. ఈనెల 21వ తేది టెండర్లు దాఖలు చేసేందుకు చివరి గడువుగా ఎపి సిఆర్‌డిఎ టెండర్ ఉత్తర్వులో పేర్కొంది.

## పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట

### సోమవారం దాకా చర్యలు వద్దని పోలీసులకు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్నినానికి ఎపి హైకోర్టులోస్వల్ప ఊరట లభించింది. రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్ట్‌లో మంగళవారం విచారణ జరిగింది. సోమవారం (జనవరి6) వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను న్యాయస్థానం సోమవారానికి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాఫీ కేసులో పేర్నినానిని పోలీసులు 6వ నిందితుడిగా చేర్చారు. మచిలీపట్నం రేషన్ బియ్యం మాయం కేసులో పేర్నినానిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పేర్నినానిని ఏ 6గాచేర్చుతూ కృష్ణాజిల్లా బందరుతాలుక పోలీస్ స్టేషన్‌లో కేసు ఫైల్ అయ్యింది. >>2

## కొత్త సిఎస్ విజయానంద్ బాధ్యతల స్వీకరణ


మంగళవారం కొత్త సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న విజయానంద్

**విజయవాడ, డిసెంబరు31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.విజయానంద్ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సాయంత్రం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకూ సిఎస్‌గా పని చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో సిఎస్‌గా విజయానంద్ బాధ్యతలు స్వీకరించారు. 1992 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్‌ను ఎపి నూతన సిఎస్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ జిఒఆర్టి సంఖ్య 2209 ద్వారా డిసెంబరు 29న ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన సిఎస్‌గా బాధ్యతలు చేపట్టారు.1992 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ 1993లో ఉమ్మడి ఎపిలో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా తన ఉద్యోగ ప్రస్తానాన్ని ప్రారంభించారు.ఆతర్వాత 1996 వరకు రంప చోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేశారు.1996 నుండి గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు.1998 నుండి 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి,శ్రీకాకుళం, నల్గొండ జిల్లాలకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశాడు. 2007 నుండి 2008 వరకు ప్రణాళిక మరియు కార్యక్రమాల అమలు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశారు. 2008 నుండి 2009 ఎపి ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు.అదే విధంగా 2016 నుండి 2019 వరకు ఎపి జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా,ఎపి ట్రాన్స్‌కో సిఎండిగా ద్వంద్వ పాత్రలను నిర్వహించారు. 2019 నుండి 2021 వరకు రాష్ట్రంలోని కీలకమైన ఎన్నికల ప్రక్రియలను పర్యవేక్షిస్తూ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎక్స్‌అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేశారు. 2023 నుండి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ పనిచేస్తున్నారు. అంతేగాక ఇదేసమయంలో ఎపిపిసిసి, ఎపిఎస్పిసిఎల్, ఎన్‌ఆర్ >>2

## కొడాలి నాని అనుచరుడు అసోంలో అరెస్టు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు,మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుల అరెస్టుల పర్వం కొనసాగుతుంది. ఇప్పటికే అరెస్టయిన 13 మంది నిందితులు నెల్లూరు జైలులో ఉంటున్నారు. ఇప్పుడు అసోంలో మరో నిందితుడిని అరెస్ట్ చేశారు గుడివాడపోలీసులు. ఇంతకీ ఏకేసులో అన్న డీటేల్స్‌లోకి ఒక్కసారి వెళ్దాం. రెండేళ్ల కిందట గుడివాడలో 2022 డిసెంబరు 25న టిడిపి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు బట్టల షాపుపై పెట్రోల్ దాడి చేశారు. మాజీ మంత్రి కొడాలినాని అనుచరులు దాడిచేసారని అభియోగం. అప్పట్లో పోలీసులు ఈ కేసుపై స్పందించలేదనే అభియోగాలున్నాయి. ప్రభుత్వం మారగానే ఆధారాలతో పోలీసులకు టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో 9మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, పెదపారుపూడి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

## కొత్త ఆలోచనలతో నవ్యాంధ్ర ముందుకు..

### పేదరికంలేని సమాజం కోసమే స్వర్ణాంధ్ర విజన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో నవ్యాలోచనా విధానాలతో ఎపిని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తా మని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047ను రూపొందించామని పునర్ఘాటించారు.ఈ డాక్యుమెంటులో పొందు పరిచిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ మేరకు సిఎంఒ ఓ సమాచార పత్రికను విడుదల చేసింది.అరమరావతి, పోలవరం అంటే షార్ట్ కట్‌లో ఎపిగా వివరించారు. వీటి నిర్మాణపనుల్లో నూతన సంవత్సరంలో మరింత వేగం పెరుగుతుందన్నారు.

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్నిరంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర >>2

సభ్యులకు, ఏజెంట్లకు మరియు శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
కపిల్ చిట్స్
KAPIL GROUP
Creating Value | Cultivating Trust 45 years
visit us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
sricharanamedia.in

1-1pg2exHMNWJQE.qxd:1-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:34 AM Page 1





సోమవారం ఎల్లమందలో పింఛన్‌దారుల కుటుంబానికి స్వయంగా కాఫీపెట్టి అందిస్తున్న సిఎం చంద్రబాబు

# దేశంలో ధనిక సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు దేశంలోనే ధనిక ముఖ్యమంత్రిగా నిలిచారు. ఆయన కుటుంబం ఆస్తులు రూ.931 కోట్లు ఉన్నాయి. అప్పు రూ.10 కోట్లు ఉంది. రూ.15 లక్షల ఆస్తి ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ జాబితాలో అట్టడుగున నిలిచారు. ముఖ్యమంత్రుల ఆస్తుల వివరాలను సోమవారం అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం ఆయన పేరిట రూ.36 కోట్ల ఆస్తులు ఉండగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి పేరిట రూ.895 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇందులో హెరిటేజ్ ఫుడ్స్‌లో ఉన్న షేర్లనూ కలిపి లెక్కించారు. సంపన్న సిఎంలలో రెండో స్థానంలో ఉన్న అరుణాచల్ సిఎం పెమా ఖండూ ఆస్తి రూ.332 కోట్లు. ఆయనకు అత్యధికంగా రూ.180 కోట్ల అప్పు ఉంది. మూడో స్థానంలో ఉన్న కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ఆస్తి రూ.51 కోట్లు. ఆయనకు రూ.23 కోట్ల అప్పు ఉంది. రూ.55 లక్షల ఆస్తులతో జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉన్నారు. రూ.1.18 కోట్ల ఆస్తులతో కేరళ సిఎం పినరయి విజయన్ అట్టడుగు నుంచి మూడో స్థానంలో నిలిచారు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక ఏం చెప్పిందంటే.. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సిఎంల సగటు ఆస్తి రూ.52.59 కోట్లుగా ఉంది. సిఎంల సగటు ఆదాయం ఏడాదికి రూ.13,64,310గా ఉంది. 31 మంది సీఎం మొత్తం ఆస్తి రూ.1,630 కోట్లుగా ఉంది.

# విజయానంద్ బాధ్యతల స్వీకరణ

>> ఇడిక్యాప్, ఎపిఎస్ఇసిఎంల చైర్మన్ గా కూడా అదనపు బాధ్యతలను కూడా నిర్వహించారు.అంతేగాక 202324 సంవత్సరానికి సదరన్ రీజనల్ పవర్ కమిటీ చైర్‌పర్సన్‌గా కూడా విజయానంద్ పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన మార్గదర్శకత్వం లో విజయానంద్ ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ2024ను రూపొందించి నోటిఫై చేయడంలో విజయానంద్ కీలకపాత్ర పోషించారు.ఈ విధానం ద్వారా రాష్ట్రాన్ని 160 గిగా వాట్లకు పైగా జోడించడం ద్వారా గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. పునరుత్పాదక శక్తి సామర్థం కలిగిన ఈ ప్రతిష్టాత్మక విధానం సుమారుగా రూ. 10,00,000 కోట్లు పెట్టుబడులను రాబట్టడం తోపాటు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా దాదాపు 750,000 ఉద్యోగాలను సృష్టిస్తుంది.సౌర, పవన, హైబ్రిడ్ వనరులు మరియు గ్రీన్ హైడ్రోజన్‌పై దృష్టి సారించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్వీయఆర్థిక స్వావలంబన సాధించడానికి మరియు భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు గణనీయంగా దోహదపడుతుంది.విద్యుత్ రంగంలో విజయానంద్ యొక్క నైపుణ్యం దాదాపు 14 సంవత్సరాలుగా విస్తరించి ఉంది.ఇది వినూత్న నాయకత్వం మరియు వ్యూహాత్మక ప్రణాళికతో ఉంటుంది.ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ యొక్క ఇంధన మౌలిక సదుపాయాలు మరియు సామర్థ్యాలను గణనీయంగా పెంచారు. అంతకు ముందు సిఎస్‌గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ సిఎస్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.విజయానంద్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా నూతన సిఎస్ విజయానంద్ సిఎస్‌గా పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్‌కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయి ప్రసాద్,యం.టి.కృష్ణబాబు, టిటిడి ఇఓ శ్యామల రావు,జిఏడి కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,ముఖ్య కార్యదర్శులు కాంతిలాల్ దండే,జయలక్ష్మి,కుమార్ విశ్వజిత్,పలువురు కార్యదర్శులు, పలువురు శాఖాధిపతులు,సచివాలయ అధికారులు,ఉద్యోగులు,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ కు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.





ఆస్ట్రేలియాలో, న్యూజిలాండ్‌లో నూతన సంవత్సర సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# వెలుగులే లక్ష్యం

>> ఏర్పాటు చేసామన్నారు. మద్యం దుకాణాల్లో కల్లు గీత కార్మికులకు 10శాతం వాటీ కల్పించటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను గుంతలు లేని విధంగా మరమ్మత్తులు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకున్నానని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.

**పల్నాడు జిల్లా పై ముఖ్యమంత్రి వరాల జల్లు :**

పల్నాడు జిల్లాపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపించారు. సభలో ఎంపి కృష్ణదేవరాయులు పలు అంశాలను జిల్లాకు సంబంధించి సియం దృష్టికి తీసుకుని వెళ్లారు. వినతులపై స్పందించిన సిఎం చంద్రబాబు తన ప్రసంగంలో ప్రత్యేకంగా ఆయా అంశాలను ప్రస్తావించి వాటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో వరికపూడిశెల ప్రాజెక్ట నిర్మాణం కు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పెన్నా, కృష్ణ, గోదవరి నదుల అనుసంధానం చేసి సాగర్ కుడికాల్వకు తరలించే పథకం ప్రారంభిస్తామని తెలిపారు. పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. జిల్లాలో నిరుద్యోగాలకు ఉపాధి కల్పించే లెదర్ పార్కును నిర్మించటం జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించి ట్రాక్టర్‌లు, తైవాన్ స్ప్రేయర్‌లు సబ్సిడీపై అందిస్తామన్నారు. ఎల్లమంద గ్రామంలో తనను కలిసిన లబ్దిదారులకు ఇళ్ల నిర్మించి ఇస్తామన్నారు. వారి పిల్లల చదువులు బాధ్యత ప్రభుత్వం చూస్తుందన్నారు. నిర్మాణంలో ఆగిన కళ్యాణ మండపం పూర్తి చేసేందుకు నిధులు ఇస్తామని సియం చంద్రబాబు నాయుడు జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. సియం చంద్రబాబు వెంట రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర చీఫ్‌విఫ్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్యేలు డా.చదలవాడ అరవిందబాబు, కన్నా లక్ష్మినారాయణ, బ్రహ్మారెడ్డి , జిల్లా కలెక్టర్ పి ఆరుణ్‌బాబు, ఎస్పీ కె శ్రీనివాసరావు, ఐజి త్రిపాఠి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'గ్లోబల్ లీడర్'

>>వ్యాక్సిన్లు ఎగుమతిచేసామన్నారు. మౌలిక వసతుల కల్పన ఊపందుకుందని 66 ఏళ్లలో 91 వేల కిలోమీటర్లమేర హైవేలు నిర్మిస్తే తమ ప్రభుత్వం గత పదేళ్లలో మరో 54 వేల కిలోమీటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించిందని మోడీ తెలిపారు. ఆర్థికవృద్ధి, కనెక్టివిటీ, వాణిజ్యం, ఉద్యోగ అవకాశాలు దేశవ్యాప్తంగాపెరగడానికి ఈచర్యలు దోహదపడ్డాయని చెప్పారు. గత దశాబ్దకాలంలో 1.5 లక్షలకుపైగా స్టార్టప్‌లు రిజిష్టరు అయ్యాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలతో మార్కెట్‌నుంచి సానుకూల స్పందన రావడంతోపాటు రిటైల్ ఇన్వెస్టర్ల బేస్ పెరిగిందన్నారు. మూచువల్‌ఫండ్స్‌తో ఆర్థిక మార్కెట్‌లోప్రజల భాగస్వామ్యం పెరిగిందన్నారు. వికసిత్‌భారత్ దిశగా 2025లోనూ మరింత ముందుకు అడుగులు వేయడం ద్వారా 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశం కలలను సాకారంచేద్దామని ప్రధాని అభిలషించారు.

## తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ, డిసెంబరు31, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు సిఎం చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. 2024లో సంవత్సరంలో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోందని చెప్పారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేశామని అన్నారు. పేదవాడి భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామన్నారు. ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపామన్నారు. మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారు లన్నీ గుంతలు లేకుండా చేస్తున్నామని చెప్పారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టు బడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికామని అన్నారు. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు.

# కేరళ నర్స్ నిమిష ప్రియకు యెమెన్‌లో మరణశిక్ష!

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** యెమెన్‌లో ఓ హత్యానేరంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ నర్స్ నిమిష ప్రియాకు ఆ దేశాధ్యక్షుడు రషీద్ అల్ అలిమి మరణశిక్ష ఖరారు చేశారు. కేరళకు చెందిన ఈ నర్సును విడిపించేందుకు తీవ్రంగా కృషిచేస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ వెల్లడించింది. ఓ హత్యా నేరంపై దాదాపు 2017 నుంచి ఆమె యెమెన్ జైల్లో మగ్గుతోంది. కొన్ని నెలల్లోనే ఆమెకు శిక్ష అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈఅంశంపై విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పందిం చారు. ప్రియను కాపాడేందుకు ఆ కుటుంబం అన్ని అవకాశాలను అన్వేషించడాన్ని అర్థం చేసుకోగలం. ఈ విషయంలో భారత ప్రభుత్వం కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది అని పేర్కొన్నారు. నిమిష ప్రియ నర్స్ కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరింది. 2011లో కేరళకు వచ్చి థామస్ అనే వ్యక్తిని వివాహం చేసుకొంది. ఆ తర్వాత ఆమె యెమెన్‌లో ఓ క్లినిక్ తెరవాలనుకుంది. కానీ ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి వ్యాపార భాగస్వామ్యమంతోనే అది సాధ్యమవుతుంది. దీంతో అక్కడి తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష, థామస్‌జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకుని అల్‌అమల్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత తమ కుమార్తెకు సంప్రదాయ వేడుక కోసం భారత్ వచ్చిన ప్రియా అది ముగియగానే తిరిగి యెమన్ వెళ్లిపోయింది. ఆమెభర్త, కుమార్తెమాత్రం కేరళలో ఉండిపోయారు. మెహది దీనిని అదునుగా భావించి ఆమె నుంచి డబ్బు లాక్కోవడంతోపాటు వేధించినట్లు ప్రియా కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెను తన భార్యగా మెహది చెప్పుకోవడం మొదలుపెట్టి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి.2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకో వాలని భావించింది. కానీ ఆడోస్ ఎక్కువవడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లోపారేసింది. అక్కడినుంచి సొదికి వెళ్లిపోతుండగా సరిహద్దుల్లో అరెస్టు చేశారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 31/12/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 654034
2nd Prize Rs.7000/- 91009
3rd Prize Rs.3500/-
00470 21342 23795 23811 42509
57550 69939 71748 76565 92773
4th Prize Rs.200/-
0287 0418 1971 2676 3188
4229 4815 5602 6986 9121
5th Prize Rs.100/-
0546 0814 1297 1667 4099
5575 5813 5885 6400 6541
6th Prize Rs.50/-
0366 2723 4040 5343 7235 8871
0723 2749 4286 5357 7290 8905
0779 2892 4314 5379 7357 9195
0916 2959 4390 5552 7379 9334
1097 3229 4419 5747 7401 9360
1181 3290 4420 5771 7411 9429
1285 3313 4425 5807 7485 9456
1494 3503 4520 6052 7497 9464
1718 3510 4719 6243 7498 9474
1909 3518 4772 6296 7595 9500
2055 3598 4804 6439 7829 9511
2110 3641 4955 6661 7990 9530
2165 3677 5030 6748 8028 9547
2359 3700 5066 6760 8166 9578
2478 3755 5126 6851 8289 9937
2635 3840 5214 6990 8509
2700 3958 5273 7058 8857

**SINGAM SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 072119
2nd Prize Rs.7000/- 67903
3rd Prize Rs.3500/-
03170 04018 08221 11425 24924
25565 59908 81554 86625 97425
4th Prize Rs.200/-
1762 3629 4064 4935 4988
6406 6627 8077 8507 9663
5th Prize Rs.100/-
2118 2836 2964 3151 3566
4421 5026 5946 6035 9336
6th Prize Rs.50/-
0099 1617 2975 4586 6376 8831
0182 1669 3112 4594 6519 8986
0226 1714 3128 4657 6590 9130
0291 1758 3303 4792 6747 9187
0303 1911 3392 4825 7114 9216
0408 1922 3881 5126 7728 9247
0577 2083 3894 5408 7769 9302
0619 2159 3905 5489 7866 9343
0705 2201 3948 5820 8097 9481
0708 2245 4035 5911 8391 9548
0791 2387 4045 6118 8407 9658
0828 2443 4163 6133 8446 9733
0922 2533 4191 6173 8474 9735
1056 2637 4281 6181 8622 9782
1359 2658 4298 6182 8681 9943
1451 2662 4338 6223 8752
1457 2690 4430 6279 8809

**KUIL SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 231675
2nd Prize Rs.7000/- 61527
3rd Prize Rs.3500/-
22146 25896 31469 42341 55793
56120 58670 79287 80906 99972
4th Prize Rs.200/-
0089 0134 1363 1839 3057
5716 6866 6889 7201 8141
5th Prize Rs.100/-
0433 0974 2564 3737 4223
4770 7881 8210 8621 8849
6th Prize Rs.50/-
0187 1922 3172 4790 6240 7897
0273 1933 3177 4813 6290 8144
0424 1944 3194 4855 6298 8582
0428 1994 3202 4989 6383 8829
0483 2137 3362 4997 6403 8912
0494 2277 3379 5075 6767 8941
0636 2293 3630 5086 6770 8968
0931 2494 3782 5163 7092 9005
1082 2550 3802 5287 7136 9281
1303 2551 3880 5304 7250 9349
1344 2676 4001 5462 7256 9445
1440 2705 4191 5577 7338 9546
1722 2767 4420 5682 7372 9633
1766 2770 4424 5920 7511 9746
1802 2789 4470 6123 7678 9921
1803 2848 4499 6157 7696
1874 2870 4781 6236 7809

**ROSA SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 369389
2nd Prize Rs.7000/- 29703
3rd Prize Rs.3500/-
07374 10569 14621 19236 19716
27296 71810 76764 76967 92178
4th Prize Rs.200/-
0848 3435 4294 4849 7819
7924 8493 9160 9405 9495
5th Prize Rs.100/-
1213 1468 3449 3461 3572
7590 8653 8949 9280 9717
6th Prize Rs.50/-
0069 2044 3503 4916 6957 8188
0112 2315 3512 4937 7086 8366
0222 2425 3546 4988 7116 8415
0272 2438 3595 5007 7143 8472
0359 2494 3768 5213 7223 8956
0412 2509 3832 5225 7251 9018
0451 2580 3870 5506 7276 9041
0500 2605 4058 5590 7349 9061
0585 2608 4243 5801 7383 9216
0626 2661 4419 5840 7431 9536
0627 2688 4608 5967 7434 9592
0697 3024 4702 5973 7641 9677
0921 3090 4747 6157 7698 9724
0931 3181 4756 6293 7804 9795
1367 3408 4761 6484 7897 9919
1518 3421 4783 6692 8038
1667 3458 4899 6927 8106

**DEAR SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 914376
2nd Prize Rs.7000/- 20830
3rd Prize Rs.3500/-
00552 02525 08114 25213 33890
55739 59245 71386 73009 80307
4th Prize Rs.200/-
0240 1251 3488 3863 4608
4811 4995 6481 6768 7243
5th Prize Rs.100/-
0532 1319 5410 5980 6901
7404 7523 8091 8174 8972
6th Prize Rs.50/-
0035 1836 3557 5758 6947 8851
0052 1891 3597 5796 7116 8868
0110 1892 3609 5896 7146 9145
0223 2095 3642 5928 7159 9150
0271 2236 3725 6024 7290 9171
0278 2390 4102 6176 7556 9258
0320 2487 4323 6186 7633 9507
0417 2687 4375 6286 7657 9580
0873 2756 4455 6409 7934 9649
1041 3119 4580 6438 8151 9670
1189 3176 4660 6445 8182 9728
1435 3327 4690 6459 8215 9895
1468 3330 4968 6625 8284 9941
1505 3394 5170 6668 8512 9965
1579 3409 5330 6697 8525 9972
1614 3434 5653 6712 8573
1749 3478 5672 6942 8581

**THANGAM SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 234765
2nd Prize Rs.7000/- 65209
3rd Prize Rs.3500/-
02377 12384 16314 17400 25977
30409 44871 61872 67181 93771
4th Prize Rs.200/-
0646 1946 5012 5234 5350
6864 7144 7606 7996 8060
5th Prize Rs.100/-
1880 1916 2309 3411 4581
5088 5543 7279 8803 9845
6th Prize Rs.50/-
0028 1635 2926 4443 6270 8186
0100 1786 2941 4616 6357 8204
0238 1822 3179 4675 6383 8406
0296 1867 3331 4984 6453 8434
0388 2031 3440 5020 6583 8526
0463 2052 3619 5319 6764 8678
0505 2054 3677 5578 6861 8681
0520 2067 3745 5591 6899 8884
0812 2089 3866 5658 6954 9004
0959 2125 3874 5662 7034 9439
0979 2426 3939 5710 7394 9567
1060 2464 4054 5805 7418 9838
1218 2602 4133 5970 7562 9858
1232 2735 4195 5989 7646 9864
1397 2805 4310 6070 7820 9928
1514 2836 4338 6074 7983
1569 2873 4383 6079 7984

## THE GOVERNMENT OF BODOLAND
Results of 31/12/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 842358
2nd Prize Rs.7000/- 41214
3rd Prize Rs.3500/-
01740 06468 18363 42171 46112
74218 80757 92917 94723 96877
4th Prize Rs.200/-
0061 0731 0845 4402 4760
4899 5379 5683 6524 8174
5th Prize Rs.100/-
0548 0823 4534 5547 6612
6844 8653 8658 8963 9586
6th Prize Rs.50/-
0075 1723 3635 5109 6518 8956
0119 1866 3785 5200 6702 9008
0139 2015 3812 5335 6853 9097
0162 2076 3902 5653 7242 9155
0228 2169 3906 5664 7556 9211
0245 2392 3925 5665 7608 9227
0264 2506 3958 5672 7684 9422
0328 2524 3960 5680 7721 9429
0440 2525 3990 5698 7923 9453
0560 2610 4161 5741 8165 9618
0629 2687 4271 5848 8207 9803
0668 2823 4366 5906 8277 9805
0762 2825 4481 5908 8468 9862
1176 2983 4549 6184 8573 9937
1185 3148 4591 6214 8638 9946
1192 3293 4766 6301 8920
1245 3383 5102 6502 8943

**NALLANERAM SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 192584
2nd Prize Rs.7000/- 42074
3rd Prize Rs.3500/-
09023 09048 10680 19085 63653
64834 78838 78844 79120 82789
4th Prize Rs.200/-
0124 0530 0777 1559 2697
4263 6844 7943 8474 9650
5th Prize Rs.100/-
1571 2801 3643 3729 4426
4775 6040 6985 9119 9987
6th Prize Rs.50/-
0081 2097 3838 5266 7211 8840
0378 2165 4058 5337 7225 8895
0455 2219 4073 5656 7245 8945
0497 2248 4085 5689 7808 9140
0537 2306 4110 5691 7904 9284
0545 2617 4224 5723 8121 9317
0573 2825 4261 5769 8166 9570
0770 2842 4431 5890 8193 9586
0883 2845 4705 5949 8232 9593
0961 2968 4727 6015 8246 9659
1104 3167 4736 6111 8261 9707
1257 3276 4779 6121 8312 9735
1428 3326 4995 6587 8362 9799
1448 3351 5053 6660 8412 9988
1479 3444 5149 6784 8517 9998
1736 3573 5186 7063 8656
1923 3576 5193 7072 8670

**KUMARAN SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 833801
2nd Prize Rs.7000/- 32338
3rd Prize Rs.3500/-
06413 14110 29508 51259 74311
74803 75526 75719 83367 94994
4th Prize Rs.200/-
0756 1078 1937 2371 5037
5502 5912 7126 7417 9157
5th Prize Rs.100/-
0316 0524 1378 2904 3735
4757 6515 7979 9056 9967
6th Prize Rs.50/-
0000 1914 3313 4840 5861 7996
0054 2000 3329 4875 5879 8111
0109 2319 3342 5044 5973 8294
0254 2324 3355 5144 6037 8431
0335 2415 3539 5163 6072 8519
0357 2470 3582 5227 6104 8769
0535 2501 3686 5289 6132 8947
0864 2563 3693 5299 6176 9089
0937 2610 3776 5376 6178 9111
1029 2816 4015 5424 6521 9140
1117 2819 4016 5577 6822 9172
1297 2841 4107 5600 6929 9452
1377 2879 4117 5675 7294 9530
1416 2991 4305 5677 7383 9825
1547 3127 4642 5694 7438 9904
1558 3137 4699 5774 7538
1581 3141 4747 5803 7954

**VISHNU SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 362336
2nd Prize Rs.7000/- 46458
3rd Prize Rs.3500/-
03650 11403 15470 21165 49986
72279 72466 81195 83360 84317
4th Prize Rs.200/-
1257 1331 2409 3224 3658
7224 8054 8901 9114 9794
5th Prize Rs.100/-
2777 2948 3504 3970 4133
4865 6291 6566 8203 9434
6th Prize Rs.50/-
0012 1850 2711 4628 6343 8423
0059 1941 2914 4661 6483 8578
0070 2017 2951 4862 6485 8733
0190 2047 2997 5049 6521 8852
0419 2107 3027 5197 6914 8922
0518 2125 3344 5268 6953 9010
0551 2140 3366 5278 7050 9014
0767 2240 3387 5297 7092 9160
0768 2339 3532 5327 7297 9279
0859 2370 3604 5535 7326 9333
0891 2383 3617 5786 7718 9464
1069 2410 3647 5886 8138 9687
1084 2490 3659 5980 8140 9823
1120 2518 3854 5997 8154 9869
1371 2632 3990 6176 8167 9974
1688 2687 4372 6181 8241
1760 2697 4573 6225 8289

**SWARNALAXMI SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 893821
2nd Prize Rs.7000/- 93120
3rd Prize Rs.3500/-
14549 25322 36152 47130 58152
58853 69822 71373 71828 82871
4th Prize Rs.200/-
0052 1568 1753 2289 2555
5335 8084 8677 9189 9341
5th Prize Rs.100/-
0310 0339 1611 2833 3179
3602 5422 6371 6947 9990
6th Prize Rs.50/-
0037 1535 3396 4731 5939 7674
0079 1587 3403 4748 5979 7718
0252 1741 3575 4916 6010 8565
0259 1891 3656 4975 6105 8570
0390 1922 3702 4976 6135 8595
0436 2075 3751 5096 6214 8803
0878 2297 3774 5116 6512 8988
0972 2343 3920 5173 6732 9354
1011 2456 4148 5315 6768 9381
1095 2629 4205 5334 6806 9473
1158 2823 4211 5366 6844 9552
1185 2917 4243 5390 6854 9559
1243 2946 4383 5580 7016 9569
1298 2993 4444 5640 7047 9615
1471 3097 4458 5676 7287 9660
1476 3171 4633 5809 7366
1534 3215 4710 5814 7426

**LION SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 513912
2nd Prize Rs.7000/- 57340
3rd Prize Rs.3500/-
13372 24420 24876 35782 46632
57769 68603 79574 81476 92335
4th Prize Rs.200/-
0070 1420 2100 3644 4482
4945 8803 9313 9581 9840
5th Prize Rs.100/-
0119 2451 2507 3194 3646
4815 5207 5619 6740 8577
6th Prize Rs.50/-
0012 1997 3693 5692 7227 9072
0067 2104 3764 5765 7310 9135
0113 2161 3783 5794 7487 9149
0156 2232 3800 5855 7560 9153
0268 2333 4078 6091 7584 9202
0346 2341 4235 6093 7862 9320
0405 2348 4370 6420 8152 9409
0547 2736 4378 6507 8175 9422
0856 2739 4479 6565 8332 9492
0913 2864 4494 6667 8342 9756
1291 2867 4621 6689 8381 9858
1708 2934 4685 6711 8504 9871
1750 2997 4939 6817 8716 9948
1774 3196 5265 6842 8832 9957
1862 3334 5286 6999 8902 9993
1863 3373 5476 7181 8978
1911 3423 5572 7194 9036

# నవ్యాంధ్ర ముందుకు..

>> సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు. విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు.ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చు తగ్గులను సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. నైపుణ శిక్షణ ఇప్పించి, మానవవనరుల అభివృద్ధి చేయటం మూడో సూత్రంలో ప్రధానమని తెలిపారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవించేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్‌లో చేర్చామని చంద్రబాబు వివరించారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రజల తలరాతల్ని, భావితరాల భవిష్యత్తును మార్చే డాక్యుమెంట్ ఆవిష్కరణ సరికొత్త చరిత్రకు నాందిపలికారని అన్నారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ 1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యమని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్, ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు, దగ్గర్లోనే ప్రైమరీ హెల్త్ సెంటర్స్, టెలిమెడిసిన్ సౌకర్యాలు, అత్యవసర వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. బ్యాంకింగ్ సేవలు, రుణాలు, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్థానిక సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తారు. ఆర్థిక కార్యకలాపాలు చేపడతారు. విజన్ 2047లో భాగంగా మహిళలకు అధిక అవకాశాలు కల్పిస్తారు. ఇంటి నుంచే పనిచేసుకుని ఆదాయం పొందే విధానం అందుబాటులోకి తెస్తారు. మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక మద్దతివ్వనున్నారు. మహిళా ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. సీనియర్ సిటిజన్స్‌కు పొదుపు సంఘాలు ఏర్పాటు చేస్తారు. పర్యాటక ఆదాయాన్ని 4 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని లక్ష్యయంగా నిర్ణయించుకున్నారు. ఉపాధి, ఉద్యోగాలకు పారిశ్రామిక పార్కులు, టౌన్‌షిప్స్ ఏర్పాటు చేయనున్నారు.

గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్రపంచస్థాయి పారిశ్రామిక పార్కులు, అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయ ఖర్చుల తగ్గింపు, భూమి సారం పెంపు, పంటల మార్పిడి, అధిక విలువ కలిగిన పంటల సాగు, ఆక్వా క్లస్టర్ల ఏర్పాటు, వ్యవసాయంలో సౌర విద్యుత్ వినియోగం, ఈట్రాక్టర్ల వాడకం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఐఓటీ, డ్రోన్లు, రోబోటిక్స్, చీడపీడల గుర్తింపు, నియంత్రణకు ఉపగ్రహ సాంకేతికతకు ప్రాధాన్యమిస్తారు. ఆక్వాతో పాటు మామిడి, అరటి, మిరప, కాఫీ, పామోలిన్, సుగంధ ద్రవ్యాల పంటలకు స్పెషల్ హబ్‌లు ఏర్పాటు చేయనున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఈ సభలో ప్రసంగిస్తూ పారిశ్రామిక రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన వ్యాఖ్యానించారు. జిల్లా కలెక్టర్ల రెండవ రోజు సదస్సులో ఆయన మాట్లాడుతూ స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టాలి పోటీ పడుతూ పనిచేయాలి అప్పుడే పెట్టుబడులు పెరుగుతాయి..పెట్టుబుడులు ఆకర్షించడానికి దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో మనం ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందుండాలి. పెద్ద పెద్ద పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి రావాలని ప్రతిపాదనలు వస్తే వాటిని సచివాలయం స్థాయి నుంచి మేం పర్యవేక్షిస్తుంటాం.కానీ జిల్లాల్లో ఎంఎస్‌ఎంఈ రంగంలో చిన్న చిన్న పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ముందుకు వస్తున్న వారికి అనుమతులు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం జరగరాదు.20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. సీఎం చంద్రబాబు ముందు చూపుతో రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్ రాష్ట్రాన్ని శక్తివంతం చేస్తోంది.పార్టీ సిద్ధాంతాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని, పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పింఛన్లు ఒకరోజు ముందే 31వ తేదీనే ఇస్తున్నామని, ప్రజలు అనుకుంటే ఏదైనా సాధ్యం చేస్తారని పేర్కొన్నారు. తెలుగువారంతా చేసుకునే పండుగ సంక్రాంతి అని, మళ్లీ మీ అందరి జీవితాల్లో శుభం జరగాలని ఆశించారు.

# పేర్ని నానికి హైకోర్టులో స్వల్ప ఊరట

>> దీంతో ఏక్షణమైనా మాజీ మంత్రి అరెస్ట్ ఖాయం అనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. దీంతో పేర్నినాని పరారీలో ఉన్నట్లు తెలిసింది. అయితే అనూహ్యంగా పేర్నినాని హైకోర్టును ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఈరోజు ఉదయం హైకోర్టులో పేర్నినాని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పేర్ని నాని తరపున న్యాయవాదలు ఈ పిటిషన్‌ను మూవ్ చేశారు. లంచ్ మోషన్ పిటిషన్‌ను అనుమంతించిన హైకోర్టు.. మధ్యాహ్నం 2:30 గంటలకు విచారణకు అంగీకరించింది. కాసేపటి క్రితమే పేర్నినాని పిటిషన్‌పై న్యాయస్థానంలో విచారణకు రాగా.. సోమవారం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

# అమరావతి

>> సీడ్ యాక్సెస్ రహదారి విభాగం పై ఉన్న మొక్కల సంరక్షణకు సైతం డ్రోన్ల వినియోగిస్తామని ఏడీసీ ఉద్యాన విభాగ అధికారి ధర్మజా తెలిపారు. డ్రోన్‌ల వినియోగం వల్ల సమయం ఆదాతో పాటు వృథాను అరికట్టవచ్చన్నారు. ఒక్కో డ్రోన్ 25 నిమిషాలు నిర్విరామంగా గాలిలో ఎగురుతూ చెట్లకు పోషకాలు అందిస్తోంది. గంటకు సుమారు 36 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి చెట్లపై పిచికారీ చేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 01-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
విదియ రా.2.24
ఉత్తరాషాఢ రా.11.45
వర్జ్యం తె.3.39-5.13
దు.ఘ.11.56-12.40
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ప్రయాణాలు.

**వృషభం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**మిథునం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. సోదరుల కలయిక.

**సింహం:** పిల్లల విద్యావిషయంలో ఒక స్థిరమైన నిర్ణయం తీసుకుంటారు. వస్తులాభాలు.

**కన్య :**మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు కొన్ని అవార్డుల రావచ్చు. వాహన సౌఖ్యం.

**తుల :** మీరు ఆశించిన ఉత్తరాల జవాబులు ఫలితాలు ఈ రోజు మీకు అందక పోవచ్చు.

**వృశ్చికం:**పుణ్యక్షేత్రాలకు, తీర్థయాత్రలకు దైవదర్శనానికి మీరు వేసుకున్న కొన్ని ప్రణాళికలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితం చేతికందలేదని విచారించకండి. ఈ రోజు మంచి ఫలితాలు చవి చూస్తారు.

**మకరం:** చిన్ననాటి స్నేహితునితో కలిసి పాతజ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు.

**కుంభం:**మానసిక వత్తిడి నుండి బయటపడటానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారు.

**మీనం :** ఆహార ఆరోగ్య సూత్రాలను పాటిస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

01-01Pg3exHMNWJQECR.qxdo/p:01-01Pg3exHMNWJQECR.qxd 1/1/02 8:14 AM Page 1



# రాష్ట్ర ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** కొత్త సంవత్సరంలో నవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరి కలలు సాకారం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజలంతా ఆనందంగా, సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో వర్థిల్లాలని కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తినిస్తూనేనవ్యాంధ్రప్రదేశ్ తో పాటు ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సరానికి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన ఎజెండాలుగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

# తిరుమలలో విస్తృత ఏర్పాట్లు!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే దేవుని ఆలయంతోబాటు పరిసరాల్లోనూ, తిరుమలకొండంతా విద్యుద్దీ పాలతో ముస్తాబుచేసే పనులు మొదలయ్యాయి. జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు వైకుంఠంద్వారం తెరచిఉంచి భక్తులకు మోక్ష మార్గం ప్రవేశం కల్పించేలా ఇప్పటికే ఆన్‌లైన్‌లో 19,500 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెటు (మహాలఘు దర్శనమే), 1.40లక్షలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు(రూ.300) విడుదల చేయడం, భక్తులు పొందారు. ఇక ఆఫ్‌లైన్‌లో సామాన్యభక్తులకు వీలుగా తిరుపతిలోని 9చోట్ల ఏకంగా 10,11,12తేదీలకు మూడురోజులకు 1.20లక్షలు టోకెన్లు జనవరి 9వతేదీనే జారీ చేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలో, తిరుమలలో టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో వేచివుండే భక్తులకోసం గ్యాలరీలను, జర్మన్ షెడ్లను పూర్తిస్థాయిలో సిద్దంచేస్తున్నారు. జనవరి 10వ తేదీ శుక్రవారం అర్ధరాత్రి 1గంట దాటిన తరువాత ఆనందనిలయంలో బంగారువాకిలికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరవనున్నారు. అనంతరం వైకుంఠద్వారాన్ని పూర్తిస్థాయిలో విద్యుత్‌దీపాలుతో, పుష్పాలంకరణలు చేసి స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహిస్తారు. ఆ తరువాత

## సామాన్యభక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు

## ఆ రోజుల్లో తిరుపతిలోనూ భక్తులు గదులు పొందాలి

ఆగమోక్తంగా విశేష ఆభరణాల అలంకృతుడ్ని చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం 10వతేదీ ఉదయం 5గంటలలోపే ప్రోటోకాల్ విఐపిలకు దర్శనం కల్పిస్తారు. తదనంతరం టిక్కెట్, టోకెన్ కలిగిన సామాన్యభక్తులను ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనం మొదలవుతుంది. పురాణాల ప్రకారం వైకుంఠద్వార దర్శనం విశిష్టత కలిగింది. వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒకరోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని ,అలాగే అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6నెలలు ఉత్తరాయణంగా, రాత్రి 12గంటలు ఇక్కడ 6నెలలు దక్షిణాయణంగా పరిగణిస్తారు. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తారు. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజూ జరిగే ప్రక్రియ. భూలోకం కాల మానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియ. ఈ 40నిమిషాలు భూలోకంలో 10రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే మహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుందనే పురాణాల కథనం. కాగా జనవరి 10వతేదీ నుండి19వతేదీ వరకు తిరుమలకు వచ్చే భక్తులు తిరుపతిలోనూ గదులు పొంది వసతి సౌకర్యం కల్పిం చుకోవాలని, పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు పరిమి తంగా మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుందని, సిఫార్సులు చెల్లవని టిటిడి పేర్కొంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు మహాలఘు(జయ విజయుల వరకే)దర్శనం మాత్రమే ఉంటుంది.

# తిరుమల సమాచారం

## పాలకమండలి నిర్ణయమే ఫైనల్ !

### - మంచి అంశాలు చర్చించి అమలు చేయండి

### - టిటిడి ఛైర్మన్‌తో సిఎం చంద్రబాబు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల ఆలయం ప్రాశస్త్యం, శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచానికి మరింత ఇనుమడింపజేసేలా పాలకమండలిలో తీసుకునే ఏ మంచి నిర్ణయానికి తనపూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసానిచ్చారు. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తి చేయడానికి, భక్తులకు సౌకర్యాలు కల్పన, మరింత త్వరగా సంతృప్తికరంగా ఏడుకొండలస్వామి దర్శనం చేయించడంలో ఆధునిక సాంకేతిక వ్యవస్థ అమలుకు మీరు తీసుకున్న మంచి ఆలోచనలను అమలుచేయాలని సూచించారు. అమరావతిలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. తిరుమలలో భక్తులు గంటలతరబడి వేచివుండకుండా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్(ఏఐ)అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఛైర్మన్ వివరించారు. ఇందుకు మంచి అనుభవం ఉన్న నిపుణులు ముగ్గురిని ఎంపికచేసి తగిన నిర్ణయం తీసుకోవాలని సిఎంకు విన్నవించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంకేతిక నిపుణులతో పరిజ్ఞానం కలిగిన సంస్థలతో సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారు. తిరుమల ఆలయంలో భక్తుల తోపులాట, సిబ్బంది దురుసుప్రవర్తనపై ఫిర్యాదులు రావడంతో టిటిడి ఉద్యోగులు, సిబ్బందికి నేమ్‌బ్యాడ్జ్ పెట్టాలని పాలకమండలి నిర్ణయాన్ని టిటిడి అధికారులు తిరస్కరించారని ఈ సందర్భంగా ఛైర్మన్ నాయుడు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ మంచి నిర్ణయం అయినా పాలకమండలిలో నిర్ణయం తీసుకుని ఆదేశించాలని, అమలుచేయాలని స్పష్టం చేశారు. అంతేగాక తిరుపతిలో దేవుని డబ్బులతో స్విమ్స్ ఆస్పత్రిలో భవనాలు నిర్మాణం, చిన్న పిల్లల ఆస్పత్రి భవనాల నిర్మాణాలపై సిఎంకు వివరించారు. భవనాల నిర్మాణాలను ఆపేయడంపై పాలకమండలిలో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

స్విమ్స్‌కు రావలసిన 80కోట్లు రూపాయలు ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలని సిఎంను కోరారు. సానుకూలంగా స్పందిం చారని తెలిపారు. టిటిడిలో పాలకమండలి తీసుకునే నిర్ణయాలు అమలుచేసే దిశగా చూడాలని ఛైర్మన్ బిఆర్ నాయుడుకు సిఎం చంద్రబాబు అనుమతి నివ్వడంతో టిటిడి అధికారుల తీరు ఏ పాటిదో చూడాల్సిందే. ఎస్వీబిసిలో జరిగిన పలు అంశాలపై చర్చించి ప్రక్షాళన చేయాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులకు పదోన్నతులు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరం తీపి కబురు చెప్పింది. వారికి సీనియార్టీని అనుసరించి పదోన్నతులు కల్పించింది. ఐదుగురు ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు కల్పించింది. పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ సీఎస్‌గా సురేష్ కుమార్‌ను నియమించింది. ప్రస్తుతం కేంద్రంలో సాల్మన్ ఆరోక్య రాజ్ డిప్యుటేషన్‌పై ఉన్నారు. కార్తికేయ మిశ్రా, వీరపాండ్యన్, దిబీ శ్రీధర్‌కు.. కార్యదర్శి హోదా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంఓలో సహాయ కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా ఉన్నారు. కొత్తగా అక్కడే సీఎం కార్యదర్శిగా కార్తికేయ మిశ్రాకు పదోన్నతి కల్పించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈఓగా వీరపాండ్యన్‌ను నియమించింది. కడప జిల్లా కలెక్టర్‌గా బీ శ్రీధర్ కొనసాగనున్నారు. ఇద్దరు ఐపీఎస్‌లు విక్రాంత్ పాటిల్, సిద్ధార్థ్ కౌశల్‌కు ఏపీ ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది.

# అనుబంధ ఆలయాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల శోభ

## విస్తృతంగా పర్యటించి, పరిశీలించిన ఇఒ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చుట్టు పక్కల గ్రామాల్లోని ఆలయాల్లో రాబోవు మహాశివరాత్రిన ఘనంగా నిర్వహించుటకు శోభాయమానంగా తీర్చి దిద్దాలని ఆదేశించినట్లు ఇఒ టి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసరాల్లో ఆలయాలను పరిశీలించామన్నారు. తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి, ఊరందూరు గ్రామంలోని ఆలయాలను పరిశీలించారు. అలాగే నిర్మాణంలో ఉన్న పనులను కూడా పరిశీలించినట్లు తెలిపారు. పెద్ద కన్నలి గ్రామంలోని ఆగస్తీశ్వరాలయాన్ని పరిశీలించామన్నారు. ఇక్కడ చిన్న వర్షానికే లీకేజ్ ఉందని పరిశీలించామన్నారు. ఇక్కడ ప్రజలు నిరుపేదల కోసం కళ్యాణ మండపాన్ని కోరాం న్నారు. మహాశివరాత్రికి ప్రధాన ఆలయంతో పాటు సేవలు అందించుటకు చర్యలు తీసుకోనున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు. అనుబంధ ఆలయాలకు సంబంధించి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పలు సూచనలు చేసారని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా పట్టణంలోని కుమారస్వామి



ఆలయాలను పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

తిప్ప కింద నిర్మించిన మండపాన్ని పరి శీలించామని దీనిని జనవరి 20 నప్రారంభించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఇఒ వివరించారు. అనుబంధ ఆలయాలకు మహర్దశ కల్పించుటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా సుమారు రూ.7కోట్లతో చేపట్టిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణాన్ని పరిశీలించామన్నారు. పనుల్లో వేగం పెంచుటకు కాంట్రాక్టర్లకు ఆదేశించినట్లు ఇఒ వివరించారు. కాగా ఏడుగంగమ్మల అలయం వద్ద ఇంకా ఏవైనా సదుపాయాలు కావాలేమో? పరిశీలించామన్నారు. ఇప్పటికే దుర్గమ్మ కొండపై సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులను పరిశీలించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ంరెండు కొత్త రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా సన్నిధివీధిలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు స్వర్ణముఖి కరకట్ట మీదుగా టూరిస్టు బస్టాండు వరకు ప్రత్యేమ్నాయ రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు. కాగా పట్టణంలోని బిక్షాల గాలి గోపురం నుంచి శ్రీరామమందిరం వరకు ప్రత్యేకంగా 60అడుగుల రోడ్డును నిర్మిస్తున్నట్లు ఇఒ బాపిరెడ్డి వివరించారు.

# ఏడుకొండలస్వామికి దివ్యప్రబంధ అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 31ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు రెండవరోజు మంగళవారం రాత్రి వేదోక్తంగా పారాయణం చేశారు. జనవరి 23వతేదీ వరకు అధ్యయనోత్సవాలు తిరుమలేశుని ఆలయంలో కొనసాగుతాయి. 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజ నూట్రందాది. 24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, ఆలయ పేష్కార్ రామకృష్ణ అర్చకులు పాల్గొన్నారు.

# రైల్వేలో 2025లో సెలవులు..

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 31,ప్రభాత వార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 2025సంవత్సరానికి గాను సాధారణ, ఐచ్చిక సెలవులను సంబంధిత ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాదిలో మొత్తం 20సాధారణ, మరో 27ఐచ్చిక సెలవులు కలిపి మొత్తం 47సెలవులు ఉన్నాయి. రైల్వేలో సాధారణ, ఐచ్చిక(ఆర్‌హెచ్) సెలవులు : జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం (ఆర్‌హెచ్), 13న భోగి, 14న సంక్రాంతి/ పొంగల్, 15న కనుమ, 26న గణతంత్ర దినోత్సవం, 28న షబ్-ఎ-మెహరాజ్(ఆర్‌హెచ్), ఫిబ్రవరి 3న శ్రీ పంచమి (ఆర్‌హెచ్), 14న షబ్-ఎ-బరాత్(ఆర్ హె చ్), 26న మహా శివ రాత్రి, మార్చి 14న హోలీ, 21న షహాదత్ హజ్రత్ అలీ(ఆర్‌హెచ్), 28న జమాతుల్ వద/షబ్-ఎ- ఖాదం (ఆర్‌హెచ్), 30న ఉగాది /తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం, 31న రంజాన్(ఈద్- ఉల్-ఫితర్), ఏప్రిల్ 6న శ్రీరామ నవమి, 10న మహావీర్ జయంతి (ఆర్‌హెచ్), 14న అంబేద్కర్ జయంతి, 18న గుడ్‌ఫ్రైడే, మే బుద్ధ పూర్ణిమ (ఆర్‌హెచ్), జూన్ 7న బక్రీద్ (ఈద్-ఉల్-అద్హా), 15న ఈద్-ఎ-ఘదీర్(ఆర్‌హెచ్), 27న రాధ యాత్ర(ఆర్‌హెచ్), జూలై 5న మొహర్రం తొమ్మి దవ రోజు(ఆర్ హెచ్), 6న మొహర్రం, 21న బోనాలు ప్రారంభం, ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం, 9న శ్రావణ పూర్ణిమ/రాఖీ పూర్ణిమ (ఆర్‌హెచ్), 15న స్వాతంత్ర్య దినోత్స వం, 16న కృష్ణాష్టమి, 27న వినా యక చవితి, సెప్టెంబరు 5న మిలాద్- ఉన్- నబీ, 21న బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం, 30న దుర్గాష్టమి, అక్టోబర్ 1న మహార్ నవమి, 2న గాంధీ జయంతి, విజయ దశమి, 4న యజ్‌ధామ్ షరీఫ్(ఆర్‌హెచ్), 10న కార్వా ఛౌత్(ఆర్‌హెచ్), 19న నరక చతుర్థి(ఆర్‌హెచ్), 20న దీపావళి, 23న భాయిదూజ్ (ఆర్‌హెచ్), 28న ఛాట్‌పూజా (ఆర్ హెచ్), నవంబర్ 5న కార్తీక పౌర్ణమి(ఆర్‌హెచ్), 16న హజ్రత్ సయ్యద్ మొహమ్మద్ జావన్ పూరి మహ్దీమౌద్ జయంతి (ఆర్‌హెచ్), డిసెంబరు 24న క్రిస్మస్ ఈవ్(ఆర్‌హెచ్), 25న క్రిస్మస్, 26న బాక్సింగ్ డే(ఆర్‌హెచ్).

# రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల గడువు రెండు నెలలు పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పాటు జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీచేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, ఐఏఎస్, గారు మంగళవారం నాడు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ప్రకటనలో సంచాలకులు తెలియజేశారు.

# తిరుమలలో నాగుపాము భయం

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై తరచూ నాగుపాములు, ఇతరత్రా విషసర్పాలు ప్రత్యక్షమవ్వడం జరుగుతోంది. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని ఎంబిసి ప్రాంతంలో జలప్రసాదిని వద్ద నాగుపాము పడగవిప్పడంతో అక్కడ భక్తులు భయంతో పరుగులుతీశారు. సమాచారం అందుకున్న స్నేక్‌కేచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని చాకచక్యంగా పామును పట్టుకుని సమీపంలోని అటవీప్రాంతంలో వదలిపెట్టాడు.

# సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సమర్పించడానికి ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్త** న్యాయవాదులు తాము న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నట్లుగా సమర్పించాల్సిన సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్యుమెంట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు సమర్పించేందుకు గాను గడువును డిసెంబరు 31,2024 నుండి 2005 ఫిబ్రవరి 15 వరకు పొడిగించినట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. న్యాయవాదులు తాము ప్రాక్టీసు చేస్తున్నట్లుగా వకాలత్‌లు, మెమో ఆఫ్ అపీరియన్స్ తదితరాలను రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు పంపాలని బార్ కౌన్సిల్ గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. సర్టిఫికెట్, ప్లేస్ ఆఫ్ ప్రాక్టీస్(వెరిఫికేషన్) రూల్స్ 2015 ప్రకారం బార్ కౌన్సిల్‌కు 5 సంవత్సరాల నుండి ప్రాక్టీసులో ఉన్నట్లుగా డిసెంబరు 31 లోపు డాక్యుమెంట్లను దాఖలు చేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే న్యాయవాదులు, పలు బార్ అసోసి యేషన్‌లు సదరు వకాలత్ తదితరాలను కాపీ డిపార్ట్‌మెంటు నుండి, న్యాయస్థానాల నుండి తీసుకోవడానికి కాలాతీతమవుతున్న దృష్ట్యా సదరు కాలాన్ని పొడిగించమని కోరాయి. దాంతో రాష్ట్ర బార్ కౌన్సిల్ 2024 డిసెంబరు 29న సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో 2025 ఫిబ్రవరి 15 వరకు సదరు డాక్యుమెంట్లను బార్ కౌన్సిల్‌కు సమ ర్పించ డానికి కాలాన్ని పొడిగిస్తూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు.

# 2025లో దేశవ్యాప్తంగా వంద పైగా వందేభారత్ రైళ్లు



### మరో రెండు అమృత్‌భారత్‌లు కూడా..

### నేటి నుంచి రైల్వే కొత్త టైంటేబుల్

### భారీగా మార్పులు, చేర్పులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 31, ప్రభాతవార్త:** నేటి నుంచి ఆరంభం కానున్న 2025 యేడాదిలో దేశ వ్యాప్తంగా మరో వందకుపైగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరో రెండు అమృత్‌భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులు పట్టాలు ఎక్కనున్నాయి. భారతీయ రైల్వేలో తిరిగే రైళ్ల రాకపోకల వివ రాలతో, తాజా సమాచారంతో కూడిన రైల్వే కొత్త టైంటేబుల్ జనవరి 1 నుంచి అమలులోకి రానున్నట్లు రైల్వేబోర్డు అభిజ ్ఞవర్గాలు తెలిపాయి. రానున్న కొత్త సంవత్సరంలో దేశవ్యాప్తంగా తిరిగే రైళ్ల రాకపోకలు, ప్రయాణికులకు, వినియో గదారులకు ఉపయోగపడే ముఖ్య సమాచారం, వివరాలు గల ట్రైన్స్ ఎట్ గ్లాన్స్ నెంబర్ 45కాగా, తెలుగు రాష్ట్రాలకు చెందిన దక్షిణమధ్య రైల్వే జోన్‌కు సంబంధించిన రైల్వే టైంటేబుల్ నెంబర్ 79కూడా నేటి నుంచి అమలులోకి రానుంది.

## రైల్వే కొత్త టైంటేబుల్‌లోని ప్రధానాంశాలు

ఈ యేడాదిలో దేశ వ్యాప్తంగా రైల్వేశాఖ మొత్తం 136 వందేభారత్ ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైలు సర్వీసులతోపాటు మరో రెండు అమృత్ భారత్, ఒక నమో భారత్, ర్యా పిడ్ రైలు (వందే మెట్రో) లను అందుబాటులో తీసుకురానుంది. దక్షిణ మధ్య రైల్వేలో కొత్తగా ఆరు ఎక్స్‌ప్రెస్ మరో ఆరు ప్యాసింజర్, రెండు సబర్బన్ రైలు సర్వీసులతోపాటు తెలుగు రాష్ట్రాల మీదుగా ఇతర రైల్వేజోన్‌లకు చెందిన పది రైలు సర్వీ సులను అందుబాటులోకి తెచ్చింది. అలాగే 28 ఎక్స్‌ప్రెస్, మరో ఆరు రైలు సర్వీసులను గమ్యస్థానాలకు పొడిగించింది. ప్రయాణికుల సౌక ర్యార్థం 66 రైల్వేస్టేషన్లలో హాల్టింగ్‌లను ప్రయోగాత్మకంగా కల్పిం చింది. 88 ఎంఎంటిఎస్ రైలుసర్వీసుల వేళలను సవరించడంతోపాటు 16 జతల రైలు సర్వీసులకు అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞా నంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలను నడుప నుంది. రెండు ఎక్స్ ప్రెస్ మరో 199 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసుల నెంబర్లను మార్చా రు. దక్షిణమధ్య రైల్వే జోన్‌లో 8, ఇతర రైలే జోన్‌లకు చెందిన మరో 10 ప్రత్యేక రైలు సర్వీసుల వేళలను టైంటేబుల్‌లో పొందు పరిచారు. 148 రైలు సర్వీసులకు మేజర్ రైల్వేస్టేషన్లలో వేళలను సవరించారు. అలాగే 70 రైలు సర్వీసుల వేగాన్ని సైతం నేటి నుంచి పెంచారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC-1 (05251), పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

స్వాధీనత ప్రకటన
(రూల్-8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ వాలుగింటి బలరామ నరేష్, తండ్రి : వి. అప్పారావు, డి.నెం.14-210, లక్ష్మీ నగర్, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. వేరొక చిరునామా: శ్రీ వాలుగింటి బలరామ నరేష్, తండ్రి : వి. అప్పారావు, ఫ్లాట్ నెం.టి-3, సచిన్ సుభాన్ ప్యారడైజ్, ప్రశాంతి నగర్ లే అవుట్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం - 530046 (SBI Home Loan A/c No.41686328683, SBI Top Up Loan A/c No.41699802301) వారు తేది.19-10-2024 నాటికి రూ.26,75,743/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.20-10-2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.19-10-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.30-12-2024న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది. 19-10-2024 నాటికి రూ.26,75,743/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల డెబ్బై ఐదు వేల ఏడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తేది. 20-10-2024 నుండి భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం జిల్లా వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ యొక్క రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కూర్మన్నపాలెం గ్రామం, జిరాయితీ సర్వే నెం.లు 34/4, 5, 9పి & 14 లోని వుడా ఆమోదం పొందిన ప్రశాంతి నగర్ లే అవుట్ ఎల్.పి.నెం.13/2003 యొక్క ప్లాట్ నెం.లు 71, 72 & 73 లోని మొత్తం 581 చ॥గ॥ల విస్తీర్ణంలో 391 చ॥గ॥ల మొత్తంలో 45 చ॥గ॥లు లేదా 37.62 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల "సచిన్ సుభాన్ ప్యారడైజ్" మూడవ అంతస్తు నందు 975 చ॥అ॥లు (కామన్ ఏరియాలు & బాల్కానీలతో సహా) ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల నివాస యూనిట్ ఫ్లాట్ నెం.టి-3 యావత్తు ఆస్తి. ఫ్లాట్ హద్దులు: తూర్పు : మైమూన్ బాబీ మొ॥ వారికి చెందిన స్థలం, దక్షిణం : మైమూన్ బాబీ మొ॥ వారికి చెందిన స్థలం, పడమర : కె. శ్రీనివాసరావు గారికి చెందిన స్థలం, ఉత్తరం : 33 అ॥ల రోడ్డు. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.404కు హద్దులు: తూర్పు : ఓపెన్ టు కామన్ కారిడార్ & లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.టి-2, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

తేది : 30-12-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC-1, విశాఖపట్నం

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత'లు: 1. శ్రీ మళ్ళ రామారావు (ఋణగ్రహీత), తండ్రి : ఎమ్. రాము నాయుడు, డి.నెం.19-161/1,2, చంద్రానగర్ రామాలయం దగ్గర, చంద్రానగర్ ఏరియా, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. వేరొక చిరునామా : శ్రీ మళ్ళ రామారావు (ఋణగ్రహీత), తండ్రి : ఎమ్. రాము నాయుడు, డి.నెం. 58-26-21/2, గవర వీధి, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. 2. శ్రీమతి మళ్ళ మహాలక్ష్మి (సహ-ఋణగ్రహీత), భర్త : ఎమ్. రామారావు, డి.నెం. 58-26-21/2, గవర వీధి, బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. వేరొక చిరునామా : శ్రీమతి మళ్ళ మహాలక్ష్మి (సహ-ఋణగ్రహీత), భర్త : ఎమ్. రామారావు, డి.నెం.19-161/1,2, చంద్రానగర్ రామాలయం దగ్గర, చంద్రానగర్ ఏరియా, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - హౌసింగ్ లోన్ - 26170600023020 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.28-11-2024న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.29-05-2024 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.23.11.2024 నాటికి రూ.23,14,889.49 పై (అక్షరాల ఇరవై మూడు లక్షల పద్నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది రూపాయల నలభై తొమ్మిది పైసలు మాత్రమే) + తేది.24-11-2024 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం ఎస్ఆర్‌ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గోపాలపట్నం గ్రామం, చంద్రనగర్, సర్వే నెం.24/2పి వద్ద ఎ.0.04 సెంట్లు లేదా 193.60 చ॥గ॥లు లేదా 161.874 చ॥మీ॥ల విస్తీర్ణంతో, అసెస్మెంట్ నెం.132052, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.1163242154002688తో గల క్రింది అంతస్తు మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి స్లాబ్డ్ ఇల్లు మరియు భూమి యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : సరగడం పరదేశినాయుడు గారి ఇల్లు, దక్షిణం : దొడ్డి అప్పన్న గారు ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర : దొడ్డి అప్పన్న గారు ఇతరులకు అమ్మిన ఆస్తి వద్ద గల ఇల్లు, ఉత్తరం : 10 అ॥ల రోడ్డు. కొలతలు : తూర్పు : 58'.1" అ॥లు లేదా 17.70 మీ॥లు, దక్షిణం : 30'.0" అ॥లు లేదా 9.14 మీ॥లు, పడమర : 58'.1 అ॥లు లేదా 17.70 మీ॥లు, ఉత్తరం : 30'.0" అ॥లు లేదా 9.14 మీ॥లు.,

పైన తెలిపిన షెడ్యూలులోని 193.6 చ॥గ॥ల మొత్తంలో 96.8 చ॥గ॥లు లేదా 80.937 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల ఆర్‌సిసి స్లాబ్డ్ ఇంటి నందు 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, డోర్ నెం.19-161/1,2, అసెస్మెంట్ నెం. 132052, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.1163242154002688తో గల మొదటి అంతస్తు మొత్తానికి హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : నడక దారి, కామన్ కారిడార్, మెట్లు, పడమర : నడకదారి, కామన్ కారిడార్, మెట్లు, ఉత్తరం : ఓపెన్ స్పేస్.

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.808/2017, తేది.18.04.2017 ప్రకారం శ్రీ మళ్ళ రామారావు గారి పేరున కలదు.

తేది : 31-12-2024 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

వార్త

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

న-లియో టాల్‌స్టాయ్

# దేవుళ్లకే 'శఠగోపాలు'

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒక నాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాదికోట్లరూపాయల ఆస్తిపాస్తులు ఉన్నా నిత్యం పూజలకు కూడా నోచుకోలేక కనీసం దీపం దిక్కులేక కళావిహీనంగా ఎన్నో ఆలయాలు జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నకొద్దీ అటు దేవుళ్లకు ఇటు భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. దేవాలయాలపై వచ్చే ఆదాయం, దైవ ప్రచారానికి ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని కొందరు పీఠాధిపతులు ఏనాటి నుంచో విజ్ఞప్తులు చేస్తున్నారు. దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందనికూడా పెద్దలు ప్రకటించారు. కానీ ఎవరు ఎంత అరచి గీపెట్టినా ఎన్ని హెచ్చరికలు చేసినా, దేవుళ్ల ఆస్తుల ఆక్రమణను నివారించలేకపోతున్నారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండుకతిని మనం పోతాం అన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లు తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీ నుండి బయటపడలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పై ఆరువేలకు పైగా దేవాలయాలు ఉంటే అందులో నాలుగోవంతు దేవుళ్ల నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులు స్వాహా చేయడమే కాదు, వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల నుంచి విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్త నిధుల కోసం నిరాటంకంగా తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈముఠాలు అప్పుడప్పుడు పట్టుబడుతున్నా నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకుంటున్నారే తప్ప పునరావృతంకాకుండా కట్టుదిట్టం చేయలేకపోవడం దురదృష్టకరం. రెవెన్యూశాఖలో చట్టాలు, సవరణలు, మార్పులు జరిగే కొద్దీ దేవుళ్ల ఆస్తులు తరిగిపోతున్నాయనే ఆరోపణలు తోసిపుచ్చలేం. ఇప్పటికీ దేవాలయ భూములెన్ని? భవనాలు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖ వద్ద స్పష్టంగా లేవని చెప్పొచ్చు. కొన్ని తెలిసినా రకరకాల కారణాలతో నోరువిప్పరు. గతంలో ఈ భూములకు ఎంతో పకడ్బందీగా రికార్డులు నిర్వహించేవారు. ఖర్చులు ఇతర వివరాలన్నీ నమోదు చేయడమేకాక జమాబంధి రూపంలో తనిఖీలు కూడా నిర్వహించేవారు. దేవాలయాల భూములకు సంబంధించి నిజాం కాలంలో ఒక నిర్దిష్టమైన పద్ధతిలో పర్యవేక్షణ, పరిశీలన ఉండేది. దేవుని సొమ్మును ఏమాత్రం భోంచేసినట్లురుజువైతే శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పటివరకు అమలులో ఉన్నమద్రాసు యాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం కూడా కొనసాగించారు. 1966లో 17/66 చట్టంద్వారాతెలంగాణ, ఆంధ్ర శాఖలను కలిపివేశారు. అప్పటివరకు అంతోఇంతో రికార్డులు ఉండేవి. రానురాను భూములు అన్యాక్రాంతం కావడం పెరిగిపోవడం దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టాను సారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపు తప్పింది. హైదరాబాద్ నడిబొడ్డులో అత్యంత విలువైన దాదాపు 540 ఎకరాలకుపైగా భూమిని తొంభైతొమ్మిది సంవత్సరాలకు నామమాత్రపులీజుతో ఒక కంపెనీకిఅప్పగించారు. అయితే ఆ లీజు ఒప్పందాలను ఉల్లంఘిస్తూ ఆ కంపెనీ ఏకంగా రియల్ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించడంతో స్థానిక ప్రజలు ఎండోమెంట్‌శాఖదృష్టికి తీసుకురావడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుప్రీం కోర్టు వరకు నడిచిన ఈ కేసులో చివరకు ఆభూమి దేవాదాయ శాఖ పరమైంది. ఇప్పుడు ఆ భూమిపై కొందరు పెద్దలు కన్ను వేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడా అక్కడా అని కాదు తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయకు చెందిన వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమైనట్లు చెప్తున్నారు. ఇక భక్తులు సమర్పించే నగదు, కానుకలు కొన్నిచోట్లపక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశాలు కూడా ఇచ్చింది. మొన్నమొన్న టిటిడి పాలకమండలి సభ్యుడు కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయినట్లు ఆరోపణలు చేస్తూ లిఖిత పూర్వకంగా ఏకంగా పోలీసుల ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశాడు. పాలకమండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయినప్పటి నుండి ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసే పెద్దలు ఎందరోఉన్నారు. మరికొందరు తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు ఈపదవులను ఉపయోగించుకున్నారనే ఆరోపణలను కూడా కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు శ్రద్ధ తీసుకొని దేవాలయ ఆస్తులను కాపాడే విషయంలోమాటల్లో కాకుండా చేతల్లో చూపితే దేవుళ్లకు ఎంతో సేవ చేసినవారవుతారు. ఇందులో నిర్లక్ష్యంచేసి ఇదే పరిస్థితి కొన సాగేందుకు అవకాశం ఇస్తే తాముభక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడంలేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితిఎటువైపుదారి తీస్తుందో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

బుద్ధిహీనులూ, మృతులూ మాత్రమే తమ అభిప్రాయాలను మార్చుకోకుండా ఉంటారు.



లోవెల్

## ప్రజావాక్కు



### ప్రచార ఆర్భాటాలు తగ్గించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్దపెద్దనగరాల్లో, జన సమూహాలు ఉన్న కూడలిల వద్ద సోషల్ మీడియాలో చెడును ప్రచారం చేయవద్దు అంటూ మహాత్మా గాంధీ మనకు ఇచ్చిన చూడకు, చెడు మాట్లాడకు, చెడు వినకు కాన్సెప్ట్ సోషల్ మీడియాకు కనెక్ట్ చేస్తూ అడ్వర్టైజ్మెంట్‌గా హోర్డింగులు పెట్టడంచాలా సంతోషదాయకం. అదే స్ఫూర్తితో సినిమా మాటల రచయితలు, పాటల రచయితలు సమాజానికి హితంకలిగించే వ్రాతలు వ్రాయాలని వాటిని సినిమాలుగా నిర్మించాలని కోరుకుంటున్నాము. పుష్ప వన్ గురించే అప్పట్లో పద్మశ్రీ గరికపాటి నరసింహారావు గారు తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు సమాజంపై అది ఎటువంటి ప్రభావాన్ని చూపుతుందో చెప్పారు. అతి ప్రచార ఆర్భాటాలు తగ్గించాలని, వాటిపై చర్యలు తీసుకోవాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### తెలుగు భాషకు తగ్గుతున్న ఆదరణ

తెలుగురాష్ట్రాలలో తెలుగు భాషకు ఆదరణ కరువౌతోందన్న పలు అధ్యయనాలు భాషాభిమానులకు తీవ్రమైన మనోవేదన మిగులుస్తున్నాయి. ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధనచేయడం, ఇంటర్మీడియట్ నుండిఎక్కువ మార్కుల కోసంజర్మనీ, ఫ్రెంచ్, సంస్కృతంవంటి సబ్జెక్టులను ఎంచుకోవడం వలన విద్యాసంస్థల్లో సైతం తెలుగు అనాదరణకు గురవుతోంది. పిల్లల మనోవికాసానికి తోడ్పడేలా కనీసం ప్రాథమికవిద్యవరకు తెలుగులోనే బోధన ఉండాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ప్రోత్సాహకంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో 5రిజర్వేషన్ కల్పించాలని ఎన్నేళ్లుగానో తెలుగు భాషాభిమానులు చేస్తున్న డిమాండ్లు ఇప్పటికీ నెరవేరకపోవడం నిజంగా బాధాకరం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### కాలం అనుకూలం

కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అలా చేసుకున్న వారికే అది అనుకూలిస్తుంది. కాలాన్ని వృధా చేస్తే చివరికి వ్యధ మిగులుతుంది. కాలంవిలువైనది నిత్య నూతనమైనది. కాలంతోపాటు మనమూ మన జీవన విధానం మారాలి. మార్పు దిశగా అడుగులు వేయాలి. కలిసిరాని కాలాన్ని కనబడని తలరాతను తలకుని కాలం వృధా చేయకుండా. కృషితోకష్టంతో కాలాన్నిశాసించేస్థాయికి ఎదగాలి.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### మారుతున్న తీరుతెన్నులు

ఈ మధ్యకాలంలో వివాహాల తీరుతెన్నులు మరీవింతగా మారుతున్నాయి. తల్లితండ్రులు కూడా కనీస అవగాహన లేకుండా అబ్బాయిల ప్రవర్తన గురించి ప్రస్తావనే లేకుండా సాలరీ మీదే పూర్తి దృష్టిపెడుతూ, వివాహానంతరం భయంకరమైన సంఘటనలు ఎదుర్కొంటున్నారు. అదే పరిస్థితి అబ్బాయిల్లో కూడా ఉంది. ప్రేమపేరుతో ముందుచూపు లేక ఇరువర్గాలు అన్యోన్య దాంపత్యానికి దూరమై న్యాయస్థానాలను ఆశ్రయించి ధనం వృథాగా వెచ్చిస్తున్నారు. ఆస్తి కన్న వ్యక్తిత్వం, బాధ్యత, అందం కన్న అవగాహన, హోదా కన్నమానవత్వం, బతుకును ఓర్పుతో నడపగలవని తెలిసినా, ఎదుటివారిని అనుకరిస్తున్నారు.

-బొల్లోజు మేఘానాథామ్, విశాఖపట్నం

### కేసుల పురోగతి ఎక్కడ?

రాష్ట్రంలో 2021లో తిరుపతి పార్లమెంటు స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో భారీ అవకతవకలు చోటు చేసుకోవడం, ఆపై ఫిర్యాదులు రావడంతో ఎన్నికల సంఘం వారు విచారణ జరిపించి బాధ్యులపై కేసులు నమోదు చేయించారు. అయితే సంవత్సరాలు గడుస్తున్నా ఆ కేసులు విచారణకు నోచుకోవడం లేదు. అలాగే గత మేనెలలో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా జరిగిన అక్రమాలు, అరాచకాలపై ఎన్నికల సంఘం వారు కేసులు నమోదు చేశారు. అవి కూడా నెలలు గడుస్తున్నా విచారణకు నోచుకోవడం లేదు. ఇక కేసులు నమోదు చేయటం వలన ఒరిగిందేమిటి? ఈ జాప్యానికి బాధ్యులెవరు? ఇలా ప్రతి ఒక్కరూ బాధ్యతారహితంగా విధులు నిర్వహిస్తుంటే మన ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### అప్రమత్తంగా ఉండాలి

యువత డిసెంబర్ 31రాత్రి సంబరాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2024లో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ 2025 నూతన సంవత్సరంలోకి కొత్త ఆశలతో అడుగు పెట్టాలని యువత ఆశిస్తూ నూతన ఉత్సాహంతో సంబరాలు చేసుకుంటారు. సంబరాల సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలి. అక్కడక్కడ మద్యం మత్తులో ఘర్షణలు పడే అవకాశాలు ఉంటాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని యువత బాధ్యతగా శాంతియుతంగా సంబరాలు చేసుకోవాలి. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకునేలా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# యువ నాయకత్వం దారెటు?

**పేద, మధ్యతరగతి ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందేటట్లు చూడాలి. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనం కలిగించే పథకాల స్థానంలో ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే పథకాలు ప్రభుత్వాలు అమలు చేయాలి. పేదరికం, నిరుద్యోగంపై రాజకీయం చేయకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యోగులకు అండగా నిలబడవలసిన గురుతర బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందనేది కూడా నిర్వివాద అంశం. ఈ పరిణామాలన్నీ యువనాయకత్వంతో సులభంగా సాధ్యమౌతాయని కచ్చితంగా చెప్పవచ్చు. కనుక ఉభయ రాష్ట్రాలలోని యువనాయకత్వం శాశ్వతమైన ప్రజాఉపయోగకర పనులు చేసి ప్రజలలో, చరిత్రలో శాశ్వతమగా స్థానం సంపాదిస్తారా? లేక అధికారమే పరమావధిగా రాజకీయాలు చేసి సగటు రాజకీయ నాయకునిగా మిగిలిపోతారా? అనేది రాజకీయాలలో వారి నడవడికే తేటతెల్లం చేస్తుంది.**

కైలసాని శివప్రసాద్

దేశానికి యువతే వెన్నుముక. దేశ దశ దిశ నిర్దేశించేది యువతే అనడంలో ఎటువంటి సందేహం లేదు.

అంతటి శక్తివంతమైన యువనాయకత్వం దేశానికైనా, ఏ రాష్ట్రానికైనా లభిస్తే ఆ దేశం లేదా రాష్ట్రం అన్నిరంగాలలో ముందుకు దూసుకెళ్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలో బలీయమైన యువ నాయ కత్వం ఉంది. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బిజెపి తెలంగాణా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రస్తుత కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష రావు, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్. షర్మిళలు ఉభయ రాష్ట్రాల దశ దిశ నిర్దేశించే యువ నాయకులలోముఖ్యులు. వయస్సురీత్యా యాభైకి అటు, ఇటు ఉన్నా వీరంతా రాజకీయాలలో యువకులే అనడంలో ఎటువంటి మీమాంసలేదు. వీరందరూ ఏ మార్గాలలో రాజకీయాలలోకి ప్రవేశించినా వారంతా ప్రతిభావంతులే అని ఇప్పటికే రుజువు చేసుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచి తమ రాష్ట్రాల ప్రాభవాన్ని దేశానికి, ప్రపంచానికిచాటి చెప్పే శక్తి, బాధ్యత వీరికి ఉంది. కానీ కొందరు నాయకులు తమ బాధ్యతలు విస్మరించి అటు వైపు అడుగులు వేయడం లేదు అనే చెప్పాలి. మలినమైన రాజకీయాలలో వీరుకూడా కూరుకుపోయి కేవలం రాజకీయ ఎత్తుగడలకు, రాజకీయ విమర్శలకు, రాజకీయ ఎదుగుదలకు తమ జీవితాలను అంకితం చేసుకుంటూ తమకు దక్కిన బృహత్తర అవకాశాన్ని దుర్వినియోగ పరచుకుంటూ ఉన్నట్లు పలు సందర్భాలు రుజువు చేస్తున్నాయి. రాజకీయాలలోకి ప్రవేశించి అనేక మంది దశాబ్దాల తరబడి ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తూ ఉంటారు. వారిలో అధిక భాగం విలువైన సమయాన్ని కోల్పోయి ఆర్థికంగా బలహీనులైపోతుంటారు. కానీ ప్రజలకు, ప్రభుత్వాలకు నాయకత్వం వహించే సదావకాశం అందరికీ లభించదు. కొందరికే లభిస్తుంది. ఆ అవకాశం ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ఈ యువ నాయకులకు లభించింది. విలువలు లేని రాజకీయాలు చేస్తూ స్వీయ ప్రయోజనాలకు పాటుపడుతూ అందరి రాజకీయ నాయకుల మాదిరి మిగిలిపోతారా? లేక వాస్తవాలుగ్రహించి దీర్ఘకాలిక, శాశ్వత ప్రజాప్రయోజనమైన పనులు చేస్తూ చరిత్రలో నిలిచిపోతారా? అనేది కచ్చితంగా వీరిచేతిలోనే అధికారం అనేది ఎవ్వరికీ శాశ్వతంకాదు. ఈరోజు అధికారంలో ఉన్నవారు రేపు ప్రతిపక్షంలోకి రావచ్చు. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్నవారు రేపు అధికారంలోకి రావచ్చు. అదేవిధంగా గెలుపు, ఓటములు కూడా రాజకీయాలలో సర్వసాధారణమైన విషయం. ఇటువంటి విషయాలను గ్రహించి అధికారంలో ఉన్నవారు ప్రతి పక్షంలో ఉన్నవారు తాము వేసే ప్రతి అడుగు ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకునే వేయాలి. కానీ గత కొద్దికాలంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అటువంటి పరిస్థితే కానరావడం లేదు. అధికారంలో ఉన్న పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు, ప్రజలలో ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు



ప్రతిపక్ష పార్టీలు అనేక వక్రమార్గాలు అనుసరిస్తూ సత్య దూరమైన ఆరోపణలు చేస్తున్నాయి. ఈ పద్ధతి ఏమాత్రం ప్రజామోదం కాదు. ప్రభుత్వాలు చేసే తప్పులను ఎత్తి చూపే బాధ్యత కచ్చితంగా ప్రతిపక్ష పార్టీలపై ఉంది. కానీ రాష్ట్ర, ప్రజా అభివృద్ధి పనులను అడ్డుకునే చర్యలకు పాల్పడడం మాత్రం దుర్మార్గం. అధికారం అనుభవిస్తున్న వారు కూడా ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కేందుకు అధికారం ఉపయోగించి వ్యవస్థల ద్వారా ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే వార్తలు ఉభయ రాష్ట్రాలలోని ప్రజలలో బలంగా వ్యాపించి ఉన్నాయి. ఇందులో ఏపార్టీకి మినహాయింపు లేదని కూడా ప్రజలు అనుకుంటూ ఉండడం గమనార్హం. ఈ విధంగా కలుషితమైన రాజకీయాలను ప్రక్షాళన చేస్తారనే ఉద్దేశ్యంతోనే రాజకీయాలలోకి రమ్మని అనేక సంవత్సరాలుగా ప్రజాస్వామ్యవాదులు యువతను కోరుతున్నారు. ప్రస్తుత రాజకీయాలలో కుల, ధన, దౌర్జన్యాల ప్రభావం అధికమైపోయింది. అదేవిధంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, నైతిక విలువలు, ప్రజాస్వామ్య విలువలు కాలరాస్తూ అన్నిపార్టీలు ప్రస్తుతం రాజకీయాలు చేస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాలతో విడదీయరాని అనుబంధాన్ని ఏర్పరచుకున్న కుల, ధన, దౌర్జన్యాల ప్రభావాన్ని శాశ్వతంగా రూపుమాపి అప్రజాస్వామిక పద్ధతులకు చరమగీతం పాడించే శక్తి ఉభయ రాష్ట్రాలలోని ఈ యువ నాయకత్వానికి ఉందనేది నిర్వివాద అంశం. దశాబ్దాలుగా పేదరికం, నిరుద్యోగ సమస్యలు ఉభయరాష్ట్రాలను ఎక్కువగా పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలు. అవే పేదరికం, నిరుద్యోగం ఉభయ రాష్ట్రాలతోపాటూ యావత్తు దేశంలో గణాంకాల పరంగా మాత్రం గణనీయంగా తగ్గడం ఆశ్చర్యకరం. కానీ క్షేత్ర స్థాయిలోమాత్రం పేదరికం, నిరుద్యోగం ప్రభుత్వాల గణాంకాలకు భిన్నంగా, అత్యధికంగా ఉండడం గమనార్హం. ఉభయ రాష్ట్రాలలో ఉన్న కుటుంబాల సంఖ్య, రేషన్‌కార్డుల సంఖ్యే పేదరికం అత్యధికంగా ఉందనేదానికి ఉదాహరణ. అదే విధంగా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల కొరకు ప్రజలు ఎదురుచూడడాన్ని కూడా పేదరికం ఎక్కువగా ఉందనడానికి మరొక ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రభుత్వ సంస్థలలోనైనా, ప్రైవేటు సంస్థలలోనైనా ఖాళీగా ఉన్న ఒకొక్క ఉద్యోగానికి వేలాదిగా నిరుద్యోగుల నుండి దరఖాస్తులు వస్తున్నాయి. అటెండర్, పోస్టుమెన్ లాంటి చిన్న స్థాయి ఉద్యోగాలకు కూడా పోస్టుగ్రాడ్యుయేషన్, బి.టెక్‌లాంటి ఉన్నత విద్యాభ్యాసం చేసినవారు వేలాదిగా దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇటువంటి పరిణామాలు నిరుద్యోగం అధికంగా ఉందనే దానికి ఉదాహరణలు కాదా? నిరుద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యంకాదు. ప్రజలను, నిరుద్యోగులను మభ్యపెట్టకుండా వాస్తవాలువెల్లడించి వారిని చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వ పెద్దలదే. అదేసమయంలో ప్రభుత్వ సంస్థలలో ఉన్న ఖాళీలను నిర్ణీత సమయంలో భర్తీచేయడంతో పాటూ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పేద, మధ్యతరగతి ప్రజలందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందేటట్లు చూడాలి. అదేవిధంగా తాత్కాలిక ఉపశమనం కలిగించే పథకాల స్థానంలో ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే పథకాలు ప్రభుత్వాలు అమలు చేయాలి. పేదరికం, నిరుద్యోగం పై రాజకీయం చేయకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు, నిరుద్యోగులకు అండగా నిలబడవలసిన గురుతర బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై ఉందనేది కూడా నిర్వివాద అంశం. ఈ పరిణామాలన్నీ యువనాయకత్వంతో సులభంగా సాధ్యమౌతాయని కచ్చితంగా చెప్పవచ్చు. కనుక ఉభయ రాష్ట్రాలలోని యువనాయకత్వం శాశ్వతమైన ప్రజాఉపయోగకర పనులు చేసి ప్రజలలో, చరిత్రలో శాశ్వతమగా స్థానం సంపాదిస్తారా? లేక అధికారమే పరమావధిగా రాజకీయాలు చేసి సగటు రాజకీయ నాయకునిగా మిగిలిపోతారా? అనేది రాజకీయాలలో వారి నడవడికే తేటతెల్లం చేస్తుంది. ●

# విశ్వశాంతి వృక్షం నీడన మానవాళి సేదతీరాలి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

డిజిటల్ యుగంలో భూమి ఓ కుగ్రామం అయింది. దేశ సరిహద్దులు రేఖలుగానే మిగిలిపోయాయి. దేశ యువత ప్రపంచ దేశాలకు విస్తరిస్తున్నారు. వసుధైక కుటుంబ భావనలు వ్యాప్తి చెందుతున్నాయి. భాష, యాస, కుల, మత, వర్ణ, వర్గ, జాతి లాంటి విభేదాలు మరిచి ప్రపంచమే ఒక కుటుంబం వలె పరిణామం చెందుతున్నది. కుల మతాంతర వివాహాలతో పాటు విదేశీ జంటల వివాహాలు పెరుగుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు ఐక్యత చాటుతున్నారు. విశ్వశాంతి వృక్షాల నీడన మానవాళి ప్రశాంత జీవనాలు గడుపుతున్నారు. ఈ విషయాలను గుర్తించిన ఐరాస 1994 ఏడాదిని అంతర్జాత కుటుంబాల సంవత్సరం"గా ప్రకటించింది. దీనితో పాటు 1997లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం జనవరి 01 రోజును శాంతి కోసం ఒక రోజు (ఏ డే ఆఫ్ పీస్)" అనే నినాదం తీసుకోవాలని సూచించింది. యుద్ధాలు, మానవ ప్రేరేపిత సంక్షోభాలు, విపత్తులు లేని ప్రపంచ నిర్మాణం కావాలని ఐరాస పేర్కొంటున్నది. 2001 నుండి ప్రతి యేటా జనవరి 1 రోజును ప్రపంచ కుటుంబ దినం లేదా గ్లోబల్ ఫామిలీ డే"గా పాటించాలని ఐరాస సూచించడం జరిగింది. ప్రపంచ కుటుంబ దినం2025 వేదికగా కుటుంబాలు, పౌర సమాజం, శాంతి అంశాల మధ్య సంబంధాలను వివరించడంతో పాటు ప్రత్యేకంగా కుటుంబాల ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు ప్రపంచ శాంతి విలువను ప్రచారం చేయడం జరుగు





తుంది. 15 మే రోజున అంతర్జాతీయ కుటుంబాల దినం" కూడా పాటించడం జరుగుతున్నది. భవిష్యత్తు తరాల్లో విశ్వ కుటుంబ భావనలు మొలకెత్తే విధంగా 01 జనవరి రోజున ప్రపంచ కుటుంబ దినం వేదికగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, శాంతి స్థాపన చర్చలు, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కొనసాగాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అమానవీయ పోకడలను గుర్తించి అంతర్జాల వేదికగా శాంతియుత వాతావరణాన్ని కల్పించటానికి అవసరమైన చర్యలను నేటి యువత, శాంతి స్థాపన సంస్థలు, పౌర సమాజం సూచించడం జరగాలి. మానవాళి ఐక్యతతో శాంతియుత సహజీవనం గడపడం అత్యవసరమని నమ్మాలి. కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని వెచ్చిస్తూ, శాంతియుత కుటుంబాలకు సంబంధించిన సినిమాలను వీక్షించడం, శాంతి స్థాపనకు కృషి చేయడం, కుటుంబాలు తమ లక్ష్యాలను నిర్ణయించుకోవడం లాంటి అంశాలను విస్తృతంగా వివరించాలి. కుటుంబం మన రక్తం కన్న మిన్న అంటూ నినదించాలి. కుటుంబంతో నాణ్యమైన సమయం గడపని వారు నిజమైన మానవులే కాదు" అని ప్రచారం చేద్దాం. కుటుంబానికి విలువను ఇచ్చే సమాజం వసుధైక కుటుంబ భావనలకు కట్టుబడి ఉంటుంది. ప్రపంచ మానవులందరూ ఒకే కుటుంబ సభ్యులు అని నమ్మాలి. శాంతి, ఐక్యతే మానవాళి నిత్య మంత్రం కావాలి. ●

# భవిష్యత్తు సంప్రదాయేతర శక్తిదే!

డి జె మోహన రావు

మనం నివసించే ఈ నేల మీద శక్తిని కేవలం రెండే రెండు మార్గాల ద్వారా పొందగలం. అందులో ఒకటి పరిమితంగా లభించి వాడిన కొద్దీ తరిగేపోయే శిలాజ ఇంధనాలయిన బొగ్గు, పెట్రోలు లాంటి సంప్రదాయ ఇంధన వనరులు. రెండోది అపరిమితంగా ప్రకృతిలో ఎల్లప్పుడూ లభించే జల శక్తి, ఉష్ణ శక్తి, పవన శక్తి, సముద్రపు అలల నుండి పొందే శక్తిలాంటి సంప్రదాయేతర ఇంధన వనరులు. ఇంధన వినియోగం పెరుగుతున్న కొద్దీ, జనాభా రోజురోజుకూ బొగ్గు, చమురు, గ్యాస్ వంటి శిలాజ ఇంధనాలపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. గ్యాస్, చమురు ధరలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నందున భవిష్యత్తు కోసం ఇంధన సరఫరాను సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఉంది. కాబట్టి మనం సంప్రదాయేతర ఇంధన వనరులను మరింత ఎక్కువగా ఉపయోగించాలి. ప్రస్తుత పరిస్థితులలో ఇలాంటి మార్గాల వైపు మరలడమే మన ముందున్న ఏకైక మార్గం. ఇవి కాలుష్య రహితమైనవి. భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇంధన వినియోగదారని స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ 2024 నివేదిక తెలియజేసింది. దీనికి కారణం పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, రవాణా అవనాల మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెరుగుతున్న ఆదాయంతో మెరుగైన జీవన ప్రమాణాలు మొదలైనవి. ఆధునిక శక్తికి పెరిగిన ప్రాప్యతతో పాటు ప్రైవేట్ వినియోగం పెరగడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా దేశ ఇంధన వినియోగం నిరంతరం పెరుగుతోంది. 2024లో మొత్తం 120 దేశాలలో మనదేశం 63వ స్థానంలో ఉంది. గత ఏడాది 67వ స్థానంలో ఉండేది. ఇది మునుపటి స్థానం నుండి మెరుగుదలను సూచిస్తుంది. దేశంలో మొత్తం స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంలో పునరుత్పాదక వాటా 43.12 గా ఉంది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం మన దేశంలో మొత్తం పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యం కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే 24.2 గిగావాట్లు (13.5 ) పెరిగింది. ఇది 2023 అక్టోబర్లో 178.98 గిగావాట్ల నుండి 2024 అక్టోబర్లో203.18 గిగావాట్లకు చేరుకుంది. అదనంగా అణుశక్తిని కలుపుకుంటే మొత్తం శిలాజేతర ఇంధన సామర్థం 2023 లో 186.46 గిగావాట్ల నుండి 2024 లో 211.36 గిగావాట్లకు పెరిగింది. ఇది దేశంమొత్తం స్థాపిత సామర్థ్యంలో 46.3 శాతానికి పైగా ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులలో 92.12 గిగావాట్ల సామర్థ్యంతో సౌరశక్తి అగ్రగామిగా ఉంది. 47.72 గిగావాట్ల సామర్థ్యంతో పవనశక్తి మరొక ప్రధాన సహకారి. జలవిద్యుత్ కూడా కీలకమైన మూలం. పెద్ద హైడ్రో ప్రాజెక్టులు 46.93 గిగావాట్లు, చిన్న జలవిద్యుత్ 5.07 గిగావాట్లని ఉత్పత్తి చేశాయి. బయోమాస్, బయోగ్యాస్ ఎనర్జీతో సహ బయోపవర్ పునరుత్పాదక ఇంధన మిశ్రమానికి మరో 11.32 గిగావాట్లను జోడిస్తుంది. ఈ ఏడాది నవంబర్ 13వ తేదీ నాటికి 29.98 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన



సామర్థ్యంతో రాజస్థాన్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో 29.52 గిగావాట్ల సామర్థ్యం కలిగిన గుజరాత్ సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టులపై దృష్టి సారించింది. తమిళనాడు 23.70 గిగావాట్లతో మూడవ స్థానంలోఉంది. 22.37 గిగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ మిశ్రమ సహకారంతో కర్ణాటక నాలుగో స్థానంలో నిలిచింది. భారతదేశపు అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ భడ్లా సోలార్ పార్క్ జోధ్‌పూర్ (రాజస్థాన్)లో 56.6 చ.కి.మీ విస్తీర్ణంలో ఉంది. వ్యవసాయ వ్యర్థాలు, ఇతర సేంద్రీయ పదార్థాల నుండి విద్యుదుత్పత్తి చేయడానికి ఈ బయోఎనర్జీ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. ఈ పునరుత్పాదక వనరులు సంప్రదాయ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దేశానికి సహాయ పడుతున్నాయి. ఈ అద్భుతమైన వృద్ధి 2030 నాటికి శిలాజేతర వనరుల నుండి 500 గిగావాట్ సాధించాలనే దేశం ప్రతిష్టాత్మకమైన పునరుత్పాదక ఇంధన లక్ష్యానికి అనుగుణంగా ఉంది. తెలంగాణలో 100 మెగావాట్ల సామర్థ్యంతో 500 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, స్థూల పరిశ్రమలు, వ్యవసాయ నివాస భూముల కోసం సోలార్‌ను కూడా ప్రారంభిస్తోంది. రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ఉత్పత్తికి 3 గిగావాట్ క్లీన్ ఎనర్జీని జోడించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ క్రమంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా మారుతోంది. వచ్చే ఐదేళ్లలో కనీసం 5000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణపరంగా స్థిరమైనపద్ధతిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి యుటిలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సోలార్ పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం యోచిస్తోంది. గ్లాస్గోలో జరిగిన కాప్ 26 సదస్సులో పేర్కొన్న ఐదు అంశాలను చేర్చి పారిస్ ఒప్పందం కింద దాని మెరుగైన జాతీయంగా నిర్ణయించిన విరాళాలు (ఎన్డిసి) లో వాతావరణ మార్పులను పరిష్కరించడంలో భారతదేశం యొక్క నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ఆగస్టు 2022 లో యుఎన్ఎఫ్సిసి (యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్)కు సమర్పించిన నవీకరించబడిన ఎన్డిసిలో భాగంగా భారతదేశం తన ఉద్గారాల తీవ్రతను 2030 నాటికి (2005 స్థాయిలతో పోలిస్తే) 45 తగ్గించడానికి, 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుండి సంచిత విద్యుత్ శక్తి సామర్థ్యాన్ని 50 సాధించడానికి లైఫ్ (పర్యావరణం కోసం జీవనశైలి) ద్వారా స్థిరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. 2022 నవంబరులో యుఎన్ఎఫ్సిసికి సమర్పించిన దీర్ఘకాలిక తక్కువ కార్బన్ డెవలప్మెంట్ స్ట్రాటజీ మద్దతుతో 2070 నాటికి నికరసున్నా ఉద్గారాలను చేరుకోవాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యానికి కూడా ఈ లక్ష్యాలు దోహదం చేస్తాయి. విద్యుత్ వాడకాన్ని తగ్గించుకుంటే మనం పొదుపు చేసినట్లే. దీనికి గాను గృహాలలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలి. ఎల్ఇడి బల్బులను వాడాలి. ఫ్యాన్లను అవసరం లేనప్పుడు ఆపివేయాలి. ఎయిర్ కండిషన్ వాడకాన్ని తగ్గించాలి. వేడి నీరు కోసం సోలార్ హీటర్లను అమర్చుకోవాలి. ఇండ్లు, ఆఫీసులలో ఆధునిక వైరింగ్ చేయించుకోవాలి. వ్యవసాయంలో సోలార్ పంపులను వినియోగించాలి. సమర్థవంతమైన ఇంధన వినియోగం, శక్తి వృథాను తగ్గించడానికి స్థిరమైన పద్ధతులను అవలంబించే ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కలిగించాలి. ప్రతీ ఒక్కరూ విద్యుచ్ఛక్తిని ఆదా చేసినప్పుడు మాత్రమే భవిష్యత్ తరానికి వెలుగునిచ్చే వారవుతాం. ●

# 2025కు ప్రపంచమంతా అపూర్వ స్వాగతం



## పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దీవుల్లో తొలుత కొత్త సంవత్సర వేడుకలు న్యూజిలాండ్ చాతమ్ దీవుల్లో ఆనందడోలికలు

**వెల్లింగ్టన్, డిసెంబరు 31:** ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్ర. అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని కొత్త అడుగులు వేయడానికి సిద్ధమవుతున్నాం. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త యేడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే (మ.3.30గం.) నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ (మ. 3.45 గం.) 2025లోకి ప్రవేశించింది.

**కొత్త యేడాదిలోకి న్యూజిలాండ్:** న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆనందోత్సహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**ఏయే దేశాల్లో ఎప్పుడు:** ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలయింది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెట్టింది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త యేడాదిలోకి ప్రవేశించాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్లాయి.

**ఒకేసారి 43 దేశాల్లో..**
సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తోపాటు శ్రీలంకలోనూ జనవరి 1వ స్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త యేడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ వంటి ఐరోపా దేశాలతోపాటు కాంగో, అంగోలా, కామెరూన్ వంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి.

**చివరగా అక్కడే..** భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త యేడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు.

**ఇవి ప్రత్యేకం..** రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఒకటి జనవరి 1 (గ్రెగొరియన్ క్యాలెండర్ ప్రకారం), రెండోది జనవరి 14 (పాత జూలియన్ క్యాలెండర్ ప్రకారం). ఇక నూతన సంవత్సరాన్ని జనవరి 1న జరుపుకోని దేశాల్లో చైనా, సౌదీ అరేబియా, ఇజ్రాయెల్, వియత్నాం ఉన్నాయి. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.



# ఇవే 2024 ఆఖరి సూర్యాస్తమయాలు వివిధ ప్రాంతాల్లోని అరుదైన దృశ్యాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** 2024 యేడాదికి సంబంధించి సూర్యుడు ఆఖరి అస్తమిస్తున్నాడు. న్యూజిలాండ్ సహా తూర్పు దేశాల్లో ఇప్పటికే సూర్యుడు అస్తమించగా మన దేశంలోనూ ఈశాన్య రాష్ట్రాల్లో, అసోం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో సూర్యుడు అస్తమించాడు. 'పరుగులు పెడుతది కాలమూ.. నీకోసం ఆగదు ఏ క్షణమూ' అన్నట్లుగా సెకన్లు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు ఇలా కాలం కదిలిపోతూనే ఉంటుంది. సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు ఒకదాని వెంట ఒకటి నిర్విరామంగా జరుగుతూనే ఉంటాయి. మనం ఎక్కడ ఆగినా.. కాలం మాత్రం ఎవరి కోసం ఆగకుండా పరుగులు పెడుతూనే ఉంటుంది. ఓ యేడాది గడిచిపోయింది.మరో సంవత్సరం కొత్తగా వచ్చి చేరుతుంది. ఇలా ఇప్పటివరకు క్రీస్తు శకంలో 2024సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు ప్రపంచ దేశాలు 2025వ యేడాదికి ఘనంగా స్వాగతం పలుకుతున్నాయి.




# 7 నుంచి స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం

## ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** జనవరి 7వ తేదీ నుంచి అంతరిక్షంలో స్పేడెక్స్ ఉపగ్రహాలు అనుసంధానం కార్యక్రమం చేపడుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి జరిగిన పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టి ఉన్నారు. ఇందుకు సంబంధించి ఉపగ్రహాలను రాకెట్ విడిచిపెట్టిన దృశ్యాలు ఇస్రో విడుదల చేసింది. ఇప్పుడు వాటి మధ్య కొంతదూరం కనిపిస్తోంది. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసే విధంగా పరిశోధనలు ప్రారంభిస్తారు. జనవరి 7 తర్వాత ఒక్కసారి గాని మళ్లీ వాటిని విడదీసి మరికొన్నిసార్లు అనుసంధానం అయ్యేలా పరిశోధనలు చేపట్టనున్నారు. ఇదిలావుంటే జనవరిలోనే శ్రీహరికోట నుంచి 100వ రాకెట్ ప్రయోగం చేపడతామని ఇస్రో ఛైర్మన్ స్పష్టం చేశారు. జిఎస్ఎల్వి-ఎఫ్15 రాకెట్ షార్ చరిత్రలో 100వ రాకెట్‌గా గుర్తుండిపోనుంది.



## మన్మోహన్‌కు బంగ్లా తాత్కాలిక ప్రధాని నివాళి

**ఢాకా, డిసెంబరు 31:** భారత మాజీ ప్రధాని ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్ మరణం పట్ల బంగ్లాదేశ్ తాత్కాలికప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ సంతాపం ప్రకటించారు. ఈమేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఢాకాలో భారత హైకమిషన్‌ను సందర్శించినయూనస్ అక్కడ మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద పుష్ప గుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాసారు. మన్మోహన్‌సింగ్ ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగాయి. మన్మోహన్ పెద్దకుమార్తె ఉపీందర్‌షింగ్‌తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కూడా కుటుంబసభ్యులు యమునానదిలో కలిపారు. మజ్నుకా తిలా గురుద్వారా సమీపంలోని అష్ఘాట్‌వద్ద సిక్కు సాంప్రదాయాలను అనుసరించి ఆయన అస్తికలు నిమజ్జనం అయ్యాయి. కాగా దేశ విదేశాల్లో కూడా మన్మోహన్ మృతికి ఆయా ప్రభుత్వాలు,అ ధినేతలు సంతాప సందేశాలు ప్రకటించారు.

# ఎన్నికల్లో ప్రజలకు మాత్రమే ప్రమేయం ఉండాలి



## సోషల్ మీడియా యాజమాన్యాలకు ఆ ఛాన్స్ ఇవ్వొద్దు : ఎలాన్ మస్క్‌కు జర్మనీ ఛాన్సలర్ కౌంటర్

**బెర్లిన్, డిసెంబరు 31:** ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో సోషల్ మీడియా అధినేతలు నిర్ణయించకుండా చూసుకోవాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 23న జరిగే ఎన్నికల్లో పూర్తిగా జర్మన్ ప్రజల ప్రమేయం మాత్రమే ఉండాలని పిలుపునిచ్చారు. అతివాద పార్టీ ఆల్టర్‌నేటివ్ ఫర్ డౌచ్‌లాండ్‌కు టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని షోల్జ్ టెలివిజన్ ప్రసంగం చేశారు. జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ పార్లమెంటు విశ్వాసం కోల్పోయిన విషయం తెలిసిందే. 733 మంది సభ్యులు ఉన్న సభలో ఇటీవల ఓటింగ్ జరగ్గా.. ఆయనకు అనుకూలంగా కేవలం 207 ఓట్లే వచ్చాయి. వ్యతిరేకంగా 394 మంది ఓటేశారు. మెజారిటీకి 367ఓట్లు అవసరం. దాంతో అక్కడ ముందస్తు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 23న ఈ పోలింగ్ జరగనుంది. ఛాన్సలర్‌గా ఒలాఫ్‌షోల్జ్ తాత్కాలిక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీకి మస్క్ మద్దతు ఇవ్వడంపై ఆయన స్పందించారు. కుబేరుడి పేరు ప్రస్తావించకుండా ఎన్నికల్లో అవకత వకలను నిరోధించాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నకిలీ సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అది దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

# కన్యాకుమారిలో అద్భుత గ్లాస్ వంతెన ప్రారంభం

**పర్యాటకులకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన వంతెన**

**చెన్నై, డిసెంబరు 31:** ప్రపంచంలోనే అత్యంత అద్భుతంగా నిర్మించిన గ్లాస్ వంతెనను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్‌ప్రారంభించారు. కన్యాకుమారిలో వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువార్ విగ్రహాన్ని లింక్‌చేస్తూ నిర్మించిన ఈ గ్లాస్ వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పారదర్శకమైన గ్లాస్ ఉపరితలంతో సందర్శకులు అచ్చెరువొందేలా ఈ వంతెనను నిర్మించారు. విల్లు ఆకారంలో నిర్మించిన ఈ వంతెనను స్టాలిన్ స్వయంగా తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టు చేసారు. ప్రారంభోత్సవం చేసిన అనంతరం ముఖ్యమంత్రి స్వయంగా ఆ వంతెనపై కొంత దూరం నడిచివెళ్లారు. కన్యాకుమారిలో ఈప్రాజెక్టును 37 కోట్లతో చేపట్టారు. తిరువళ్లు వార్ విగ్రహాన్ని దివంగడత ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి ఆవిష్కరించి 25 ఏళ్లు అయిన సందర్భంగా ఈ ప్రాజెక్టు నిర్మించారు. 77 మీటర్ల పొడవు, 10మీటర్ల వెడల్పుతో వివేకానంద రాక్, 133 అడుగుల తిరువళ్లువార్ విగ్రహ ప్రాంతాన్ని కలుపుతూ ఈ వంతెన నిర్మించారు. సముద్ర తీరంలో అలలు వచ్చిపడుతున్న కొద్దీ వాటి సామర్థ్యాన్ని కూడా తట్టుకునేవిధంగా ఈ వంతెనను నిర్మించినట్లు తమిళనాడు పర్యాటక శాఖ వెల్లడించింది.



# ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మరింత ముమ్మరం

**కీవ్, డిసెంబరు 31:** ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ముమ్మరంచేసింది. మరికొద్ది గంటల్లోనే కొత్త సంవత్సరం వస్తుందని భావిస్తున్న తరుణంలో ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో మరోసారి విరుచుకుపడింది. కీవ్‌తోపాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగాచేసుకుని రాష్య భారీగా క్షిపణులు డ్రోణలను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్ట్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాసభవనాలు పాఠశాలలు వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. కాగా రష్యా దాడుల్లో తమదేశంలోని సుమారు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు వివరించారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడటంతోమంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలిక సదుపాయాలపై భారీ దాడులుచేస్తోంది. క్రిస్మస్‌రోజున కూడా ఉక్రెయిన్‌లోన ఇపలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగాచేసుకని పుతిన్‌సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు.





# మహాకుంభ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**ప్రయాగరాజ్, డిసెంబరు 31:** కొత్తసంవత్సరంలో జనవరి 13నుంచి 45 రోజులపాటు జరిగే మహా కుంభ్‌మేళాకు ప్రయాగరాజ్ సిద్ధం అవుతోంది. భక్తుల అవసరాలు,భద్రతకోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేస్తోంది. కుంభ్‌మేళాలో పాల్గొనేవారి సంఖ్యను ఎప్పటికప్పుడు లెక్కించడంతోపాటు వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటుచేయడంకోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని ఆ రాష్ట్రమంత్రి సురేష్‌ఖన్నా తెలిపారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, 1.5 లక్షల మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. కుంభ్‌మేళాకు వచ్చే భక్తులకోసం అన్ని సౌకర్యాలతో ఓ తాత్కాలిక ఆసుపత్రిని ఏర్పాటుచేసారు. కుంభ్‌మేళాకు ముందే ఈ ఆసుపత్రిలో వైద్యులు తొలిప్రసవంచేసారు.

గంగానది ఒడ్డును డేటా పట్టణంలో నివసిస్తున్న సోనమ్ అనే 20 ఏళ్ల మహిళకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులుప్రయాగరాజ్‌లోని తాత్కాలిక ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ఆమెకు మగబిడ్డ పుట్టాడని వైద్యులు తెలిపారు. కుంభ్‌మేళా జరిగే చోట పుట్టినందున చిన్నారికి మహాకుంభ్‌గా నామకరణంచేసారని చెప్పారు. ఇదిలా ఉంటే ఈసారి మహాకుంభ్‌మేళాకు సుమారు 40 కోటమలందికిపైగా భక్తులు, యాత్రీకులు రావచ్చని అంచనా. గతంలోజరిగిన కుంభ్‌మేళాకు 25 కోట్లమంది రాగా ఈసారి మహాకుంభ్‌కు 40 కోట్లకు తగ్గకుండా యాత్రీకులు రావచ్చని యుపి అధికారులు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది.

# దల్లేవాల్ చికిత్సకు ఇంకెన్నిరోజులు వ్యవధి కావాలి?

## పంజాబ్ ప్రభుత్వంపై మండి పడిన సుప్రీం



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** రైతుల డిమాండ్ల సాధన కోసం రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ 36 రోజులుగా నిరవధిక నిరసన కొనసాగిస్తున్న సంగతి ఎతలిసిందే. ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తగిన వైద్యసాయం అందచేయాలని ఈనెల 20న సుప్రీంకోర్టు పంజాబ్‌ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. దల్లేవాల్‌కు వైద్యసాయం అందించడానపికి తమకు మరింత గడువుకావాలని ప్రభుత్వం కోరడంతో అందుకు అంగీకరించిన న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2కి వాయిదావేసింది దల్లేవాల్‌కు వైద్య సాయం అందించడానికి ప్రభుత్వానికిమరికొంత సమయం ఇచ్చింది. పంటల కనీస మద్దతుధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్ హరియానా సరిహద్దుల్లోని ఖనౌరీ శిబిరం వదనద నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. దీంతో రోజురోజుకీ ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్యసాయం అందించాలని సుప్రీం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించేందుకు వెళితే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని, కనీసం ఐవి ఫ్లుయిడ్స్ అయినా ఇచ్చేందుకు వీలు కలగడంలేదని పంజాబ్‌ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తంచేసింది. బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం తప్పకపోవచ్చని వివరించింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరింది. ప్రభుత్వ వినప్పం మేరకు కోర్టు మరో మూడు రోజుల సమయం ఇచ్చిందని పంజాబ్‌ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ గుర్మిందర్‌సింగ్ అన్నారు. నిరసన తెలుపుతున్న రైతులతో అధికారులు చర్చలు జరుపుతున్నారని, దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తరలించేందుకుప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. డిసెంబరు 28న జరిపిన విచారణలో దల్లేవాల్‌ను ఆసుపత్రికి తరలించనందుకు పంజాబ్ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 70 ఏళ్లకు పైబడిననేతకు వైద్యచికిత్స అందించడానికి అడ్డుపడుతున్న రైతు నేతల ఉద్దేశ్యం పైనా అనుమానాలు వ్యక్తం చేసింది. నిజంగా ఆయన క్షేమాన్ని కోరుకునే వారైతే అలా వైద్యసాయాన్ని అడ్డుకోబోరని స్పష్టం చేసింది. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలని సూచించింది.


# గతేడాది 'షార్' రాకెట్లతో కళకళ

## విభిన్న ప్రయోగాలు..

### గగన్‌యాన్‌కు మరిన్ని పరిశోధనలు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం 2024 మొత్తం రాకెట్ ప్రయోగాలు, పరిశోధనలు, వివిధ ప్రత్యేక కార్యక్రమాలతో కళకళలాడింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ ఏడాది తక్కువ రాకెట్లు ప్రయోగించినప్పటికీ పరిశోధనలు ఎక్కువగా చేపట్టింది. ఒక్క షార్ మాత్రమే కాకుండా బెంగళూరు, చిత్రదుర్గ, త్రివేంద్రం, మహేంద్రగిరి, విశాఖపట్నం, కులశేఖరపట్టణం తదితర ప్రాంతాల్లోను ఇస్రో కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాయి. 2024 జనవరి 1న శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి-సి58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి పంపించారు. ఫిబ్రవరి 17న ఇన్‌శాట్3డిఎస్ ఉపగ్రహాన్ని జిఎస్ఎల్వి-ఎఫ్14 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించారు. ఫిబ్రవరి 21న గగన్‌యాన్‌కు సంబంధించి క్రయో ఇంజన్ పరీక్ష చేపట్టారు. ఆదిత్య-ఎల్1కు సంబంధించిన పరిశోధనలు నిర్వహించారు. ఫిబ్రవరి 27న శ్రీహరికోటలో మరిన్ని పిఎస్ఎల్వి రాకెట్లు తయారు చేసుకోవడానికి పిఎస్ఎల్వి ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటి భవనాన్ని ప్రారంభించారు. ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో ప్రాజెక్టులపై ఎంతో శ్రద్ధ చూపి 1800 కోట్లతో మూడు నూతన ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో కీలకమైన వ్యోమగాముల ఎంపిక, వారిని లోకానికి పరిచయం చేసే కార్యక్రమం కూడా ఫిబ్రవరిలోనే జరిగింది. దీనికితోడు శ్రీహరికోటతో పాటు మరో అంతరిక్ష ప్రయోగ కేంద్రం తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా కులశేఖరపట్టణానికి శ్రీకారంచుట్టారు. అక్కడ మినీ రాకెట్ ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. ఏప్రిల్ 9న స్కైరూట్ ప్రైవేటు వారి మోటారు పరీక్ష షార్‌లో విజయవంతంగా జరిపి ప్రైవేటు సంస్థల పెట్టుబడులను ఆహ్వానించారు. ఈ క్రమంలోనే పుష్పక్ ప్రయోగాన్ని బెంగళూరు సమీపంలో ఉన్న చిత్రదుర్గలో విజయవంతంగా జరిపి రీయూజబుల్ రాకెట్ల తయారీకి మరింత మార్గం సుగమం చేశారు. మే 30న ప్రైవేటువారి తొలి ప్రైవేటు లాంచ్ ప్యాడ్ ద్వారా శ్రీహరికోట నుంచి అగ్నిబాణ్ ప్రయోగాన్ని ఇస్రో సహకారంతో విజయవంతం చేశారు. దేశంలోని యువతకు స్పేస్ టెక్నాలజీపై ఆసక్తి కలిగించడానికి ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో యువికా కార్యక్రమం జరిపారు. జూన్‌లో రీయూజబుల్ పరిశోధనలతో ఇస్రో హ్యాట్రిక్ సాధించింది. జూలై 22న తక్కువ బరువుతో రాకెట్ల ప్రయోగం చేసే విధానానికి ఎటిఎల్వి అనే చిన్న రాకెట్ల ప్రయోగం విజయవంతంగా జరిపారు. ఆగస్టు 13న శ్రీహరికోటకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చి శాస్త్రవేత్తలే అసలైన హీరోలంటూ కొనియాడారు. సాధారణంగా బెంగళూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆగస్టు 15న షార్‌లో జెండా ఎగురవేశారు.

## 2024 సింహావలోకనం



ఫిబ్రవరి 17న ప్రయోగించిన జిఎస్ఎల్వి-ఎఫ్14 రాకెట్, డిసెంబర్ 5న ప్రయోగించిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్, ఆగస్ట్ 16న ప్రయోగించిన ఎస్ఎస్ఎల్వి-డి3, జూలై 22న ప్రయోగించిన ఎటిఎల్వి రాకెట్

**బుల్లి రాకెట్ ప్రయోగం సక్సెస్**
ఆగస్టు 16న ఎస్ఎస్ఎల్వి-డి3 పేరుతో బుల్లి రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి ఇఓఎఫ్08 ఉపగ్రహాన్ని కక్ష్యకు పంపించారు. ఇదే నెలలో జాతీయ స్పేస్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సెప్టెంబర్ 18న ఇస్రోకు మళ్లీ కొన్ని వేల కోట్ల ప్రాజెక్టులు మంజూరు చేస్తున్నామని పార్లమెంటులో ప్రకటించారు. చంద్రునిపైకి వెళ్లడం కాకుండా తిరిగి వచ్చే ప్రయోగాలు చేపడతామని ప్రకటించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. అక్టోబర్‌లో నుంచి శ్రీహరికోటతో పాటు వివిధ చోట్ల అంతరిక్ష వారోత్సవాలు జరిపారు. నవంబర్ 19న భారత్ శాస్త్రవేత్తలు తయారు చేసిన 4,700 కిలోల బరువు ఉన్న జిశాట్20 ఉపగ్రహాన్ని ఎలాన్‌మస్క్ రాకెట్ ద్వారా కక్ష్యలోకి చేర్చారు. డిసెంబర్ 5న పిఎస్ఎల్వి-సి59 రాకెట్‌ను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించి ప్రోబా3 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చారు. అదే నెల 30వ తేదీన షార్ నుంచి 99వ రాకెట్ పిఎస్ఎల్వి-సి60 ద్వారా రెండు స్పేడెక్స్ ఉపగ్రహాలతో పాటు 24 సూక్ష్మ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టారు. ఇక దీనిపై మరిన్ని విస్తృత పరిశోధనలు జరగాల్సి ఉంది. ఈ ఏడాది ఇస్రో టీమ్ ఎన్నో అంతర్జాతీయ అవార్డులను అందుకుంది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వరల్డ్ స్పేస్ అవార్డును తీసుకున్నారు. మొత్తంమీద విభిన్న రాకెట్ల ప్రయోగాలు, విస్తృత పరిశోధనలతో ఇస్రో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.

# ప్రధాని మోడీ కుమార్తె, అల్లుడినంటూ పలువురిని మోసగించిన జంట

## అరెస్టు చేసిన ఒడిశా పోలీసులు



**భువనేశ్వర్, డిసెంబరు 31:** అడ్డదారిలో రూ.కోట్లు సంపాదించేందుకు ఓ జంట ఏకంగా ప్రధాని మోడీ కార్యదర్శి పేరునే ఉపయోగించుకుంది. ప్రధాని వ్యక్తిగత కార్యదర్శి పికె మిశ్రా కుమార్తె, అల్లుడిగా చలామణి అవుతూ పలువురిని మోసం చేసి అడ్డంగా దొరికిపోయారు. తాజాగా వారిని ఒడిశా పోలీసులు అరెస్టు చేసినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఒడిశాలోని ప్రముఖ నేతలు, ఉన్నతాధికారులతో తమకు దగ్గరి సంబంధాలున్నాయంటూ హన్సితా అభిలిప్సా, అనిల్ మహంతి జంట పలువురు బిల్డర్లు, వ్యాపారులను మోసగించారు. భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఒక విలాసవంతమైన కార్యాలయాన్ని నిర్వహిస్తూ తమకున్న పరిచయాలతో టెండర్లు ఇప్పిస్తామంటూ మాయ మాటలు చెప్పేవారు. ప్రముఖులతో దిగినట్లుగా ఉన్న ఫొటోలను చూపించి బాధితులను నమ్మించే ప్రయత్నం చేశారు. అలా వారి నుంచి భారీ మొత్తంలో సొమ్ము గుంజేవారు. అయితే వీరి చేతిలో మోసపోయిన ఓ గనుల వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ జంట బండారం బయటపడింది. అభిలిప్సా ప్రధానంగా మైనింగ్, నిర్మాణ, ప్రముఖ సంస్థలకు చెందిన ధనవంతులను టార్గెట్ చేసేదని పోలీసులు వెల్లడించారు. సందర్భాన్ని బట్టి సంపన్నులు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల భార్యగా చలామణి అయ్యేది. తాను ప్రభుత్వం తీసుకునే కీలక నిర్ణయాలను ప్రభావితం చేయగలనని నమ్మించేది. మాకున్న విశ్వసనీయ సమాచారం మేరకు హన్సితా, అనిల్ పీకె మిశ్రా సమీప బంధువులుగా పలు వురిని బురిడీ కొట్టించారు. వారిపై డిసెంబర్ 26న కేసు నమోదైంది అని అడిషనల్ డిసిపి స్వరాజ్ వెల్లడించారు. ఈ జంట చేతిలో మోసపోయిన వారు ముందుకొచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

01-01pg6exHMNWJQEP.qxd:01-01pg6exHMNWJQEP.qxd 1/1/02 8:15 AM Page 1



## కల్లుగీత కులాలకు 10 శాతం మద్యం షాపులు
### సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, బలిజ, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి ధరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సిఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**340 షాపులకు**
**వారం రోజుల్లో నోటిఫికేషన్**
**ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష**

## డిఎస్‌సి 98 లో బిసి, ఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాత'వార్త' :** 98 డిఎస్‌సి నియామకాల్లో బిసి, ఎస్సీ అభ్యర్థులకు రూల్‌ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయని గత వైసిపి ప్రభుత్వం బిసి,ఎస్సీ వికలాంగుల అభ్యర్థులకు తీవ్ర అన్యాయం చేసిందని ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ విమరి ్శంచారు. వారికి కనీసం ఇప్పుడైనా న్యాయం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన కోరారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం అసెంబ్లీలో 1998 డిఎస్‌సిలో ఇంకా 594 పోస్టులున్నాయని వెల్లడించడం హర్షణీయమని దీనిపై మంత్రి నారా లోకేష్ మానవతాదృక్పథంతో స్పందించి నా ్యయం చేయాలని వినతించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు రమణ, చిన్ని కృష్ణ, రాజశేఖర్ లు ప్రసంగించారు.




మీడియాతో మాట్లాడుతున్న అంగిరేకుల వరప్రసాద్

## బార్‌లో గొడవపడ్డ ఇద్దరు తహసీల్దార్లపై వేటు

**చిత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఓ లేవుట్ అప్రూవల్ విషయమై చిత్తూరులోని ఓ బార్‌లో ఘర్షణ పడిన ఇద్దరు తహసిల్దార్లపై కలెక్టర్ సుమిత్‌కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు గంగవరం తహసిల్దారు శివ, పెద్దపంజాణి తహసిల్దారు ప్రసన్నలు సోమవారం చిత్తూరులోని ఓ బార్‌లో మద్యం సేవిస్తుండగా అక్కడికి చిత్తూరుకు చెందిన గంగవరం పరిసరాల్లో రియల్ ఎస్టేట్ చేస్తున్న కృష్ణకుమార్ వచ్చాడు. ఆ బార్‌లో మద్యం సేవించిన తహసిల్దార్లు ఇద్దరు కృష్ణకుమార్ లేవుట్‌కు సంబంధించిన విషయాలు లేవనెత్తడంతో మామూళ్ళ విషయంలో ఘర్షణ పడ్డారు. అప్పటికే మద్యం మత్తులో వున్న ఇద్దరు తహసిల్దార్లు కృష్ణకుమార్‌పై విరుచుకుపడటంతో కృష్ణకుమార్ వారి నుండి తప్పించుకుని బార్ నుండి వెలుపలికి వచ్చేశాడు. కృష్ణకుమార్ బార్ నుండి వెలుపలికి వచ్చిన తహసిల్దార్లు కృష్ణకుమార్ ఫోన్‌కు ఫోన్ చేసి బార్‌కు వచ్చి వెళ్ళిపోతే ఎలా! చెప్పినట్లు విను! ముందు బార్ పైకి రా! అంటూ బూతులు మాట్లాడటం ప్రారంభించారు. తహసిల్దార్లు ఫోన్‌లో మాట్లాడిన బూతు మాటలు సైతం వైరల్ అయ్యాయి. గంగవరం, పెద్దపంజాణి మండలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న తనను ఇద్దరు తహసిల్దార్లు వేధిస్తున్నారని, దేనికి పడితే దానికి డబ్బులు అడుగుతున్నారని, ఎంత ఇచ్చినా మరింత కావాలని బెదిరింపులకు పాల్పడు తున్నారని కృష్ణకుమార్ వాపోయాడు. ఈ విషయంపై వార్తలు రావడంతో కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పందించి తహసిల్దార్లు శివ, ప్రసన్నలపై సస్పెన్షన్ వేటు వేశారు.

## నేటి నుండి వాణిజ్య పన్నుల శాఖలో బయో మెట్రిక్

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ,గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ నెట్ వర్క్(జియస్‌టియస్) సహకారంతో కొత్తగా బయోమెట్రిక్ ముఖ ప్రామాణిక(బయోమెట్రిక్ ఫేస్ అథెంటికేషన్) సదుపాయాన్ని నేటి నుండి అమల్లోకి తీసుకొస్తున్నట్లు వాణిజ్య పన్నుల ఛీఫ్ కమీషనర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సరికొత్త బయోమెట్రిక్ ముఖ ప్రామాణిక సదుపాయ ప్రధానోద్ధేశ్యం ధృవీకరణకు సంబంధించిన పరిశీలన ప్రక్రియను క్రమబద్ధీకరించి, జీఎస్టీ రిజిస్ట్రేషన్ దశలోనే నకిలీ చెల్లింపుదారులను గుర్తించి వారిని నిరోధించడమని తెలిపారు. తద్వారా నకిలీ ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి)తో దుర్వినియోగాలకు పాల్పడకుండా వ్యవస్థను కాపాడటమే ఈ శాఖ లక్ష్యమని తెలిపారు. ఆధార్ వివరాలను దుర్వినియోగం చేయకుండా అలాగే నకిలీ గుర్తింపు కార్డులు సృష్టించకుండా ఈ ఆధునీకరించిన భద్రతా వ్యవస్థ తోడ్పాటు కల్గిస్తుందని, అదే సమయంలో అమాయకులైన వ్యక్తులకు సంబంధించిన ఆధార్ వివరాలను వేరొకరు దుర్వినియోగం చేయకుండా కాపాడుతూ,చట్టబద్ధమైన పన్ను చెల్లింపుదారులు మాత్రమే ఈ సిస్టంలో నమోదయ్యే భరోసా కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం,ఎపిలో ఉన్న 12 .జియస్‌టి సేవా కేంద్రాల్లో పన్ను చెల్లింపుదారుల వేలిముద్రలు లేదా ఐరిస్ స్కానర్‌నుపయోగించి బయోమెట్రిక్ ప్రామాణికతను పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే, పన్ను ఎల్లింపుదారులకు మరింత సులభంగా అందుబాటులో ఉండేలా,జియస్టఇయస్ ఆండ్రాయిడ్ డివైజ్(మొబైల్ ఫోన్లు లేదా టాబ్)లకు అనుకూలంగా ప్రత్యేకించి ఒక మొబైల్ యాప్ అభివృద్ధి చేసామని తెలిపారు. ఈ కొత్త యాప్ జీయస్కేఎ కేంద్రాల్లోని బయోమెట్రిక్ ప్రామాణికత అధికారులు(బీఎఓ) ఇకపై ఎలాంటి హార్డ్‌వేర్ డివైజ్‌ల అవసరం లేకుండా పరిశీలన ప్రక్రియను పూర్తిచేస్తారని,ఈ కొత్త మొబైల్ యాప్ బీఎఓలకు లాగిన్ అవ్వడానికి అనుమతిస్తుందన్నారు. తద్వారా ఆధార్ వివరాలను నమోదు చేయడంతో పాటు, ముఖ ప్రామాణికత, పరిశీలన కోసం ఫొటో తీసుకోవడం లాంటి ప్రక్రియ ఒకేసారి నిర్వహిస్తారని తెలిపారు. రెండు దశల్లోనే వెరిఫికేషన్: గతంలో బయోమెట్రిక్ పరిశీలన ప్రక్రియ మూడు దశలుగా నిర్వహించేవారని, ఇప్పుడు కొత్తగా ప్రవేశపెట్టిన వెరిఫికేషన్ విధానంలో కేవలం రెండు దశల్లోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# గాలిలోకి విసిరిన రాయి ఎక్కడ!
## నిత్యం వేధించే ప్రశ్నతో నూతన సంవత్సరంలోకి

### (2024 రౌండప్)

**- 2024లో ప్రపంచమంతా అనూహ్య పరిణామాలు,**
**రాష్ట్రీయంగా, జాతీయంగా భారీ మార్పులు**
**- గతంలోంచి వర్తమానంలోకి ఆశగా అడుగులు**

**విజయవాడ.డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** గాలిలోకి వేగంగా విసిరిన ఓ రాయి ఎక్కడ పడిందో ఏమైందో,వెతుకులాడితే దొరకుతుందా ?దొరకదా! ఇది నిత్యం వేదించే ప్రశ్న,మనకు మనం రేపటికి విస్తరించేందుకు చేసే ప్రతి ప్రయత్నంలో ఓ లక్ష్యం అందంగా కన్పించినా,.గమ్యం మాత్రం దృశ్యాదృశ్యం కన్పిస్తోంది.ఇది జీవన గమనంలో సాదృశ్యమైన సత్యం,మనం రోజు చూసే అంశాల్లో మార్పును మనస్సు కోరుకుంటుంది.కాలం పరుగులు తీయడం సహజమనుకున్నా,ఓ కోలమానం పెట్టుకుని వర్తమానం నుంచి భవిష్యత్తులోకి వెళ్తాం.నేరవేరుతుందో లేదో తెలియని ఆకాంక్ష,ఆయినా నిర్భరంగా అడుగులు వేస్తాం.ఇక్కడే మనం ఓ విషయం గమనించాలి.“పాతనేను,కొత్త నేను నడుమ అస్సలు నేను' అనే విషయాన్ని మరిచిపోతాం.మన అస్తిత్వాన్ని విస్మరించి, ఉహాజనీత మవుతాం,జీవన సాగరంలో బతుకు నావను అలలను తోసుకుంటూ ముందుకు నడిపేస్తాం.అదిగో ఆ పరిస్దితుల్లోనే వస్తుంది“ నూతన సంవత్సర ఆగమన” తలంపు.ఒక 2024లో జరిగిన వన్నింటిని తలుచుకుంటే ఎక్కడో ఎదో కలుక్కుమంటుంది.రాష్ట్రీయం,జాతీయంగా,అంత ర్జాతీయంగా ఎన్నో మార్పులు,అంతర్జాతీయంగా అనేక దేశాల్లో నెత్తుటి నరమేధాలు,పసితనం ఊసు మరువని వారిని సైతం తూటాల బలిచేసిన ఉదాంతాలు.జాతీయంగా అధికారం మళ్ళీ పాత కాపులే దక్కితే,ఉనికి కోసం ఉక్కిరి బిక్కిరి పోరు చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ప్రతిపక్షనాయకుడిగా ఎదిగారు.ఎన్‌డిఎ కూటమి అప్రతిహత విజయాలకు ఇండియా అడ్డకట్ట వేస్తున్నా, బొక్కబోర్లా పడుతుంది.రాష్ట్రీయంగా, జాతీయ,అంతర్జాతీయం ప్రకృతి విపత్తులు. అనారోగ్య సమస్యలు లక్షల్లో ప్రజల ప్రాణాలను బెట్టుకున్నాయి. అంతర్జా తీయంగా ఆలోచిస్తే 2024లో ప్రపంచంలోని చాలా దేశాల రాజకీయ ముఖచిత్రాలు మారిపోయాయి. కొంతమంది నాయకులు మళ్లీ అధికారం చేజిక్కించుకుంటే.. మరికొన్ని దేశాల్లో ఉన్న నాయకులను ప్రజలు గద్దె దించేశారు. రెండుసార్లు గెలిచిన తర్వాత ప్రభుత్వ వ్యతిరేకతను పక్కకు నెట్టి నరేంద్ర మోదీ మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎంతోకాలంగా బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా దేశం వదలి పలాయనం చేయాల్సి వచ్చింది. అదే టైంలో సర్వేలన్నీ తప్పని రుజువు చేస్తూ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ ఢంకా మోగిస్తే.. ప్రజాస్వామ్యానికి ఎంతో విలువనిచ్చే దక్షిణ కొరియాలో ఎవరూ ఊహించని విధంగా ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇలా ఈ ఏడాది జరిగిన ఎన్నో రాజకీయ పరిణామాల గురించి ఇప్పుడు మాట్లాడుకుందాం. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఆ దేశ 47వ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రిపబ్లికన్ పార్టీ తరపున ఎన్నికల్లో నిలబడిన ఆయన ఏకంగా 312 ఎలక్టోరల్ కాలేజ్ ఓట్లు సాధించగా.. ట్రంప్ ప్రత్యర్థి, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమల హ్యారిస్ దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ నేతృత్వంలోనే బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. ప్రత్యర్థి ఇండియా కూటమి నుంచి బలమైన పోటీ ఎదుర్కొన్నప్పటికీ.. బీజేపీ అద్భుతమైన విజయం సాధించింది. దీంతో ప్రపంచంలో బడా దేశాల ఒత్తిళ్లకు తలొగ్గకుండా భారత్‌కు లాభం చేకూర్చే నిర్ణయాలే తీసుకోగలుగుతోంది. ప్రజాస్వామ్యానికి ఎంతో విలువనిచ్చే దక్షిణ కొరియాలో ఆ దేశాధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అనూహ్యంగా ‘ఎమర్జెన్సీ మార్షల్ లా’ విధించారు. విపక్షం పార్లమెంటును కంట్రోల్ చేస్తోందని ఆరోపించిన ఆయన ఈ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ ఎమర్జెన్సీ విధించిన కొన్ని గంటల్లోనే తొలగించారు. ఇది జరిగిన వెంటనే యూన్ సుక్ యోల్‌పై అభిశంసన తీర్మానం పెట్టిన పార్లమెంట్.. ఆయన్ను గద్దె దించేసింది. జర్మనీ పార్లమెంటులో ఆ దేశ ఛాన్సలర్ ఓలాఫ్ షోలాజ్ విశ్వాస పరీక్షలో ఓటమి పాలయ్యారు. మొత్తం 733 సీట్లున్న పార్లమెంటులో షోలాజ్‌కు మద్దతుగా కేవలం 207 ఓట్లు మాత్రమే లభించాయి. వ్యతిరేకంగా 394 ఓట్లు రాగా, 116 మంది ఓటు వెయ్యలేదు. జర్మనీ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవితం చేసే విషయంలో ఆ దేశ ఆర్థిక మంత్రితో షోలాజ్‌కు కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ క్రమంలోనే ఆర్థిక మంత్రిని షోలాజ్ తన కేబినెట్ నుంచి తొలగించారు. దీంతో మూడు పార్టీల కూటమి ప్రభుత్వం కూలిపోయింది. ఈ క్రమంలో జరిగిన విశ్వాస పరీక్షలో షోలాజ్ ఫెయిలయ్యారు. యునైటెడ్ కింగ్‌డమ్ (బ్రిటన్) ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘనవిజయం సాధించింది. ఈ విజయం ఆ దేశ రాజకీయ ముఖచిత్రానికి కొత్త రూపు తెచ్చిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ లీడర్ రిషి సునక్‌ను ఓడించిన కీర్ స్టార్మర్ ఆ దేశ ప్రధాన మంత్రిగా ఎన్నికయ్యారు. దీంతో 14 ఏళ్ల తర్వాత తొలిసారి కన్జర్వేటివ్ పార్టీ ఆ దేశంలో ప్రతిపక్షం సీట్లో కూర్చోవలసి వచ్చింది. పదిహేనేళ్లపాటు బంగ్లాదేశ్‌ను ముందుండి నడిపించిన షేక్ హసీనాకు ఈ ఏడాది గట్టి షాక్ తగిలింది. స్వాతంత్ర్య సమరవీరుల వారసులకు రిజర్వేషన్ల ఇచ్చే విషయంలో మొదలైన నిరసనలు.. పోరాటంగా మారి షేక్ హసీనా గద్దెను కదిలించాయి. చివరకు ఆమె ఆ దేశం నుంచి పారిపోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఆమె తప్పుకోవడంతో పదిహేనేళ్ల తర్వాత బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మరోసారి రాజకీయ రణక్షేత్రంలో డ్రైవర్ సీటెక్కింది. 2020 గల్వాన్ గొడవ తర్వాత భారత్‌చైనా సరిహద్దు సమస్య పెద్దదవుతూనే వచ్చింది. అయితే ఈ సమస్యకు కూడా 2024లో పరిష్కారం దొరికింది. రెండు దేశాల లీడర్ల సమావేశం తర్వాత.. ఈ ఏడాది డిసెంబరులో చైనాభారత్ ఆరు పాయింట్ల ఒప్పందం చేసుకున్నాయి. భారత భద్రతా సలహాదారు అజిత దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సమావేశంలో ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది మరోసారి రష్యా ఎన్నికలు గెలిచిన వ్లాదిమిర్ పుతిన్.. ఆ దేశంపై తన పట్టు ఇంకా బలంగానే ఉందని నిరూపించుకున్నాడు. ఈ ఆరేళ్ల టర్మ్ కూడా పూర్తి చేస్తే.. రష్యా అధ్యక్షుడిగా అత్యధిక సమయం సేవలందించిన నేతగా జోసెఫ్ స్టాలిన్‌ను కూడా పుతిన్ అధిగమిస్తాడు. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లలో పుతిన్‌కు 87 శాతం లభించాయి.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ (ల్లి) ఈ ఏడాది జూన్ నెలలో ఉత్తర కొరియాలో పర్యటించారు. పుతిన్ కోసం నార్త్ కొరియా లీడర్ కిమ్ జాంగ్ ఉన్ రెడ్ కార్పెట్ పరిచారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు మద్దతు లభిస్తున్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో నార్త్ కొరియాలో పుతిన్ పర్యటించడం కీలకంగా మారింది.

## దుర్గమ్మ ఆలయానికి ఇంచార్జి ఇఓగా రామచంద్రమోహన్

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 31, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇన్‌చార్జ్ ఇఓగా రామచంద్ర మోహన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాష్ట్ర దేవదాయ శాఖలో అదనపు కమీషనర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్నారు. ఇప్పటివరకు ఇఓగా పనిచేసిన కెఎస్ రామారావు పదవీ విరమణ చేసి రామచంద్రమోహన్ కు పదవీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గమ్మవారి దర్శనం చేసుకుని వేదపండితులతో వేదాశీర్వచనాలు తీసుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించారు. దుర్గమ్మవారిని మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఇఓ కె శ్యామలరావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దర్శన ఏర్పాట్లు చేసి న అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం 2వరోజు లెక్కించగా రు2కోట్ల పది లక్షల 58వేల 165లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. బంగారం 120 గ్రాములు, వెండి 10 కెజిల 535 గ్రాములు, విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్లు 98, సౌదీ 535 రియాల్స్, యూరోలు 20, యుఎఇ 60 దిర్హమ్స్, కెనడా 5 డాలర్లు, సింగపూర్ 44 డాలర్లు, మలేషియా 10 రింగేట్లు కూడా కానుకలుగా భక్తులు సమర్పించారు. సోమవారం హుండీలెక్కింపుల్లో వచ్చిన కానుకలతో కలిపి రెండురోజుల లెక్కింపుల్లో మొత్తం రు.4కోట్ల 81లక్షల, 24వేల 327ల నగదు, విదేశీ కరెన్సీ 634 డాలర్లు, ఆస్ట్రేలియా పది డాలర్లు, కువైట్ 1/2 దీనార్లు, ఉగాండ 1000 పీర్లింగ్స్, యూరోలు 30, 5 ఇంగ్లాండ్‌పౌండ్లు, 1కతార్ రియాల్, యుఎఇ 65 దిర్హమ్స్, స్కాట్‌లాండ్ 20 పౌండ్లు, కెనెడా 55 డాలర్లు, సింగపూర్ 59డాలర్లు, లభించాయి. కార్యక్రమాన్ని ఇఓ, డిప్యూటి ఇఓలు పర్యవేక్షించగా ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్, సేవాదారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. గొల్లపుడిలోని కంచికామకోటిపీఠం కు చెందిన నాట్యాచార్యులు వి పద్మావతి నేతృత్వంలో గణేశ పంచరత్నంరి ఇందరికి అభయమ్ము నిచ్చుచేయి, భో శంభో, జగడపు చనవుల జాజర, తందనాన, వేంకట రమణనె బారో, తెలిసితే మోక్షము, ఋుహి ముకుందేతి, చూడరమ్మ సతులార, వేడుకుందామా తదితర కీర్తనలను రాగయుక్తంగా ఆలపించి అలరించారు. ఇక రెండవ కార్యక్రమంగా విశాఖకు చెందిన నాట్యాచార్యులు సాహితీ రుక్మిందర్ నేతృత్వంలో వినాయకకౌతం, రామాయణశబ్దం, మూషిక వాహనం, అష్టలక్ష్మి స్తోత్రం, జతిస్వరం, సత్యదేవుని కీర్తన, బ్రహ్మాంజలి, ఒకపరి ఒకపరి, శ్రీ రాఘవం అప్రమేయం అంటూ సాగిన కీర్తనలకు తమ కూచిపూడి నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు.



టిటిడి ఇఓ శ్యామలరావు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

## డిఆర్‌ఎం పోస్టులు మరో ఇద్దరిని వరించిన వైనం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 31,ప్రభాతవార్త** గుంటూరు డిఆర్‌ఎంగా నియమితులైన ఆనంద్ మధుకర్,రాయిపూర్ డిఆర్‌ఎంగా నియమితులైన కోగంటి సాంబశివరావులకు డిఆర్‌ఎం పోస్టుల పట్ల ఇష్టం ఉందో లేదో తెలియదు కానీ వారి నియామకాలను రైల్వే బోర్డు మాత్రం రద్దు చేసి వారిద్దరి స్థానంలో మరో ఇద్దరు కొత్త వారికి అవకాశం కల్పించింది. రైల్వేలో ఉద్యోగం వస్తే చాలురా బాబూ అని ఆరాటపడే యువత తమ లక్ష్యాన్ని సాధించేందుకు లక్షలకు లక్షలు వెచ్చించి సుదూర ప్రాంతాలకు వెళ్లి సంవత్సరాల తరబడి కోచింగ్‌లు తీసుకుని రైల్వేలోని గ్రూప్-డి,గ్రూప్-సి ఉద్యోగాలను అతికష్టం మీద సాధిస్తున్న నేటి యువతను మనం కండ్ల ముందు చూస్తున్నాం. అలాంటిది క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి (రైల్వేబోర్డు) మద్య ప్రధాన సంధానకర్తగా సమన్వయ కర్తగా వ్యవహారించే రైల్వేలోనే అత్యంత కీలకమైన డివిజనల్ రైల్వే మేనేజర్(డిఆర్‌ఎం)పోస్ట్ ఏ నూటికో కోటికో ఒక్కరికి దక్కుతుంది. పుట్టిన తేదీ ప్రాతిపదికన లభించే ఆ అవకాశం నిబంధనలు ప్రకారం ఒక్కరోజు అటుఇటు అయిన డిఆర్‌ఎం పోస్ట్ చేజారిపోతుంది. అర్హులైన ఇద్దరు అధికారులకు అంతటి కీలకమైన పోస్ట్ వరించిన ఆ ఇద్దరు అధికారులకు డిఆర్‌ఎం పోస్ట్ పట్ల ఆసక్తి(ఇష్టం) లేకపోవడంతో సదరు అధికారులు ఆసక్తి లేదని తెలపడంతో వారి స్థానంలో మరో ఇద్దరు అధికారులకు డిఆర్‌ఎం పోస్టులు తలుపుతట్టాయి. దేశవ్యాప్తంగా 23డివిజన్లకు కొత్త డిఆర్‌ఎంలను నియమిస్తూ రైల్వే బోర్డు డిసెంబరు 26న ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

## ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ తొలి రోజే 95శాతానికి పైగా పూర్తి

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమాన్ని అత్యంత పక్కాగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అన్ని చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మంగళవారం 12 గంటల సమయాని కల్లా 91 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యింది. సచివాలయ ఉద్యోగులు గంటల వ్యవధిలోనే పెద్ద మొత్తంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఏదైనా నెలలో 1వ తేదీ సెలవు వస్తే ముందురోజే పింఛన్ల పంపిణీ చేపడుతోంది. కొత్త సంవత్సరం నేపథ్యంలో జనవరి 1వ తేదీన ఇవాల్సిన పింఛన్లను కూడా ఒక రోజు ముందుగానే డిసెంబర్ 31వ తేదీనే అందిస్తోంది. జనవరి నెలకు సంబంధించి 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం ఒక్క పూటలోనే అత్యధిక శాతం మందికి పింఛను అందించేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ నెలతో కలిపి ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం రూ. 20 వేల కోట్లకు పైగా పింఛన్ల కోసం ఖర్చు చేసింది. కుటుంబంలో పింఛను తీసుకునే భర్త చనిపోతే ఆ పింఛను మొత్తాన్ని అతని భార్యకు వితంతువు కేటగిరీ కింద వెంటనే ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. కొత్తగా ఈనెల 5,402 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేశారు. అంతేకాదు 3 నెలలుగా పింఛన్ తీసుకోని 50 వేల మందికి కూడా రెండు, మూడు నెలల పింఛన్ మొత్తాన్ని కలిపి ఈ నెలలో ఒకేసారి అందిస్తున్నారు. దీనికి తోడు ఇంటి వద్దనే పింఛన్లు అందించాలనే నిర్ణయాన్ని పక్కాగా అమలు చేస్తోంది. సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్లు అంజేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల మాత్ర ఇంటి వద్దనే అందడం లేదనే ఫిర్యాదులు అప్పుడప్పుడు వస్తున్నాయి. దీన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు అధికారులు సాకేంతికత ద్వారా దీనిపై పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 63,34,732 మంది పింఛను లబ్దిదారుల ఇళ్లను జియో ట్యాగ్ చేశారు. దీని ద్వారా పింఛన్ల పంపిణీ వారి ఇళ్ల వద్ద జరుగుతుందా లేదా అనేది రియల్ టైమ్ లో పరిశీలిస్తున్నారు. జియో కో ఆర్డినేట్స్ అనాలసిస్ ద్వారా ఏ జిల్లాలో, ఏ ప్రాంతం, ఏ గ్రామంలో ఎంత వరకు ఇళ్ల వద్ద పంపిణీ జరుగుతుంది అనేది కూడా తెలుసుకుంటున్నారు. ఇంటినుంచి 300 మీటర్ల లోపు ఎంత మందికి పింఛన్లు ఇచ్చారు....300 మీటర్ల కంటే దూరంలో ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు అనేది కూడా రియల్ టైమ్ లో తెలుస్తోంది. దీన్ని విశ్లేషించి అధికారులు సేవలు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. డిసెంబర్ 31 తేదీ జరుగుతున్న పింఛన్ల పంపిణీలో మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం 91 శాతం పెన్షన్లు పంపిణీ చేయగా, అందులో 93 శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల లోపే పింఛన్లు అందించారు. అంటే అత్యధిక శాతం మందికి ఇంటి వద్దనే పెన్షన్ అందజేశారు.

మిగిలిన కొద్ది శాతం మందికి ఇంటి నుంచి 300 మీటర్ల దూరంలో పింఛన్ల పంపిణీ జరిగినట్లు నివేదిక వెల్లడిస్తోంది. అల్లూరి సీతారామరాజు వంటి కొన్ని ఏజెన్సీ జిల్లాల్లో సిగ్నల్స్ సమస్య కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మొత్తంగా చూసుకుంటే... ఇంటివద్దే పింఛన్లు అనే లక్ష్యం క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు అవుతుందని అధికారులు చెబుతున్నారు. లబ్దిదారుల సంతృప్తే ముఖ్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చెప్పడంతో అధికార యంత్రాంగం ఆ దిశగా కృషి చేసింది. ప్రజల సంతృప్తి తెలుసుకునేందుకు సిఎం సూచనల మేరకు సాకేంతికతను వినియోగిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు డాష్ బోర్డు ద్వారా సిఎం పింఛన్ల పంపిణీతో పాటు....ఇళ్ల వద్దే పంపిణీ జరిగే విధానాన్ని స్వయంగా పరిశీలిస్తున్నారు. సిగ్నల్ సమస్య ఉన్న చోట మినహా... మిగిలిన అన్ని చోట్లా ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను అందజేయాలనే ఆలోచనను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటికి లభించిన సమాచారాన్ని అనుసరించి రోజులు 95శాతం పైగా సామాజిక పెన్షన్లు పంపిణీ మంగళవారం సాయంత్రానికి జరిగింది.

## హ్యాపీ న్యూ ఇయర్ 2025 సంబరాలు షురూ!

**అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో** 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలుకుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పట్టణ కేంద్రాలే కాకుండా, పల్లెల్లో కూడా మంగళవారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల కేంద్రాల్లో అయితే ఎటు చూసినా సందడి నెలకొంది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో ప్రధాన వీధులు జనంతో కిటకిటలాడాయి. బొకేల షాపుల వద్ద పండ్ల దుకాణాల వద్ద వస్త్ర దుకాణాల వద్ద మంగళవారం ఎక్కడ చూసినా జనం గుంపులు, గుంపులుగా కనిపించారు. కొత్త సంవత్సరంలో కొత్త దుస్తులు తొడగాలన్న ఆశతో కొన్ని ప్రాంతాల్లో వివిధ వస్త్ర అంగళ్లల్లోకి వెళ్లి కొనుగోలు చేశారు. పేద వర్గాలకు చెందిన వారు రోడ్డు సైడ్ ఉన్న వస్త్ర దుకాణాల్లో కొనుగోలు చేసేందుకు యత్నించారు. పాత సంవత్సరంకు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున ్న సందర్భంగా ప్రజల్లో పండుగ వాతావరణం నెలకొంది. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇటీవలే మరణించడంతో దేశ వ్యాప్తంగా సంతాప దినాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల నివాసాల వద్ద న్యూ ఇయర్ వేడుకలు బుధవారం రోజు కొంత తక్కువగా ఉండే అవకాశం ఉంది. సంతాప దినాల్లో కేకులు కట్ చేయరాదని కూడా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని ప్రధాన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నేతల ఇళ్లు బుధవారం రోజు కిటకిటలాడే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాలను, రెండు ఎంపి స్థానాలను తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి చేజిక్కించుకుని సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కూటమి ప్రజా ప్రతినిధులపై ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎక్కువ భాగం ఉంది. జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, సవితలపై ఎక్కువ బాధ్యత ఉంది. వారిపై జిల్లా ప్రజలు ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రగతిబాటలో నడిచేందుకు కొత్త సంవత్సరం 2025లో ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు ఎమ్మెల్యేలు, ఎంపిలు, గట్టి చర్యలు తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లా ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల కొత్త సంవత్సరంలో చర్యలు తీసుకుని జిల్లా ప్రగటికి బాటలు వేస్తామని ఆశిద్దాం. ఇదిలా ఉండగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా ప్రతినిధుల అలసత్వ వైఖరిని ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు ఆందోళన కార్యక్రమాలను చేసేందుకు ప్రతిపక్ష పార్టీలైన వైసీపీ, సిపిఐ, సిపిఎం పార్టీలు తదితర ప్రజా, కార్మిక సంఘాలు కొత్త సంవత్సరంలో తనదైన శైలిలో ముందుకెళ్లే అవకాశం ఉంది.

ప్రతిపక్షమైన వైఎస్‌ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్ నేతృత్వంలో ఆ పార్టీ నేతలు ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించాల్సిన అవసరం ఉంది.



నూతన సంవత్సరం సందర్భంగా అంగళ్ల వద్ద కిటకిటలాడుతున్న జనం



షిరిడి బాబా ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు విశాఖపట్నం ఈస్ట్ పాయింట్ కాలనీలో వేంచేసి ఉన్న ఈస్ట్ షిరిడి సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అనేక రకాల మిఠాయిలను నివేదించి ప్రత్యేక పూజలు చేశారు. అర్ధరాత్రి 12 గంటల నుండి బాబా ని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎంపీ శ్రీభరత్

### ప్రగతి పథంలో ముందడుగు వేస్తున్న విశాఖపట్నం



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విశాఖపట్నం ప్రజలందరికీ ఎంపీ శ్రీభరత్ గారు హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ బాధ్యతాయుతంగా, శాంతియుత వాతావరణంలో బంధుమిత్రుల తో కలిసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవా లని కోరారు. ఈ కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో సుఖసంతో షాలను, ఆయురారోగ్యాలను, విజయాలను అందించాలని ఆకాంక్షించారు. అలాగే, 2025 మిగతా 8లో

## ముచ్చర్లను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



8లో

## నర్సీపట్నం మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా అయ్యన్న పాత్రుడు ప్రమాణ స్వీకారం





8లో

## పెన్షన్లు పంపిణీ చేపట్టిన స్పీకర్ అయ్యన్న, జిల్లా కలెక్టర్



8లో

## నూతన ఏడాదిలో జీవిఎంసిని మరింత అభివృద్ధి చేస్తాం..

### జీవిఎంసీ మేయర్ గొల్ల గాని హరి వెంకట కుమారి



8లో

## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



8లో

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



అనకాపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన చేస్తూ 2025 నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సుఖ శాంతులు కలుగజే యాలని, కుటుంబాలలో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని ఆమె పేర్కొన్నారు. ప్రభు త్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా సహాయం పొందుతున్న వర్గాలు వాటిని వినియోగించుకుని ఆర్థిక అభ్యున్నతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నూతన సంవత్సరం మరో మైలురాయి కావాలని ఆమె అన్నారు.

## రక్షణ దళాల సిబ్బంది శిక్షణకు గీతం సహకారం

### ఎన్‌సిసి, ఆర్ఎస్‌బిలతో అవగాహన ఒప్పందం



8లో

## బీసీలకు సముచితస్థానం కల్పించింది

### టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వెల్లడి



8లో

### తీరు మారట్లేదు..

## మళ్లీ విశాఖ సెంటర్ జైల్లో దొరికిన సెల్ ఫోన్లు

### ఉలిక్కిపడ్డ జైలు పర్యవేక్షణ అధికారులు



8లో



నేటి సంచికతో పాటు వార్త క్యాలెండర్‌ను అందుకోగలరు..

### 91 ఏళ్ల చరిత్రను తిరగరాసిన విశాఖపట్నం పోర్టు మూడో త్రైమాసికానికి

## 60.28 మిలియన్ మెట్రిక్ టన్నుల హ్యాండ్లింగ్ రికార్డ్



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ 202425 ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు త్రైమాసికాల్లో 60 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గోను హ్యాండిల్ చేయటం ద్వారా ద్వారా 91 ఏళ్ల పోర్ట్ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని నమోదు చేసింది. 202324లో మొదటి మూడు త్రిమాసికాలలో చేసిన 59.73 మిలియన్ మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించి నూతన రికార్డ్ ను నెలకొల్పింది. సమిష్టి కృషి, వ్యూహాత్మక ప్రణాళికలు, ఆధునిక లాజిస్టిక్స్, ఆప రేషనల్ వ్యవస్థల సమన్వయంతో ఈ అనూహ్య విజయాన్ని పోర్ట్ సాధిం చింది. పోర్టు సామర్థం, సేవా నాణ్యతతో పాటు డైనమిక్ మార్కెట్ అవసరాల మేరకు పోర్ట్ సామర్థ్యానికి ఇది అద్దం పడుతోంది. పోర్ట్ ఈ ఘనతను సాధిం చడంలో ప్రముఖ పాత్ర పోషించిన అంశాలలో ప్రధానమైనవి మౌలిక సదుపా యాల కల్పన, 100 మెట్రిక్ టన్నుల క్రేన్ అందుబాటులోకి రావడం, వీసిటిపి ఎల్ ద్వారా యంత్రాంగాన్ని మెరుగుపరచడం, వేగవంతమైన కార్గో నిర్వహణ కోసం అత్యాధునిక సాంకేతిక పరికరాలు మిగతా 8లో

## తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు

### నా సహనాన్ని పరీక్షించకండి : రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ ఫైర్

అనకాపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయకుండా ఏం చేస్తున్నారు....తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు...నా సహనాన్ని పరీక్షించకండి.... రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ ఫైర్ అయ్యారు. మంగళవారం తన చాంబర్ లో రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఒకొక్క మండలాన్ని సమీక్ష చేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు పెద్ద ఎత్తున ఫిర్యాదు లు వస్తున్నాయి. వాటిని పరిష్కరించకుండా ఏం చేస్తున్నారు ? ఇలా అయితే ప్రజలకు జవాబుదారీ తనం ఎక్కడ ? అర్జీలు కొండల్లా పేరుకుపోతున్నాయి ? గతంలో జరిగిన భూ సర్వేలో తప్పులు జరిగాయి ? ఎన్నింటిని సరి దిద్దారు ? ఇలా కొనసాగితే ప్రజా పరిష్కార వేదిక పై ప్రజలకు నమ్మకం పోతుంది. గతంలో పని చేసినట్లు ఇపుడు కూడా అలా చేస్తామంటే కుదరదు. నా సహనాన్ని పరీక్షించకండి... అలసత్వాన్ని వదులుకోకుంటే చర్య లు తప్పవని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అనకాపల్లి జిల్లా కీలకం. ప్రభుత్వం దృష్టి ఈ జిల్లా పై ఉంది. జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్ కేంద్రాలు ఉన్నప్పటికీ ఎటువంటి పురోగతి లేదు. ఆర్డీవో లు మండలాలపై దృష్టి సారించాలి. మీ పనితీరు పై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు, ఇప్పటికే పలుమార్లు హెచ్చరించడం జరిగింది. మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతం చేయాలి, నా వరకూ ఫిర్యాదులు రాకుండా చూసుకోండి, వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎపుడూ లేని విధంగా జిల్లా కలెక్టర్ ఈ విధంగా ఫైర్ అవడంతో రెవెన్యూ అధికారులు షాక్ అయ్యారు.

## అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబరాలు



8లో

## పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

### బి.ఆర్.టి.ఎస్. బాధితులకు టీడీఆర్ ఇప్పించే పూచీ నాది : భీమిలి ఎమ్మెల్యే గంటా

8లో



## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎంపీ శ్రీభరత్

7వ పేజీ తరువాయి..

సంవత్సరం విశాఖపట్నం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో నగరంలో పెద్ద ప్రాజెక్టుల ప్రారంభం, సాంకేతికత మరియు మౌలిక వసతుల పెంపు, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు.కొన్ని కారణాల వల్ల ఈసారి నూతన సంవత్సరం రోజున ప్రజలకు మరియు కార్య కర్తలకు వ్యక్తిగతంగా అందుబాటులో ఉండలేనని పేర్కొంటూ, తన శుభాకాంక్షలు అందరికి ముందుగానే తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.వెలుగు నింపే విశాఖపట్నం కోసం కొత్త ఏడాది వేళ సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగుదాం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా అయ్యన్న పాత్రుడు ప్రమాణ స్వీకారం

నర్సీపట్నం, డిసెంబర్ 31,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ ఎక్స్ అఫిషియో సభ్యులుగా శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. మున్సి పల్ ఛైర్మన్‌తో పాటు కొంతమంది వైసిపి సభ్యులు సమావేశానికి హాజరుకాక పోయినా కోరం ఉండటం తో కార్యక్రమం నిర్వహించారు. వైసిపి సభ్యులు కూటమికి మద్దతు ఇచ్చారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆదిలక్ష్మి, వైసిపి వైస్ ఛైర్మన్ గొలుసు నరసింహ మూర్తి సమావేశానికి హాజరయ్యారు. సభ ప్రారంభంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించి, సభ్యులు కాసేపు మౌనం పాటించారు. మున్సిపాలిటీలో కూటమి మెజార్టీ పెరిగిందని స్పీకర్ పేర్కొన్నారు. తాను ఎంపీగా పనిచేసే సమయంలో మన్మోహన్ సింగ్ ఫైనాన్స్ మినిస్టర్ గా ఉన్న సందర్భాలను అయ్యన్నపాత్రుడు గుర్తు చేసుకున్నారు. మీటింగ్ నిర్వహణకు నోటీసు ఇచ్చిన తరువాత, రద్దు చేయడానికి తగిన కారణం ఉండాలని,కోరం ఉంటే ఛైర్మన్ లేకపోయినా మీటింగ్ నిర్వహించవచ్చు. బడ్జెట్ ప్రకారం నిధులు వ్యయం చేయాలి. ఇష్టారాజ్యంగా రద్దు చేయడం మంచి పద్ధతి కాదని స్పష్టం చేశారు. దీనిపై ప్రభుత్వానికి రిపోర్టు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌కి అయ్యన్నపాత్రుడు ఆదేశాలు ఇచ్చారు. మున్సిపాలిటీకి ఇప్పటివరకు రూ. 14 కోట్ల 11లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్ని వార్డులకు నిధులు పార్టీలకు అతీతంగా కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ. 10 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో పనులు పూర్తి చేయాలని సూచించారు. 11లక్షలతో సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరిలో మరో రూ.5 కోట్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీలకు ప్రజలు ఇచ్చిన మెజార్టీకి కృతజ్ఞతగా అన్ని వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పీకర్ అన్నారు.

## 91 ఏళ్ల చరిత్రను తిరగరాసిన విశాఖపట్నం పోర్టు మూడో త్రైమాసికానికి..

7వ పేజీ తరువాయి..

వినియోగించడం ద్వారా సాధ్యమైంది. వీటితోపాటు రియల్‌టైమ్ కార్గో మానిటరింగ్ కోసం డ్యాష్‌బోర్డ్ అనలిటిక్స్, కార్యాచరణ సమర్థత కోసం సమన్వయ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసాయి. పోర్ట్ ఈ ఘనతను సాధించడంలో కృషిచేసిన సిబ్బందిని, వ్యాపార భాగస్వాములను ఛైర్ పర్సన్ డా.ఎం.అంగ ముత్తు అభినందించారు. విశాఖపట్నం పోర్ట్ ఈ చారిత్రాత్మక విజయం వభారత దేశ వాణిజ్యాభివృద్ధిలో ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తుందని అన్నారు. స్థిరమైన ఆధునికీకరణ పోర్ట్ ఆధారిత అభివృద్ధికి విశాఖపట్నం పోర్ట్ చూపుతున్న చొరవకు ఈ విజయం నిదర్శనమని ఛైర్పర్సన్ అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు విశాఖపట్నం పోర్టు యాంత్రీకరణ బహుముఖ మౌలిక వసతుల కల్పన ద్వారా వివిధ మార్గాలను అనుసంధానం చేసే పనులకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. ఇందుకోసం 10 లేన్ల రహదారుల విస్తరణ, అంతర్గత ఫ్లైఓవర్ల నిర్మాణం, ప్రస్తుత టర్మినల్స్ ఆధునీకరణ. వంటి పనులను కోర్టు శీఘ్రగతిన చేపడుతుందని అంగముత్తు తెలియజేశారు.

## పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం

సింహాచలం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందని, వచ్చే ఎన్నికల్లో దీని ప్రస్తావన ఇక ఉండదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. అడవి వరం ఎస్సీ కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి ఎన్నికల్లోనూ పంచ గ్రామాల భూ సమస్య ఒక నెరవేరని హామీగా మిగిలిపోతోందన్నారు. ఈ అంశంపై ఇప్పటికే అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పలు దఫాలు అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశమయ్యారని, త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. బి.ఆర్.టి.ఎస్.రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన వారికి టిడీఆర్ ఇప్పించే పూచీ తనదని హామీ ఇచ్చారు. తణుకు టీడీఆర్ స్కాం పేరు చెప్పి సింహాచలం టీడీఆర్ లను ఆపడం సరి కాదన్నారు. గతంలో భీమిలిలో 16 వేల పార్టీ సభ్యత్వాలు చేయగా ఇప్పటివరకూ 82 వేలు చేశామని, గడువులోగా లక్ష సభ్యత్వాల మార్కును అధిగమిస్తామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం 13 లక్షల కోట్ల అప్పులు మిగిల్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక పక్క ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూనే మరోవైపు ఒకటవ తేదీన పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని వివరించారు. 65 లక్షల మంది పెన్షనర్లకు 25 రకాల పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పెన్షన్ల పంపిణీలో వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, వార్డు అధ్యక్షుడు పి.శ్రీనివాస్, పార్టీ నాయకులు గుసిడి శంకర్రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం

ఆనందపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

అభివృద్ధి కోసం ఒక తాటి పైకి వచ్చిన ముచ్చర్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. నూరు శాతం టీడీపీ సభ్యత్వాలు సాధించిన ముచ్చర్ల గ్రామ ప్రజలను ఆయన అభినందిస్తూ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆనందపురం మండలంలోని గిడిజాల, ముచ్చర్లలో మంగళవారం పెన్షన్ల పంపిణీ చేశారు. ముచ్చర్ల స్కూల్ ప్రాంగణంలో గల సభలో మాట్లాడుతూ ముచ్చర్ల మంచి నీటి సమస్య తీరుస్తామని, రూ.50 లక్షలతో మంచి నీటి సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. బస్ సదుపాయం అందుబాటులోకి తీసుకు వస్తామని, కళ్యాణ మండపాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ క్రమం తప్పకుండా ఒకటవ తేదీన పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. విశాఖకు 2 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ జానకి, ఫుట్‌మనేని సుభాష్ చంద్రబోస్, పార్టీ నాయకులు శివ, బి.ఆర్.బి.నాయుడు, గండ్రెడ్డి సోంబాబు, తాతారావు అప్పారావు, అప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ దళాల సిబ్బంది శిక్షణకు గీతం సహకారం

విశాఖపట్నం,డిసెంబర్ 31, ప్రభాతవార్త

దేశ రక్షణ దళాలలో ప్రస్తుతం పనిచేస్తున్న, అలాగే పదవీ విరమణ పొందిన సిబ్బందికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మేనేజ్మెంట్ కోర్సులలో ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఎన్‌సిసి డైరెక్టరేట్ (ఆంధ్ర, తెలంగాణ), పశ్చిమ బెంగాల్ కు చెందిన రాజ్య సైనిక్ బోర్డు (ఆర్ఎస్‌బి)లు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా పణి పప్పు సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కల్నల్ సమీర్ శర్మ, పశ్చిమబెంగాల్ కు చెందిన రాజ్య సైనిక్ బోర్డు (ఆర్ఎస్‌బి) కార్యదర్శి కల్నల్ పార్థ ప్రతిమ్ బారిక్ మంగళవారం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో యుజిసి, ఎఐసిటిఇ అనుమతులతో వివిధ మేనేజ్మెంట్ కోర్సులలో తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశ్రమ అవసరాలను అనుగుణంగా మానవ వనరులను శిక్షణ ఇవ్వడానికి ఏటా సిలబస్ లో కొత్త అంశాలను చేర్చుతున్నామని వెల్లడించారు. ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కల్నల్ సమీర్ శర్మ మాట్లాడుతూ రక్షణ దళాలలో పనిచేస్తున్న వారు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సులో పదవి విరమణ చేస్తారని తరువాత వివిధ రకాల ఉద్యోగాలకు ప్రయత్నిస్తుంటారని తెలిపారు. వారికి సరైన కోర్సుల ద్వారా నైపుణ్య శిక్షణ అందితే ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని అన్నారు. ఈ కారణంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సహకారాన్ని కోరుతున్నామని తెలిపారు. పశ్చిమబెంగాల్ కు చెందిన రాజ్య సైనిక్ బోర్డు (ఆర్ఎస్‌బి) కార్యదర్శి కల్నల్ పార్థ ప్రతిమ్ బారిక్ మాట్లాడుతూ రక్షణ దళాలలోని వివిధ విభాగాలలో పనిచేసిన వారికి ఆర్థిక అంశాలపైన, అకౌంటింగ్, హెచ్ఆర్ఎమ్, హస్పిటల్ మేనేజ్మెంట్ అంశాలపై అవగాహన ఉంటుందని ఈ కారణంగా సంబంధిత ఎంబీఏ మరియు బిబిఏ కోర్సులలో గీతం ద్వారా శిక్షణ ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాపణి పప్పు మాట్లాడుతూ రక్షణ దళాల సిబ్బందికి, విశ్రాంత ఉద్యోగులకు శిక్షణ అవసరానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని దీనికోసం అంతర్గత కమిటిని నియమించనున్నామని వెల్లడించారు. గీతం అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రాధిక, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజాప్రభు, గీతం మానవ వనరుల విభాగం అధిపతి (డిఎస్ఎమ్) జి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## తీరు మారట్లేదు..

ఆరిలోవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విశాఖ సెంట్రల్ జైల్లో రోజుకు ఒక్కొక్క వివాదాలు బయటకు వస్తూనే ఉన్నాయి. గత నెలలో జరిగిన క్వారీజ్ బాక్స్ లో గంజాయి రవాణా నుండి నేటి వరకు బయటపడ్డ వివాదాలు లెక్కకు అందలేవనే చెప్పవచ్చు. పర్యవేక్షణ అధికారులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేసి చర్యలు తీసుకున్నప్పటికీ జైల్లో మాత్రం తీరు మారట్లేదు. సినిమా రేంజ్ లో ఒక్కొక్క ట్విస్టులు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జైలు సూపరిండెంట్ మహేష్ బాబు తో పాటు డిప్యూటీ సూపరిటెండ్ ప్రవీణ్ కలిసి పెన్నా బ్లాక్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెన్నా బ్లాక్ ఆవరణలో లోతైన గొయ్యి ఉన్నట్టు గుర్తించారు. అయితే ఆ గొయ్యి కనిపించకుండా పూలకుండీని అడ్డం పెట్టినట్టు తెలుసుకున్న జైల్ సూపరింటెండెంట్ అనుమానం కలిగి ఆ గొయ్యిని తవ్వించగా అసలు విషయం బయటపడింది. నాలుగు అడుగుల లోతులో రియల్ మీ స్మార్ట్ ఫోన్, లావా కీప్యాడ్, పవర్ బ్యాంక్, ఒక్క బ్యాటరీ బయటపడడంతో జైలు శాఖ అధికారులు ఉలిక్కిపడ్డారు. దీంతో జైలు సూపరిటెండ్... జైలు శాఖ డీఐజీ రవి కిరణ్, ఐజి జంధ్యాల శ్రీనివాసులకు సమాచారం అందజేసి స్థానిక ఆరిలోవ పోలీసులకు అందజేసి ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసినట్లు పర్యవేక్షణ అధికారి తెలిపారు. భద్రతకు నిలయంగా ఉండవలసిన విశాఖ కేంద్ర కారాగారంలోకి క్వారీజ్ బాక్సుల్లో గంజాయి, సెల్ ఫోన్లు వంటివి ఖైదీలకు ఇంత కట్టుదిట్టమైన నిఘాలో కూడా అందడం దురదృష్టకరమని చెప్పవచ్చు.

## నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉన్న రాష్ట్ర హోంమంత్రి అనిత

నక్కపల్లి, డిసెంబర్ 31,ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంతాపదినాలు ఉన్న నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉన్నామని, ఎటువంటి వేడుకలు జరుపుకోవడం లేదని ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు సంబంధించి పాయకరావుపేట నియోజకవర్గం లో ప్రజలకు, అధికారులకు, కార్యకర్తలకు ప్రకటనలో అందుబాటులో ఉండడం లేదని నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం లేదని పేర్కొన్నారు. ఇదే కాకుండా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్ కూడా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని, ఏ ఒక్కరు తన కలవడానికి రావద్దని, వేడుకలు జరుపుకోవడం లేదని ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళిక

అనకాపల్లి, డిశంబరు 31, ప్రభాతవార్త:

జిల్లాలో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి, ప్రచారానికి ప్రణాళికలు తయారుచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తంతడి, సీతంపాలెం బీచ్ లలో అభివృద్ధికి భూమి అందుబాటులో గలదని, అక్కడ పర్యాటక అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుసాయాలు కల్పనకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని తెలిపారు. సోలారు లైటింగు, వాచ్ టవరు ఏర్పాటుకు పోలీసుశాఖ ప్రతిపాదనలు చేసిందని, టూరిజం శాఖ నుండి స్టాల్స్, టాయిలెట్స్, రోడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని తెలిపారు. కొండకర్ల ఆవను ఎకో టూరిజం గా అభివృద్ధి చేయుటకు, ఫెడల్ బోటు, ఫ్లోటింగు రెస్టారెంట్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వాలాబు వాటర్ ఫాల్స్ వంటి ప్రదేశాలను గుర్తించి అభివృద్ధిచేయుటకు ప్రణాళికలు తయారుచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని, జిల్లాలో పర్యాటక ప్రదేశాలపై విస్తృత ప్రచార కల్పించాలన్నారు. బొజ్జన్నకొండ వద్ద ఫుడ్ కోర్టు, కొండకర్ల ఆవ వద్ద ఫెడల్ బోట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బుద్ధుని స్తూపాలు గల ప్రదేశాలను చరిత్ర ఆధారంగా అనుసంధానం చేస్తూ ప్రత్యేక ప్యాకేజీ రూపొందించాలని తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం బీచ్ లలో విపరీతమైన రద్దీ ఉంటుందని, తంతడి, సీతంపాలెం బీచ్ లను అభివృద్ధి చేయడం ద్వారా విశాఖపట్నం వచ్చే టూరిస్టులను ఆకర్షించవచ్చునని తెలిపారు. జిల్లాలో అనేక దేవాలయాలు ఉన్నాయని, వాటికి ప్రచారం కల్పించడం ద్వారా టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అభివృద్ధి అధికారి కె.మనోరమ, అడిషనల్ ఎస్.పి. ఎం. దేవప్రసాద్, ట్రావెల్ అండ్ టూర్ ఆపరేషన్స్ ప్రెసిడెంటు కె. విజయమోహన్, హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంటు ఎం.వి.ప్రవీణ్ కార్తీక్, కళ్యాణి అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ ఐ.శ్రీనివాస్, ఆర్కియాలజీ డిపార్టుమెంటు కన్సర్వేటర్ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు

## గంటాకు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

విశాఖపట్నం, డిశంబరు 31, ప్రభాతవార్త:



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మంగళవారం పలువురు టీడీపీ, జనసేన నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్, గృహ నిర్మాణ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు, అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యన్నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పి.వి. నరసింహం, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, బల్ల శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బోండా జగన్, జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల కోసమే వైసిపి పోరాటం : మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

అధికారంలోకి వచ్చి న కూటమి ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని వీటిని అన్నింటిని పై ప్రజల పక్షాన నిలబడి తమ పోరాటం సాయగించి ప్రజలకు మరింత చేరువవుతామని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మద్దిలపాలెంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంలో రాజకీయ పరిణామాలు అనూహ్యంగా చోటుచేసుకున్నాయని కొత్త ప్రభుత్వం ప్రజలకు దారుణంగా మోసం చేసిందని ఆయన ఆరోపించారు వాస్తవానికి వైసీపీకి చేదు అనుభవాలు వచ్చినప్పటికీ ప్రజల కోసం వైసీపీ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు ఎన్నో ఏర్పాటు చేశామని వైసిపి అయామ్ లో రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటి స్థానంలో ఉందని ఆయన తెలిపారు.

## రోడ్డు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలు చేసిన ధర్నాతో దద్దరిల్లిన రెడ్డిపల్లి

### పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలలో పెల్లుబికిన ఆగ్రావేశాలు -ధర్నాతో రోడ్డు వేస్తామని హామీ ఇచ్చిన అధికారులు.



పద్మనాభం, డిసెంబరు 31,ప్రభాతవార్త:

మండలంలో రెడ్డిపల్లి గ్రామం గుండా ఉన్న విజయనగరం,సింహాచలం రోడ్డును అభివృద్ధి చేయాలని, మంచినీటిని ఇప్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా గ్రామ రామాలయం వద్ద రోడ్డుపై చేసిన ధర్నాతో రెడ్డిపల్లి గ్రామం దద్దరిల్లింది. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా గ్రామ ప్రజలు చేసిన ధర్నాపై పలువురు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల నుండి భీమిలి నియోజకవర్గ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలలో ఒక్కసారిగా ఆగ్రావేశాలు పెల్లుబికాయి. దీంతో ప్రజలు నినాదాలతో గ్రామం హోరెత్తింది. దీంతో రెండు వైపుల సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ట్రాఫిక్ నిలిచి పోయింది. దీంతో ప్రయాణికులు,విద్యార్థులు ఉదయం 8 నుండి పదకొండు గంటల వరకు ఇబ్బందులు పడ్డారు. అయితే ఈ గ్రామం ప్రారంభం నుండి చివరి వరకు ఉన్న రోడ్డులో చెరువులు తలపించిన గోతులు పడి అధ్వాన్నంగా భయంకరంగా మారింది. దీంతో ప్రయాణికులే కాకుండా గ్రామ ప్రజలు కూడా నానా అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన చెందారు. వర్షం వస్తే గోతులు,లేకుంటే దూళి రేగుతుంది.దీంతో తాము రోగాల బారిన పడినట్లు వాపోయారు.అలాగే ఈ రోడ్డు వెడల్పుచేసిన సమయంలో రోడ్డుకింద ఉన్న మంచినీటి పైపులు దెబ్బతిన్నాయి. దీంతో మూడు సంవత్సరాల నుండి గ్రామంలో తాగునీరు కరవైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రోడ్డు అభివృద్ధి, తాగునీటి గురించి గ్రామ ఇరుపార్టీల నాయకులు పట్టించుకోలేదని ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ విషయం తెలిసిన ఆర్ అండ్ బి.శాఖ డి.ఈ.ఈ.గంగరాజు ధర్నా వద్దకు చేరుకున్నార.

## 97వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

పెందుర్తి డిసెంబర్ 31 ప్రభాతవార్త

పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 97 వార్డ్ చిన్నముసిడివాడ పాత పంచాయతీ ఆఫీస్ వద్ద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇకపై స్పౌజ్ క్యాటగిరి లో భర్త చనిపోయిన మరుసటి నెల నుండి పెన్షన్ తీసుకునే వెసులుబాటు ఉంటుందని తెలియజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు, ఈ కార్యక్రమంలో వీరితోపాటు స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శ్రీ వసంత శంకర్రావు, భారతీయ జనతా పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ శ్రీ గొర్ల రాము నాయుడు , వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్ ,జగన్ మోహన్,గొర్ల అప్పారావు,ప్ప.ఛ. నాయుడు, ముమ్మనా గురువుల, డిబిఎల్ నాయుడు, కేశవ, దారపు వెంకటరమణ మొదలగు స్థానిక ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీసీలకు సముచితస్థానం కల్పించింది

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

బిసిల ఉన్నతికి పాటు పాటుపడుతున్నది తెలుగుదేశం పార్టీ మాత్రమే అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక బిసిగా తనను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించి బీసీలపై చంద్రబాబు నాయుడు తనకున్న మమకారాన్ని చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు కూడా బీసీకి చెందిన వారే కావడం గమనార్హం అని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా బిసి కులానికి చెందిన విజయనందును నియమించారని,కేంద్ర మంత్రి రామోహనాయుడు కూడా బీసీ కావటం గొప్ప విషయమని పల్లా వివరించారు. ఇక కాబినెట్లో ఏభై శాతం బిసి లు మంత్రులు ఉన్నారని ఆయన తెలియజేశారు.. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలలో మెజార్టీ బీసీలదేనని ఆయన చెప్పారు జిల్లా ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన వారిలో ఎక్కువ మంది బీసీలు అని ఇది కూటమి పార్టీలు బీసీల పట్ల చూపుతున్న ఆదరణకు నిదర్శమని శ్రీనివాసరావు అన్నారు. బీసీలకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్న కూటమి పార్టీలపై వైసిపి అర్థరహితమైన వ్యాఖ్యలు చేయటం శోచనీయమని, ఇప్పటికీ వైసిపి రీజినల్ కోర్డినేటర్స్ విజయసాయిరెడ్డి,పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి సజ్జల రామకృష్ణరెడ్డి డైరెక్షన్లోనే వైసిపి నడుస్తోందని ఆయన విమర్శించారు. వైసిపి పాలనలో బిసి నాయకులను అనగదొక్కే ప్రయత్నమే చేశారు తప్ప వారి అభ్యున్నతికి పాటుపడలేదని పల్లా వ్యాఖ్యానించారు. బీసీ నాయకులకు నమ్మకం ఇవ్వలేదు. రాష్ట్రంలో అధిక శాతం బిసిల అసైన్ భూములను వైసిపి నాయకులు ఆక్రమించుకుంటే, కూటమి ప్రభుత్వం బీసీ లకు రక్షణ చటం తీసుకు వచ్చిందని ఆయన చెప్పారు. రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఒక సువర్ణ అక్షరాలతో లిఖించేలా భారీ మెజారిటీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలు మన విశాఖ జిల్లా నుంచి నమోదు కావడం ఒక గొప్ప విషయం. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ గాజువాక, భీమిలి.. పెందుర్తి నియోజకవర్గాలు విశాఖ జిల్లాలోనే ఉండడం..కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 4000 రూపాయలు పెన్షన్ చేశారని ఒకటో తారీకు సెలవు అయితే 31 వ తారీకు పెన్షన్ ఇస్తున్నారని గండి బాబ్జి అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమర శెట్టి శ్రీనివాసరావు లీగల్ సెల్ నాయకులు పతివాడ గిరిధర్ టిడిపి నాయకులు రాజమండ్రి నారాయణ పొడుగు కుమార్ ఆరేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏడాదిలో జీవిఎంసిని మరింత అభివృద్ధి చేస్తాం..

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

నగర ప్రజలకు అవసరమాకు మౌలిక సదుపాయాలు కల్పించడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా మెరుగైన సేవలు అందించగలుగుతున్నామని జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి తెలిపారు. మంగళవారం జీవీఎంసీలో కమిషనర్ సంపత్ కుమార్ , డిప్యూటీ మేయర్ ల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆమె నగరవాసులందరికీ నూతన శుభాకాంక్షలు తెలుపుతూ 2024లో ప్రగతిని లక్ష్యాలను సాధించామని తెలిపారు. 2025లో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకొని లక్ష్యసాధనకు సమిష్టిగా కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో 813 పనులు చేపట్టగా 197 పనులు పూర్తి చెయ్యగలగేయమని తెలిపారు. అమృత్ 2.0 లో భాగంగా మంచినీటి సరఫరా అభివృద్ధి కొరకు 27 ప్రాజెక్టులు చేపట్టగా 26 ప్రాజెక్టులు మంజూరు కాగా నాలుగు ప్రాజెక్టులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజా ఆరోగ్య విభాగం లో భాగంగా సర్వేక్షన్ 2 0 23 కుగాను 2024 ఏడాదిలో జాతీయస్థాయిలో నాలుగో పరిశుభ్రత నగర ఖ్యాతిని వరుసగా మూడో సంవత్సరం దక్కిందని తెలిపారు. 5 స్టార్ గార్బేజ్ ఫ్రీ సిటీ రేటింగును విశాఖ నగరం సొంతం చేస్తుందని ఆమె తెలియజేశారు. స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో జీవీఎంసీ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. నగర వార్డులో అభివృద్ధి కొరకు 98 వార్డుల నందు మెరుగైన పారిశుధ్య నిర్వహణ స్థాయిని పెంపొందించమన్నారు. పారిశుధ్య కార్మికులకు వారి రక్షణ భద్రాచలం వ్యక్తిగత రక్షణ పరికరాల ఉపయోగం నిర్వహణపై సమిష్ఠ మార్గదర్శకత్వంతో కూడిన హ్యాండ్ బుక్కురు అందించమన్నారు. 2024 ఏడాదిలో నగరంలో విచ్చలవిడిగా ఉన్న ఇప్పటికి 876 పశువులను పట్టుకొని బంధించి వాటికి జరిమానా కూడా విధించమన్నారు. మలేరియా డెంగు చికెన్ గున్యా తదితర సీజన్ల వ్యాధులు నరికట్టేందుకు జీవీఎంసీ అన్ని ప్రాంతాల్లో దోమలను వృద్ధి చెందకుండా ప్రజలు ప్రతివారం డ్రై డే పాటించాలని సూచించినట్లు తెలిపారు. 2009 ఎకరాల్లో నీరు ఉండు 64 ప్రాంతాలు అనేక చెరువులు కొనలు ఇండ్ల మధ్యలో గల పొదల్లో ప్రవేశమునకు వీలులేని ప్రాంతాల్లో యాంటీ లార్వా ఆపరేషన్ ద్వారా దోమలను వృద్ధి చెందకుండా అరికట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 క్యాటగిరి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను 1, 44680 మందికి పేదలకు పింఛన్దారులకు ప్రతినెల చెల్లిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఆన్లైన్ బిల్డింగ్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా 2024 25 ఏడాదికను 3385 బిల్డింగ్ అప్లికేషన్ మంజూరు చేయగా 110.25 కోట్లు, లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం ద్వారా 2738 అప్లికేషన్లు 2686 పరీక్షలు పరిష్కరించగా 65.71 కోట్లు జీవీఎంసీఏ ఆదాయం చేరుకుందని ఆమె వివరించారు. జీవీఎంసీ ఎస్ ఆర్ యు ద్వారా నగరంలో పర్యావరణ క్లైమేట్ విపత్తు నిర్వహణ మానవ వనరుల అభివృద్ధి ప్రాజెక్టు తదితర కార్యక్రమాలను చేపట్టడం నగరంలో 50 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి పరచడం కమ్యూనిటీ కార్డులను విద్యుత్ తోటలు పెంచడం ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని చెప్పారు. 2024లో జీవీఎంసీ కి అనేక అవార్డులు కూడా వచ్చాయని ఆమె వివరించారు.

## కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి కోటి ఆశలతో స్వాగతం పలుకుతూ మంగళవారం రాత్రి నగరంలో జనం సంబరాలు చేసుకున్నారు. నూతన సంవత్సర సందర్భంగా నగరంలోని అన్ని మార్కెట్లు కిటకిటలాడాయి. ముఖ్యంగా స్వీట్స్, కేకులు, పూల బొకేలు విక్రయించే దుకాణాలకు జనం పెద్ద సంఖ్యలో వెళ్లారు. దీంతో వీటి ధరలు గణనీయంగా పెరిగిపోయాయి. గతంలో 200 నుంచి 250 కు లభించే చిన్న సైజు బొకేలు రూ.400 వరకు పలికింది. పెద్ద బొకేలు ఎనిమిది వందల నుంచి వెయ్యి రూపాయల వరకు విక్రయిస్తున్నారు. అలాగే రకరకాల స్వీట్స్ ను తయారుచేసి విక్రయానికి ఉంచారు. వీటి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేకుల ధరలు కూడా పెంచారు. కిలో కేక్ ధర 200 రూపాయలకు పైగా పెరిగింది. అలాగే ఇళ్ల ముందు రంగవల్లులు వేసేందుకు విభిన్న రంగులతో కుంకుమలను కూడా మార్కెట్లో పెద్ద ఎత్తున విక్రయించారు. కాగా నూతన సంవత్సర వేడుకలను భారీగా నిర్వహించేందుకు హోటల్స్, పబ్బులలో భారీ ఏర్పాట్లు చేశారు. కొన్ని పబ్బులలో ఎంట్రీకి ప్రత్యేక పాసులు కూడా జారీ చేశారు. అలాగే నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశాలలో నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము ఒంటిగంట వరకు సంబరాలు కొనసాగాయి. కాగా నూతన సంవత్సరం రోజున దైవ దర్శనానికి పెద్ద ఎత్తున జనం ఆలయాలకు వెళ్తుంటారు. దీనిని పురస్కరించుకొని ఆలయాలను ప్రత్యేక పూలతో అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా నగరంలో నూతన సంవత్సర వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. నగరంలోని ప్రధాన ప్రాంతాలలో ముఖ్య కూడళ్లలో జనానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు.

## అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబరాలు

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:

విశాఖ నగరంలో 2025 నూతన సంవత్సర వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద వయోభేదం లేకుండా అందరూ రోడ్ల మీదకు వచ్చి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యంగా బీచ్ రోడ్లో ఈ వేడుకలు అంబరాన్ని తాకాయి. చాలాచోట్ల కేకులు కట్ చేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభం చేకూరాలని ఒకరికొకరు ఆకాంక్షించారు. కాగా ఈ వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నగర పోలీస్ కమిషనర్ నేరుగా పలుచోట్ల కాలినడకన తిరుగుతూ శాంతిభద్రతలను పర్యవేక్షించారు.


## వార్త CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, TALARI VENKATA RATNAM W/O TALARI APPA RAO, previously called THALARI VENKATA RATNAM R/O 49-50-6, SANTHIPURAM, VIZAG now changed my name from THALARI VENKATA RATNAM to TALARI VENKATA RATNAM Henceforth I will be called as TALARI VENKATA RATNAM for all purposes. (Ro.No.36745)

★ I, TALARI APPA RAO S/O TALARI JAGANADHAM, previously called THALARI APPA RAO R/O 49-50-6, SANTHIPURAM, VIZAG now changed my name from THALARI APPA RAO to TALARI APPA RAO Henceforth I will be called as TALARI APPA RAO for all purposes. (Ro.No.36747)

★ I, CHEVVETI PARVATHI W/O BIKKINA SURESH previously called BIKKINA PARVATHI R/O 2-76/1, AGRAHARAM 3RD STREET, KASIMKOTA, ANAKAPALLI, now changed my name from BIKKINA PARVATHI to CHEVVETI PARVATHI Henceforth I will be called as CHEVVETI PARVATHI for all purposes. (Ro.No.36773)

★ I, NARAHARISETTY NAGENDRA S/O NARAHARISETTY BABU RAO previously called NARAHARISHETTI NAGENDRA R/O 17-2-19, MATAM CENTER, SAMALKOT, KAKINADA, now changed my name from NARAHARISHETTI NAGENDRA to NARAHARISETTY NAGENDRA Henceforth I will be called as NARAHARISETTY NAGENDRA for all purposes. (Ro.No.36754)

★ I, SIROHIWALA TASNEEM TAHER W/O SIROHIWALA TAHER previously called SIROHIWALA TASNEEM R/O PNO. 5152, FNO. 503, MUBARAK COLONY, YENDADA,VIZAG now changed my name from SIROHIWALA TASNEEM to SIROHIWALA TASNEEM TAHER Henceforth I will be called as SIROHIWALA TASNEEM TAHER for all purposes. (Ro.No.36758)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

### ఫారం నెం. URC - 2

చాప్టర్ XXI నందలి పార్ట్- 1 పరిధిలో రిజిస్ట్రేషన్ గురించిన ప్రకటన

(2013 కంపెనీల చట్టం సెక్షన్ 374(b) ననుసరించి మరియు 2014 కంపెనీల నియమావళి యొక్క (అధీకృతమైన నమోదుకు) నియమం 4 (1 ) ననుసరించి)

1). వైటల్ ఇన్‌ఫ్రా పార్టనర్ షిప్ ఫరమ్ వారు షేర్ల ద్వారా "కంపెనీ లిమిటెడ్ " గా 2013 కంపెనీల చట్టం చాప్టర్ XXI యొక్క పార్ట్- 1 క్రింద నమోదు పొందుట కొరకు 2013 కంపెనీల చట్టం 366వ విభాగం ఉప విభాగం (2) ననుసరించి రిజిస్ట్రార్, సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ (CRC), ప్లాట్ నెం. ప్లాట్ నెం.6, 7 & 8, సెక్టార్-5, IMT మానేసర్, గురుగావ్ జిల్లా, (హర్యానా), మానేసర్, హర్యానా, పిన్ కోడ్ -122 050 వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించినట్లు ఈ ప్రకటన మూలముగా తెలియపరచటమైనది.

2). కంపెనీ యొక్క ప్రధాన కార్యకలాపములు క్రింద సూచించటమైనది.

ఎ). ఎలక్ట్రికల్ స్విచ్ గేర్ మరియు ఆటోమేషన్ ఉత్పత్తులు తయారుచేయుట/ వ్యాపారం/దిగుమతి ఎగుమతి కార్యకలాపాలు నిర్వర్తించుట

బి). ఎలక్ట్రికల్, మెకానికల్ మరియు సివిల్ ఇంజనీరింగ్ పనులను నిర్వహించట మరియు అమలు చేయుట

3). కంపెనీ ప్రతిపాదించిన ముసాయిదా మెమొరాండం కాపీని మరియు సంబంధిత అంశాలను కంపెనీ కార్యాలయం, ప్లాట్ నెం. 84, 1-65-26, సెక్టార్-2, MVP కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 530 017 వద్ద తనిఖీ చేసుకోవచ్చును.

4). కంపెనీ ప్రతిపాదించిన ఈ దరఖాస్తు పట్ల ఏ వ్యక్తికైనా అభ్యంతరమున్నచో, అట్టి అభ్యంతరములను లిఖితపూర్వకంగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజర్వేషన్ సెంటర్ (CRC), ప్లాట్ నెం.6,7& 8, సెక్టార్-5, IMT మానేసర్, గురుగావ్ జిల్లా, (హర్యానా), మానేసర్, హర్యానా, పిన్ కోడ్ -122 050 వారికి ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్క దినములులోగా తెలియచేయాలి మరియు సదరు కాపీని సంస్థకు అనగా ప్రతిపాదించిన కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయమునకు పంపాలి.

తేదీ : తేదీ: 01 జనవరి 2025
స్థలం: విశాఖపట్నం

వైటల్ ఇన్‌ఫ్రా తరపున దరఖాస్తుదారు పేర్లు
1.సత్య వర ప్రసాద్ కనకమేడల(మేనేజింగ్ పార్టనర్)
2. కిరణ్మయి కనకమేడల (పార్టనర్)

## జగన్మోహిని అవతారంలో శ్రీ వెంకటేశ్వరుని ధృవ మూర్తి

అనకాపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఎక్కడా కానరాని ఒక ప్రత్యేకత అనకాపల్లి గాంధీనగరం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కనిపిస్తుంది. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాల్లో ఈ నెల రోజులు స్వామివారు భక్తులకు దశావతారాలలో దర్శనమిస్తారు. అందులో భాగంగా గాంధీ నగరం అంజయ్య కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి ధ్రువ మూర్తికే జగన్మోహిని అవతారంలో మంగళవారం దేవస్థాన ప్రధాన అర్చకులు రేజేటి గోపలాచార్యులు (చక్రవర్తి) అలంకరించారు. ఆయన మాట్లాడుతూ స్వామివారు అవతారాలలో అందరికీ తెలిసినవి పది అవతారాలు. కానీ ఆ నారాయణుని అవతారాలు 21 అన్నారు. అందులో అందరికీ తెలిసినవి ఈ పది అన్నారు. అవతారాలలో దేవ, దానవులు మందర పర్వతం చిలికినప్పుడు వచ్చిన అమృతాన్ని దానవులకు అందకుండా దేవతలకు నారాయణుడు జగన్మోహిని అవతారంలో పంచడం వలన ఈ జగన్మోహిని అవతారం విశిష్టత అన్నారు. అయితే ధనుర్మాసంలో తిరుమల లో మలయప్ప స్వామికి (ఉత్సవమూర్తి) కి ఈ అలంకారం చేస్తారని తెలిపారు. మన వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్రంలోనే ప్రత్యేకత కలిగే విధంగా ధ్రువ మూర్తికే ఈ అవతారాన్ని అలంకరించామని తెలిపారు. స్వామివారికి గోదాదేవి తరపున అక్కడ సారె అందజేస్తారని అన్నారు. ఇక్కడ మహిళలు ఈ మూడు రోజులు స్వామి అమ్మవారి అవతారం ఉండటం వలన పసుపు కుంకుమలు చీరసారెలతో అమ్మవారిని పూజిస్తారని అన్నారు. ఈ మహదవకాసం కేవలం ఈ మూడు రోజులు మాత్రమే ఉంటుందన్నారు. మహిళలు భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామి కృపా కటాక్ష వీక్షణాలు పొందగలరని తెలిపారు. ఈ మూడు రోజులు దేవస్థానంలో వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న బుద్ధ

అనకాపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



84వ డివిజన్ లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సక్రమంగా అమలు చేయాలని, పెన్షనర్లకి ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇతర ప్రాంతాల్లో వెళ్లడం వల్ల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు నెలల లోపు పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించారని, పెన్షన్ లబ్ధిదారు చనిపోతే తన భార్యకు వెంటనే పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. జగన్ రెడ్డి మాయ మాటలు, అబద్ధప్రచారాలకు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఈ ఆరు మాసాల కాలంలో జగన్ రెడ్డి అవినీతి కుంభకోణాలు వెలుగులోకి రావడంతో వైసీపీ తెరమరుగు అవుతుందని ఆ పార్టీకి ఆంధ్రప్రదేశ్లో భవిష్యత్తు లేదని అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, అయిత అప్పలనారాయణ, నక్కిన నర్సింగరావు, వానపల్లి త్రినాధ, ఆండ్రా బాబురావు, ఆవుపాటి గణేష్, దాసరి అప్పారావు, వీఆర్వో అల్లం గణేష్ మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గంజాయిపై అట్టా అట్టా వివరాలు వద్దు..

ఎలమంచిలి డిసెంబర్ 31 ప్రభాతవార్త:



పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు మున్సిపల్ చైర్ పర్సన్ రామకుమారి అధ్యక్షతన ఈ సమావేశ నిర్వహించారు ఈ సమావేశానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. సందర్భంగా పలువురు కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో గంజాయి వాడటం విపరీతంగా పెరిగిందని పలానా ఏరియాలో గంజాయిని ఎక్కువగా సేవిస్తున్నారంటూ సమావేశం దృష్టికి తీసుకురాగా. దీనిపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పట్టణ ఎస్సై రూరల్ ఎస్సై ను పూర్తి వివరాలు సేకరించవలసిందిగా ఆదేశించారు. ఒకవేళ మీరు పూర్తిగా దృష్టి సారించకపోతే పైన అధికారులతో వేరే వాళ్ళతో ఈ వ్యవహారాన్ని పూర్తి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ గంజాయి పై అటా అట్ట అంటూ సమాచారం ఇవ్వవద్దని పూర్తిస్థాయి సమాచారాన్ని పోలీసు అధికారులకు ఇవ్వాలని కౌన్సిలర్లకు సూచించారు. అంతేకాకుండా కౌన్సిలర్లు తెలిసి వారి దగ్గర ఎవరైతే గంజాయి సేవిస్తున్నారో వారి వివరాలు తెలిసే ఉంటాయని వాటిని కూడా పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. గంజాయి పై అందరూ కలిసికట్టుగా ముందుకు వెళితే సమస్యను పరిష్కరించ వచ్చును సూచించారు. గంజాయి కి అలవాటుపడ్డ పిల్లలు మన పిల్లల వంటి వాళ్లేనని వారిని వేరేగా చూడవద్దని వారికి ఈ గంజాయి వల్ల జరిగే దుష్పరిణామాలు వారికి పూర్తిగా తెలియజేయాలని అలా తెలియజేసినట్లే గంజాయి దృష్టికి వారు వెళ్లరని సూచించారు. బెల్ట్ షాపులపై కూడా పలువురు కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకురాగా. ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్ మాట్లాడుతూ కౌన్సిలర్లు వద్దనున్న సమాచారాన్ని తనకు తెలియజేయాలని ఏ సమయంలో అయినా ఫోన్ చేసినా తాను అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు నాయకులు వద్ద ఉన్న సమాచారాన్ని తమకు తెలియజేయాలని తాము వెంటనే గంజాయిపై పూర్తి దృష్టి సారిస్తామని అన్నారు. తాము ప్రత్యేక టీములు కింద ఏర్పడి గంజాయి పై ప్రత్యేక దృష్టి సారించామని పైనున్న ఉన్నత అధికారులు కూడా ఈ వ్యవహారంలో సీరియస్గా ఉన్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో గాని పట్టణ పరిధిలో గాని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా సమావేశంలో తెలియజేశారు. 24వ వార్డు కౌన్సిలర్ మరకేశ్వరరావు యానాది కాలువ కుదించకపోతుందని అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరగా, ఎమ్మెల్యే దీనిపై స్పందిస్తూ ఉన్నతి అధికారులు వెంటనే యానాది కాలువ గట్టును జరుగుతున్న నిర్మాణాలను పూర్తిగా పరిశీలించి అవసరమైతే నూతనంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులందరూ అభివృద్ధికి తనకు సహకరించాలని కోరారు. మీరందరూ కలిసికట్టుగా ఉంటే ఎలమంచిలి 2025 సంవత్సరంలో కొత్త రూపురేఖలతో సరిదిద్దుకుంటుందని తెలియజేశారు. భారతదేశంలోనే పంచాయతీ వ్యవస్థ 24వ స్థానం నుంచి మూడో స్థానానికి వచ్చిందని అది అందరి కృషితోటే ఈ సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ వెంకట నాగేశ్వరరావు, గుప్త, ఎమ్మార్వో వరహాలు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మున్సిపల్ డి ఈ మున్సిపల్ ఏఈలు, విద్యుత్ శాఖ ఏఈ, ఎంఈఓ లు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్ల శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## పార్టీ కోసం కష్టపడి పనిచేసే వాళ్ళకి తప్పకుండా పార్టీలో గుర్తింపు ఉంటుంది..

ఎలమంచిలి డిసెంబర్ 31 ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి సమీపంలో తోటలో రెండు మండలాల వైయస్సార్సీపి పార్టీ సమావేశం ఎంపీపీ బోదపు గోవింద ఆధ్వర్యంలో నిర్వహించారు. బోదపు గోవింద్ వైఎస్ఆర్సిపి పార్టీలో చేరి 14 సంవత్సరాలు పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంపీపీ బోదపు గోవింద్ మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తగా చేరానని నేడు ఎంపీపీ పదవులు కొనసాగుతున్నానని వైయస్సార్సీపి పార్టీలో కార్యకర్తలకు పడిన కష్టానికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు తాముతా బోదపు గోవింద వెంటే ఉంటామంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి రెండు మండలాల నుంచి సుమారు 800 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, బొడ్డేడ ప్రసాద్ ,బొడ్డపు ఎర్రయ్య దొర, కొల్లి త్రినాధ్, రాంబిల్లి మండలం నుండి అప్పన్న దొర, మురళీకృష్ణ, పాల్గొన్నారు.

## మండల కేంద్రం కసింకోటలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

కసింకోట, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కసింకోటలో ట్రాఫిక్ నియంత్రణకు నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కసింకోట రైల్వే స్టేషన్ రహదారి , కసింకోట ప్రధాన రహదారి మీదుగా రాకపోకలు సాగించే వాహన చోదకులకు అసౌకర్యం కలగకుండా, రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఆదా పనులను సీఐ స్వామి నాయుడు ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలకు అసౌకర్యం కలగకుండా, అదేవిధంగా కసింకోట గ్రామం నుంచి వెళ్లే ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా డివైడర్ తొలగించే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అలాగే కసింకోట్ జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని సీఐ చెప్పారు. ప్రస్తుతం జంక్షన్కు దూరంగా డివైడర్ మధ్యలో దారి ఉండని, ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం భవాని కాలనీ ఎదురుగా తొలగిస్తున్న డివైడర్ తో ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు అదుపులో ఉంటాయి అన్నారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రోడ్డు ప్రమాదాలు అదుపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారని ఆయన వివరించారు. దీనిలో భాగంగా నిత్యం రద్దీగా ఉన్న జంక్షన్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా 16 నెంబర్ జాతీయ రహదారి మీదుగా వెళ్లే అన్ని జంక్షన్లో స్టాఫ్ బోర్డులు, ప్రమాద సూచికలు తెలిపే బోర్డులను ఏర్పాటు చేసేనట్లు వివరించారు.

## ఆధునిక సమాజంలో వైజ్ఞానిక ఉన్నతికి విద్యా బోధన వేధిక కావాలి

పాయకరావుపేట డిసెంబర్ 31 ప్రభాతవార్త




సమ సమాజ స్థాపనకు ఆధునిక విద్యాబోధన వేధిక కావాలని విపిఎం అకాడమీ అఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రొఫెసర్ సహా డీన్,ముంబాయిలోని థానే వద్ద గల హెూమీ బాబా సైన్స్ సెంటర్ రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ సుధాకర్ సి అగార్కర్ ఉద్బోధించారు. స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసేస్ డిగ్రీ కళాశాలలో 2020 జాతీయ విద్యా విధానంపై మంగళ వారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ సి అగార్కర్ మాట్లాడుతూ సంపూర్ణ మానవ సామర్థ్యాన్ని సాధించాలన్నా, నిష్పాక్షిక, న్యాయబద్ధమైన సమాజ స్థాపన దిశగా విద్యా బోధన ఉండాలన్నారు. జాతీయ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు విద్య చాలా కీలకమని డాక్టర్ సుధాకర్ సి అగార్కర్ నొక్కి ఒక్కాణించారు. భారతదేశ నిరంతర ప్రగతి సహా ఆర్థిక అభివృద్ధికి,సామాజిక న్యాయం సహా సమానత్వం కోసం విద్యాబోధన ఉపకరించాలన్నారు. వైజ్ఞానిక ఉన్నతి, జాతీయ సమైక్యతా, ప్రపంచ వేదిక మీద నాయకత్వం వహించేందుకు వీలుగా న్యాయమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అన్నారు. 21 వ శతాబ్దంలో మొట్ట మొదటి 2020 జాతీయ విద్యా విధానంగా చెప్పడం జరిగిందన్నారు. విద్యా వ్యవస్థ మౌలిక సంస్కరణల్లో ఉపాధ్యాయుడు తప్పనిసరిగా కేంద్ర బిందువుగా వుండాలని సూచించారు.అన్ని స్థాయిల్లో చురుకుతనంతో పాటు తెలివిగా భోదన వృత్తిలో ప్రవేశించే విధంగా విద్యాబోధన ఉండాలన్నారు. జీవనోపాధితో పాటు గౌరవం,స్వయం ప్రతి పత్తిలకు భరోసా కల్పించే విధంగా విద్యా భోధన ఉండాలని చెప్పారు. ఆయన గత విద్యా విధానాలను నెమరు వేసుకుంటూ, అవసరమైన పాఠాలను, ఆలోచనను పెంపొందించే విధానంలో విద్య ఉండాలన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేలా విద్యా బోధన చేయాలన్నారు. ఆన్లైన్ సహా డిజిటల్ విధానాన్ని వినియోగించేలా బోధనాంశం ఉండాలన్న అంశాలపై డాక్టర్ సుధాకర్ సి అగార్కర్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎఆర్కే రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ పెనుగొండ సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 63 లక్షల పెన్షన్లు.. 2700 కోట్లు పంపిణీ..

గొలుగొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల పెన్షన్లు ప్రతినెల ఒకటో తారీకుని లబ్యదారులకు అందజేయడం జరుగుతుందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలో కుమిర గ్రామంలో పింఛన్లు పంపిణీ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తేదీన 2, 700 కోట్లు పింఛన్ల పంపిణీకి ఖర్చవుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 107 కోట్లు ఖర్చుకాగా.. గొలుగొండ మండలంలో మూడు కోట్ల పైగా ప్రతినెల ఖర్చు చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త విధానాన్ని తీసుకొచ్చారని పింఛన్ పొందే భర్త మరణిస్తే వెంటనే భార్యకు పింఛన్ అందజేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ మండలంలో ఇప్పటివరకు 145 సిసి రోడ్లు మంజూరు చేశామని ఇందుకోసం ఏడు కోట్ల పది లక్షలు వెచ్చించామన్నారు. 27 గ్రామపంచాయతీల్లో పది లక్షల నుంచి 20 లక్షలు మేర నిధులు రోడ్ల నిర్మాణానికి అందజేశామన్నారు. కొమిర నుండి బుచ్చింపేట వెళ్లే రోడ్డుకు లింకు రోడ్డు నిర్మాణానికి మార్చిలోగా నిధులు మంజూరు చేస్తామన్నారు. కొమ్మిర గ్రామం ఆధునీకరణగా ఉంటుందని గ్రామానికి స్మశానం నిర్మాణం కోసం పంచాయతీ నుంచి పంచాయతీ తీర్మానం ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. నర్సీపట్నం ఆర్డీఓ వివి రమణ, తహశీల్దార్ శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ రాజన సూర్యచంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మండల యూత్ అధ్యక్షుడు కర్రి నాయుడు, కొళ్ళు సత్యనారాయణ, అధికారులు ముఖ్య నాయకులు, ప్రజలు కార్యకర్తలు ఉన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న స్పీకర్ అయ్యన్న

గొలుగొండ డిసెంబర్ 31, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నాయకులు ఏటిగైరంపేట మాజీ సర్పంచ్ నల్లబెల్లి నూకరాజు లేని లోటు పార్టీకి ఎప్పటికీ తీర్చలేనిదని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నూకరాజు మొదటి వర్ధంతి సందర్భంగా ఏటిగైరంపేటలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో అయ్యన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. ఎంతో కృషి చేసి సర్పంచిగా కూడా పనిచేసి ప్రజలను పొంది దీర్ఘకాలికంగా పార్టీకి సేవలు అందించారన్నారు. అటువంటి నాయకుడిని తీసుకురాలేమని కార్యకర్తల మనోభావాలు కనుగుణంగా పనిచేశారని కొనియాడారు. ఏటి గైరంపేటలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరవేసిన ఘనత స్వర్గీయ నూకరాజుదే అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో మందికి ప్రాణదానం గా నిలిచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంపై ఆయన కుమారుడు స్వామిని అభినందించారు. శిబిరంలో 26 మంది యువకులు పాల్గొని రక్త దానం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సర్పంచ్ బిడిజాన రామకృష్ణ, ఎంపీటీసీ చింతల సూర్యకాంతం, మాజీ ఎంపీటీసీ రాజబాబు, రావణాపల్లి సర్పంచ్ కొల్లి సత్యనారాయణ,పలువురు నాయకులు, సర్పంచులు, యువకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ..





నక్కపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ఏపీ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. సత్తిబాబు, దెందుకూరు సీతారామరాజు, కూర్మారావుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర సీఈఓ నారాయణమూర్తి లు చేతుల మీదుగా ఆవిష్కరణ మంగళవారం సాయంత్రం జరిగింది. విశాఖపట్నం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ పంచాయతి రాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల లకు అండగా ఉంటామని జిల్లాలో కష్టపడి పని చేసే ఉద్యోగులు ఉన్నారని అన్నారు.జడ్పీ సీఈవో నారాయణమూర్తి , డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజనీర్. కె. శ్రీనివాసరావు ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.జి.ఎస్.ఎస్. ప్రసాద్ లు ఉద్యోగుల సమస్యల పరిష్కార విషయంలో మాట్లాడారు . ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు జిల్లా సంఘం నాయకులు తమ దృష్టికి తెచ్చిన వెంటనే సత్వర పరిష్కారం చేస్తున్నామని అదే విధంగా పదోన్నతులు బదిలీలు అందరికీ ఆమోదయోగ్యంగా పారదర్శకంగా చేస్తున్నామని, ఉద్యోగులు కూడా అదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కోశాధికారి యస్. త్రినాధ్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ..!

నక్కపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకరోజు ముందుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి పట్టణంలోని మంగళ వారం ఉదయం పింఛన్ల పంపిణీ చేపట్టారు టిడిపి సీనియర్ నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ) ,అల్లాడ సన్యాసిరావు లతోపాటు సచివాలయ ఉద్యోగి గణేష్ ఉన్నారు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు రెండు నెలల పొడిగింపు..

అనకాపల్లి, డిశంబరు 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని రెండు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు జిల్లా కలెక్టరు మరియు జిల్లా అక్రిడిటేషను కమిటీ చైర్మన్ విజయ కృష్ణన్ తెలిపారు. జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా పొడిగింపు మంగళవారం ఉత్తర్వులు జారీచేసినట్లు ఆమె తెలిపారు. సదరు ఆదేశాలు ప్రకారం ప్రస్తుతం డిసెంబర్ 31, 2024 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని ప్రకటనలో తెలియజేశారు. కాబట్టి, ప్రస్తుతం ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును తాత్కాలికంగా 2 నెలల పాటు అంటే 01.01.2025 నుండి 28.02.2025 వరకు లేదా కొత్త అక్రిడిటేషన్ కార్డులను జారీ చేసే వరకు, అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును పొడిగించడానికి వీలుగా మీడియా సంస్థలు వారి సంస్థలో ప్రస్తుతం అక్రిడిటేషను కలిగిఉండి పనిచేస్తున్న జర్నలిస్టులు జాబితాను పూర్తివివరాలతో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి అందజేయాలని తెలిపారు.




## జాతీయ స్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి డిగ్రీ కళాశాల విద్యార్థులు

నక్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



గత నెల రెండో తేదీన ఆంధ్ర యూనివర్సిటీ పురుషుల హాకీ సెలక్షన్స్ కై నక్కపల్లి హాకీ క్రీడా ప్రాంగణంలో ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలో నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశా లకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు ఎంపికైన వారిలో ప్రగడ రోహిత్, కర్రీ భాస్కర్ , యలమంచిలి ఎస్. జి.ఎ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎ. నాగ వెంకట సాయిబాబు, పాయకరావుపేట స్పేసెస్ డిగ్రీ కళాశాల నుండి ఎ. నీరజ్ ఉన్నారని పీ.డీ కొటారు దుర్గారావు తెలిపారు.ఈ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివయ్యలు అభినందించారు దుర్గా రావు మాట్లాడుతూ ఎంపిక అయిన క్రీడాకారులు ఆంధ్ర యూనివర్సిటీ హాకీ జట్టు తరపున మద్రాస్ యూనివర్సిటీ చెన్నైలో నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హాకీ (మెన్ ) టోర్నమెంట్ కు యూనివర్సిటీ పోటీల్లో జనవరి 3నుండి 7వరకు జరగబోయే టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు.

## మంచినీటి బోరు పనులకు శంకుస్థాపన..!

నక్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామం రామాలయం వీధి పాత వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ముడి సోమేష్ ఇంటి సమీపంలో జడ్పిటిసి నిధులతో మంజూరు చేసిన బోరు పనులకు జడ్పిటిసి గోసల కాసులమ్మ, సర్పంచ్ అప్పల నరస ఇరువురు కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పిక్కి కాశీ, పిక్కి పైడితల్లి, పిక్కి అమ్మియ్యమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయవద్దు..

నక్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం, రాజయ్య పేట ప్రాంతంలో 1800 ఎకరాలలో బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది అందులో భాగంగా రైతుల భూములలో కొబ్బరి, జీడి మామిడి తోటలను పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి పెద్ద పెద్ద యంత్రాలతో తొలగిస్తున్నారు. దీనిని నిరశిస్తూ బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయవద్దని, నిర్వాసితుల, భూములకు నష్టపరిహారం, ప్యాకేజీ ఇవ్వాలని సిపిఎం పోరాడుతున్నది. అందులో భాగంగా మంగళ వారం రాజయ్య పేట తీరంలో ఇసుక మేట వేసి నక్కపల్లి మండలంలో, రాజయ్య పేట ప్రాంతంలో ప్రమాదకరమైన బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయవద్దని అక్షరాలు వ్రాసి చుట్టూ నిలబడి పెద్ద ఎత్తున నినాదాలు చేసి నిరసన చేపట్టారు. విదేశాల్లో నిషేదించిన బల్క్ డ్రగ్స్ యూనిట్లు ఇక్కడ ఏర్పాటు చేయవద్దని కోరారు, ఇప్పుడు కే ఏర్పాటు చేసిన హెటిరోడ్రగ్స్ మందుల కంపెనీ వ్యర్థ రసాయన జలాలు వలనే మత్స్య సంపద నశించి పోయి ఉపాధి కోల్పోయామని తెలిపారు, అనేక అనారోగ్యాల బారిన పడి మరణిస్తున్నామని,మరలా మా గుండెల మీద బల్క్ డ్రగ్స్ కుంపటి పెట్టవద్దని మాజీవితాలు, ఆరోగ్యాలు, ప్రాణాలతో ఆటలు ఆడవద్దుఅని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు, కూలీలకు, దళితులకు,సముద్రమే జీవనాధారంగా జీవిస్తున్న మత్స్యకారులకు ప్యాకేజీ చెల్లించాలని, సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకుండా జనవరి ఎనిమిదవ తేదీన దేశ ప్రధానమంత్రి గారు చేత బల్క్ డ్రగ్స్,ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఎలా చేయిస్తారు దీనిని అడ్డు కుని తీరుతామని తెలిపారు, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా ఎటు వంటి పనులు, శంకుస్థాపనలు చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్, నాయకులు సిహెచ్ సోమేష్, ఎం.భయ్యన్న,సిహెచ్ రాజు, ఎం.జాన్,బి.అప్పలరాజు, ఎం.అప్పలరాజు,కె.భూలోక,పి.రాజు, వై.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ వాహనంపై గోవర్ధనుడు

నక్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆంజనేయ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది.ముందుగా ఆలయం లో ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భాగవతం సాయి గోపాలా చార్యులు,రాజగోపాలాచార్యులు, నిత్య హెూమాలు నిర్వహించారు. అనంతరం పుణ్యకోటి వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామివారిని పల్లకిలో గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాడవీధులలో తిరువీధి సేవను నిర్వహించారు.తదుపరి గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. తెల్లవారుజామున కొండపై ఉన్న స్వామివారి నిజరూపానికి ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు పంచామృతాభిషేకం చేసి,భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.తిరువీధి సేవలో ఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావు, పవన్ కుమార్, జ్ఞాన ప్రమోద్, సింగరాచార్యులు , తాతాజీ కృష్ణ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో ఉపమాక వెంకటేశ్వర స్వామి

నక్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

పుష్యమాసం ప్రారంభం సందర్భంగా శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులకు, శ్రీ గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ కు ఉత్సవ మూర్తులకు మంగళవారం నూతన వస్త్ర అలంకరణలు ప్రధాన పూజారి గొట్టుముక్కల ప్రసాదాచార్యులు నిర్వహించారు.

## ఉద్యోగి గుర్తింపుకు- హెూదా కాదు, క్రమశిక్షణ

మాకవరపాలెం డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగి ఏ హెూదాలో ఉన్నా మన్నది ముఖ్యం కాదని, నిబద్ధతతో చేసిన పనికి గుర్తింపని డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కార్యాలయ సహాయ కుడు ( అటెండర్)గా పనిచేసి పదవీ విరమణ పొందిన బర్ల కృష్ణ దంపతులకు ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో 40 సంవత్సరాలు సుదీర్ఘ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బర్ల కృష్ణ, పార్వతి దంపతులను రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు ఘనంగా సత్కరించారు. విశ్రాంతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కనకరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సోమశేఖర్ మాట్లాడుతూ కార్యాలయంలో సహాయకులుగా కృష్ణ ఎంతోమంది అధికారులను మన్ననలు పొందారు. కార్యాలయానికి వివిధ పనుల పైవచ్చే నాయకులు ప్రజలను తన పలకరింపుతో ఆకట్టుకునే వారన్నారు. కార్యక్రమంలో నారాయణరాజుపేట మాజీ సర్పంచ్ వెంకటగిరి కృష్ణ దంపతులను సాలువతో సత్కరించి కృష్ణ సేవలను కొనియాడారు. తహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే రైతులు నాయకులను చిరునవ్వుతో పలకరిస్తూ సమాచారాన్ని తహశీల్దార్ కు చేర వేసేవారు ఉన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు, అధికారులకు సంధానకర్తగా కృష్ణకు మంచి పేరు ఉంది అన్నారు. డిటి కృష్ణమూర్తి( సర్వే) మాట్లాడుతూ వృత్తిని బాధ్యతగా నిర్వర్తించడంలో బర్ల కృష్ణ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా కృష్ణ దంపతులను గ్రామ రెవెన్యూ అధికారులు, నర్సీపట్నం కి చెందిన విశ్రాంతి ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది సాలువతో ఘనంగా సత్కరించారు.

## పెన్షన్ దారుల్లో సంతోషం..

నక్కపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తారీకు నూతన సంవత్సరం కావడంతో పెన్షన్ దారులు సంతోషంగా పండుగను జరుపుకునే విధంగా ఒకరోజు ముందే పెన్షన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు పంపిణీ చేశారు. తెల్లవారు అయిదు గంటల నుంచి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సంయుక్తంగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఒకరోజు ముందు పింఛన్లు అందుకున్న పింఛనుదారులు సంతోష వ్యక్తం చేశారు. నక్కపల్లి, ఉపమాక ప్రాంతాల్లో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ,మీగడ సత్యనారాయణమూర్తి, తోపాటు మాజీ సర్పంచ్ మన బాల తాతారావు తదితరులు ఉన్నారు.

## దేవరాపల్లిలో పింఛను పంపిణీ చేసిన సురేష్ కుమార్

పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార్త:



ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆదే సానుసారం మంగళవారం పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ దేవారపల్లి గ్రామంలో బోయిని అమ్మికి పింఛను తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ నాలుగు వేల రూపాయలు అందించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చూడాలని, అర్హత కానీ పింఛన్దారులు ఎవరైనా కొనసాగుతుంటే అట్టి వారిపై పింఛన్ నిలుపుదల చేయాలని సురేష్ కుమార్ సూచించారు. దేవరపల్లి, పనసపల్లి, నేరేడువలస గ్రామాలలో 30 కి పింఛన్లు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తి బాబు,వార్డ్ నెంబర్ అప్పన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ రవి కుమార్,మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో పింఛను పంపిణీ చేసిన సురేష్ కుమార్

పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార



ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆదే సానుసారం మంగళ వారం పాడేరు మండలం గబ్బంగి పంచాయతీ దేవారపల్లి గ్రామంలో బోయిని అమ్మికి పింఛను తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ నాలుగు వేల రూపాయలు అందించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చూడాలని, అర్హత కానీ పింఛన్దారులు ఎవరైనా కొనసాగుతుంటే అట్టి వారిపై పింఛన్ నిలుపుదల చేయాలని సురేష్ కుమార్ సూచించారు. దేవరపల్లి, పనసపల్లి, నేరేడువలస గ్రామాలలో 30 కి పింఛన్లు అందించామన్నారు. టిడిపి యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తి బాబు,వార్డ్ నెంబర్ అప్పన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ రవి కుమార్,మాజీ ఎంపీపీ సీదరి మంగ్లన్న దొర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి పదవీ విరమణ తప్పనిసరి..

చింతపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని స్థానిక ఎంపీపీ కోరబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాస్ అధ్యక్షతన ఎంపీడీవో ఆఫీసు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) ఆకోజు రవీంద్ర పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరడం ఎంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుందో పదవి విరమణ కూడా అంతే ప్రాముఖ్యతను కలిగి ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాలలో పని చేస్తూ, కుటుంబానికి కూడా ప్రాధాన్యతనిస్తూ ఇంతకాలంగా ఏవో రవీంద్ర విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ప్రతి ఒక్కరితో కలుపుగోలుగా ఉంటూ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరిని సమస్య అడిగి తెలుసుకుని పనులు చేసి పెట్టే వారిని గుర్తు చేసుకున్నారు. మనం చేసే మంచి కార్యక్రమాలు మన తోడుగా వస్తాయని, జీవితాంతం అవే మనకు మధుర స్మృతులు గాఉంటాయని, ఆ కోణంలో పదవీ విరమణ గావించిన ఏవో రవీంద్ర సఫలీకృతుడు అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన రవీంద్ర మాట్లాడుతూ తనను ఇంతలా ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వృత్తిలో అందరితో సామరస్యంగా మెలిగినప్పుడే మనం చేసే వృత్తిలో విజయాన్ని సాధించ గలమని ఆయన అన్నారు. సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్థానిక పత్రిక విలేకరులు పుష్పగుచ్ఛాలు అందించి దుస్సాలులతో ఘనంగా రవీంద్ర దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శారద, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ,చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, పలువురు ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీ లు హాజరయ్యారు.

## డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు,డిసెంబర్31,ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లా, పాడేరు డివిజన్ పరిధిలో చౌకధరల దుకాణాలకు సంబంధించి డీలరు రాజీనామా లేదా మరణము లేదా రేషను కార్డుల సర్దుబాటు వలన క్రొత్తగా ఏర్పడిన డీలర్ ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన 30 ఖాళీలను శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించుటకు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేయడ0 జరిగిందన్నారు. సదరు డీలర్ల ఎంపిక వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా జరుగుతుందని, అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు నోటిఫికేషన్ లో పొందుపరచిన నిబంధనలకు లోబడి తమ దరఖాస్తులను సంబంధిత తహశీల్దారు కార్యాలయం నందు గానీ లేదా పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు గానీ జనవరి 15వ తేదీ సాయంత్రం గం.5.00ల లోగా నేరుగా అందచేయవలెనని సూచించారు. నోటిఫికేషన్ వివరములు మరియు దరఖాస్తు కావలసిన వారు సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయములో లేదా పాడేరు సబ్ కలక్టరు వారి కార్యాలయములో కానీ, కార్యాలయపు పని వేళలలో పొందవచ్చునని వివరించారు.

## పెన్షన్ మొదలుపెట్టిందే ఎన్టీఆర్..

అనంతగిరి, డిసెంబర్31,ప్రభాతవార్త:



మండలం కాశీపట్నం కొత్తూరు పంచాయతీలో మాజీ మంత్రివర్యులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి వృద్ధులకు వితంతులకు పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధుల వికలాంగుల అభ్యున్నతి కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని వికలాంగులకు 6000 ఒంటరి మహిళలకు 4000 రూపాయలు అలాగే చికిల్ సెల్ ఎన్ని మియా కు పది వేలు కఠినమైన వ్యాధి అంటే పెరాల్సిస్ వ్యాధి వారికి 15000వేల రూపాయలు వితంతువులు 4000 రూపాయలు ఇస్తున్నామని నాడు నారా చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని అభయస్తం ద్వారా మహిళలకు 500 రూపాయలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కుమార్ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ప్రధాన కార్యదర్శి ఆనందరావు క్లస్టర్ ఇన్చార్జిలు జోగులు నిర్మల యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు సుందరరావు దీన్ను సర్పంచ్ జనపరెడ్డి లక్ష్మి మాజీ సర్పంచ్ దేవుడు టీడీపీ నాయకులు వీరమల్లు శివ అంగరయ్య పుష్పనందం ఎర్రి బాబు శ్యామ్ కో ఆప్షన్ సభ్యులు మదీనా కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎపిటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

పాడేరు,డిసెంబర్31,ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎపిటీఫ్ బి2025 డైరీ, క్యాలెండర్ మరియు జీవో పుస్తకం ను అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అవిష్కరించారు, ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం అంతా ఉపాధ్యాయులకు ,విద్యార్థులకు మంచి జరగాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అర్.జగన్ మోహనరావు, ప్రధాన కార్యదర్శి కె.ధనుర్జాయ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.శ్యాంసుందరం,డీ. సన్యాసిరావు కార్యదర్శులు ఎస్. శాంతకుమారి, జిల్లా అకడమిక్ సెల్ కమిటీ సభ్యులు ఎం.కైలాసం, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. సోంబాబు, పాడేరు మండల అధ్యక్ష కార్యదర్శులు కె .పోతురాజు, భైరవమూర్తినాయుడు,జి.మాడుగుల మండల అధ్యక్షులు రంజనకుమార్,హుకుంపేట మండలం అధ్యక్షులు ఎం. సత్యారావు,అనంతగిరి మండల అధ్యక్షులు ఎల్ బి..మంజునాథ మరియు వివిధ మండలాల నుండి జిల్లా మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

చింతపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త.



చింతపల్లి మండలంలోని కొండ వంచుల, రోలంగి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు, రైతు రిజిస్ట్రీ, 0 వడ్డీ పంట రుణాలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ద్వారా ప్రతి మంగళ బుధవారాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## రెండు తాటాకుళ్ళు దగ్ధం మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

దేవీపట్నం డిసెంబర్ 31 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం తిప్పన కన్నయమ్మ ప్రబంధక నాగేశ్వరరావు ఇల్లు కాలినవి వాటిని సందర్శించి వాళ్లకు ఆర్థిక సాయం మరియు బియ్యం కూరగాయలు దుప్పట్లు పంపిణీ చేసిన రంపచోడవరం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి మరియు దేవీపట్నం ఎంపీపీ కుం జం మురళి వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ జడ్పిటిసి సత్యవేణి పెద్దబ్బు కోమలి ప్రసాద్ దేవరకన్నయ్య ఏ ఎస్ ఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుల బ్రహ్మాజీరావు బందారు పెద్ద కట్టుమూరి శ్రీనివాస్ వంగూరు పోచమ్మ తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మ్యూజియంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

అరకులోయ, డిసెంబర్ 31, ప్రభాతవార్త




అరకులోయ లోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన మ్యూజియం సాంస్కృతిక కళా వేదిక ప్రాంగణంలో కార్యక్రమాలను ఏర్పాటుచేసారు. సాయంత్రం ఐదు నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాల్లో పర్యాటకులు కూడా పాల్గొని ఆనందంగా గడిపారు. ముఖ్యంగా దింస్సా కళాకారులతో పర్యాటకులు జత కలిసి, ఆనందంగా స్టెప్పులు వేశారు. కాగా అర్ధరాత్రి 12 గంటల వరకు మ్యూజియం ప్రవేశం ప్రత్యేకంగా కల్పించడంతో పర్యాటకులు ఆనందం వ్యక్తం చేశారు. అరకులోయ లో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా అరకులోయ అందాలను తిలకించడానికి విచ్చేసిన బెంగాలీ పర్యాటకులు ముందుగానే న్యూ ఇయర్ వేడుకను జరుపుకున్నారు. స్థానిక గిరిజన మ్యూజియం వద్ద కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అరకులోయ పర్యాటకులతో సందడి చేసింది.

## చదువు పట్ల అశ్రద్ధ చేయకండి..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 31ప్రభాతవార్త



చదువు పట్ల గిరి విద్యార్థులు అశ్రద్ధ చేయకండని ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం విద్యార్థులకు సూచించారు.మండలంలో ఎమ్మెల్యే మత్స్యలింగం మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, గిరిజన బాలుర, నందివలస గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆయా పాఠశాలల్లో రికార్డులను పరిశీలించిన ఆయన ఉపాధ్యాయ సిబ్బంది ఎంతమంది ఉన్నారనే దానిపై అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థుల ప్రగతిపై ఆరా తీశారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోని పాఠాలను చదివించారు. తెలుగు, ఆంగ్లంపై విద్యార్థుల వెనుకబాటుపై అసహనం వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షలుదగ్గర పడుతుందని, ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యంశాలను నెమరు వేసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులకు తిండి లేక ఇక్కడ పంపిస్తున్నారా అని విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో చదువులు చెప్పి వారి బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. నందివలస బాలికల ఆశ్రమ పాఠశాలలో సందర్శించిన ఆయన విద్యార్థినిలకు మధ్యాహ్నం వండిన భోజన మెనూలో భాగంగా కూరను పరిశీలించిన ఆయన తగిన నూనె, పోపులులేక పోవడంపై పరిశీలించిన ఆయన మీ పిల్లలకు ఇలానే పెడతార అని సిబ్బంది అసహనం వ్యక్తం చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్థానికంగా నివాసం ఉండేలా నివాస సముదాయల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అరమ పంచాయతీ కేంద్రంలో నిర్మితమవుతున్న పీహెచ్ సి భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా పనులు ఎలా మొదలు పెట్టారని గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులపై, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లైగండలో సందర్శించిన ఆయన సమస్యలపై ఆ పంచాయతీ సర్పంచి లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తమ్ నాథ్, ఎంపీటీసీ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 5840 మందికి పింఛన్లు పంపిణీ

రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త



మండలంలో గల 19పంచాయితీల్లో 6,320 మందికి పింఛన్లు సొమ్ములు రూ.2, 59, 66, 500లు అందించాల్సి ఉండగా, మంగళవారం ఒక్కరోజున రాత్రి ఏడు గంటలు వరకూ 5,840 మందికి పింఛన్ల సొమ్ములను రూ.2, 39, 39 000లను లబ్ధిదారులకు అందించడం జరిగిందని యం.పి.డి.ఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. శరభవరం, కొండపల్లి, రాజవొమ్మంగి ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీని ఎంపీడీఓ పరిశీలించారు. 109 మంది సచివాలయ ఉద్యోగులు పంపిణీలో విధులను నిర్వహించారు.

## రెండు గ్రామాల్లో రెవిన్యూ గ్రామసభలు

రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త



మంగళవారం లోదొడ్డి పంచాయితీ పూదేడు, పాకవెల్తి గ్రామాల్లో రెవిన్యూ గ్రామసభలు సర్పంచ్ లోతా రామారావు అధ్యక్షతన జరిగాయి. 12 భూసమస్యలపై అర్జీలను తహసీల్దారు ఏ. సత్యనారాయణకు ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, తహసీల్దారు ఏ. సత్య నారాయణ, ఆర్. ఐ. చెల్లయ్యమ్మ, విఆర్వో లు విశ్వయ్య, చదల వెంకటరెడ్డి, వార్డ్ మెంబరు జర్తా రాజు, సర్వేయర్ వరలక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

## ఆదివాసుల నిర్మాణాలపై అందజేసిన నోటీసులను వెనక్కు తీసుకోవాలి

హుకుంపేట . డిసెంబర్ 31 ప్రభాతవార్త



,మండలం మరియు గ్రామంలో ఆదివాసులు నిర్మించుకున్న నిర్మాణాలకు రెవెన్యు అధికారులు అందజేసిన సెక్షన్ 7నోటీసులు వెనక్కి తీసుకోవాలని,తెలియజేస్తూ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణారావుకి గిరిజన సంఘం అధ్యక్ష, కార్య దర్శులు పాంగీ సోమన్న,టి క్రిష్ణ రావు మంగళ వారం మెమొరండమందజేసారు.ఈ సందర్భం గా వారు విలేకరులతో మాట్లాడుతూ, ఆదివాసు ల స్థానికులు, సర్వహక్కులు కలిగి ఉన్నారు.చిన్న పాటి ఇల్లు నిర్మించుకొని, నివాసం ఉంటున్నారని,హక్కుపత్రాలు కలిగి,ఇంటిపన్ను చెల్లిస్తున్నారని తెలిపారు. ఇది 5వ షెడ్యూల్డు భూభాగం,ఇక్కడ భు బాధలాయింపు నిషేధం 1/70 చట్టం,లెండ్ ట్రాన్స్ఫర్ రేగులేషన్(ఎల్టీఆర్),పీసా చట్టాలు అమలులో ఉందని.ఇక్కడ సర్వహక్కులు అధివాసులదేన ని పేర్కొన్నారు.గతంలో సమతా జడ్జిమెంట్ తీర్పులో భాగంగా ఈ ప్రత్యేక చట్టాల అమలు ప్రాంతాల్లోని అధికారులు సైతం ఆదివాసీఏతరులు గానే పేర్కొన బడింది అని వారు తెలిపారు. కావున ఆదివాసులకు అందజేసిన సెక్షన్7 నోటీసులను వెనక్కు తీసుకోవాలన్నారు. ఆదివాసుల నిర్మాణాలు అక్రమనిర్మాణాలు కాదు సక్రమ నిర్మాణాలే, వాటిని రెగ్యులర్ చేయాలి.హక్కు పత్రాలు లేనివారికి హక్కుపత్రాలు అందజేయాలని వారు డిమాండ్ చేసారు.అలాగే అభివృద్ధిలో భాగంగా రోడ్డుకి ఇరువైపుల నిర్మించిన వాటిని తొలగించాలని అందజేసిన నోటీసులపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. అందుకు ఆటంకంగా ఉన్న నిర్మాణాలు తొలగించాలని,ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండల కమిటీ ఇదివరలో అధికారులకు అనేక మార్లు తెలియజేయడం జరిగిందన్నారు. నోటీసులు ఇచ్చినా కనీసం స్పందించని గిరిజనేతర అక్రమ నిర్మాణాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సత్వరమే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలన్నారు.రోడ్డు కొలతల మార్జింగ్ తగ్గిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. వీటి కారణంగా ఉపాధి కోల్పోతున్న ఆదివాసులకు ప్రత్యామ్నాయంగా దుఃఖాన సముదాయాలు నిర్మించి ఇవ్వాలన్నారు.

## ప్రముఖ పర్యాటక కేంద్రం పద్మాపురం గార్డెన్ ఆధునికరణ

అరకులోయ, డిసెంబర్ 31, ప్రభాతవార్త



అరకులోయ లోని ప్రముఖ పర్యాటక కేంద్రం పద్మాపురం బొటానికల్ గార్డెన్ ను ఆధునీకరిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పర్యాటకులకు మరింత ఆకర్షించే విధంగా ఆధునీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈనెల మూడో తేదీ నుండి 11వ తేదీ వరకు పద్మాపురం గార్డెన్ మూసివేస్తున్నామని ప్రకటనలో తెలియజేశారు. పర్యాటకులు పద్మాపురం గార్డెన్ సందర్శనకు రావద్దని కోరారు. ఆధునీకరణ పనులు, విద్యుదీకరణ పనులు అనంతరం పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. ఈ మార్పును గమనించి పర్యాటకులు పద్మాపురం బొటానికల్ గార్డెన్ కు రావద్దని కోరారు.




## హుకుంపేట లో పెసా కమిటీ ఎన్నికల అవగాహన సదస్సు

హుకుంపేట , డిసెంబర్ 31, ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అలవారం పిసా ఎన్నికల నిర్వహణ ట్రైనింగ్ ప్రోగ్రాం ఎంపిడీఓ రమా దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ట్రైనింగ్ కార్యక్రామాం సందర్భంగాఎంపీపీ కూడ రాజు బాబు మాట్లాడుతూఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా స్థానిక ఎంపీటీసీలు, సర్పంచ్ లు ,ప్రజాప్రతినిధులు అధికారులకు సహాయ సహకారాలు అందించాలనీ కోరారు.పార్టీ లకుఅతీతంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో, పెసా చట్టం పై అవగాహన ఉన్న వ్యక్తులు పెసా ఉపాధ్యక్షులు,సెక్రటరీ లుగా ఎన్నిక అయితే బాగుంటుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, ఈఓ పీ ఆర్ డీ అప్పల రాజు,ఏఓ సన్యాసి రావు,ఎంపీటీసీ లు బాలకృష్ణ, నాగరాజు, నాగ లక్ష్మీ సర్పంచ్ లు బాకూరు వెంకట రమణ రాజు,రేగం రమేష్, బొంజుబాబు, నైని సన్నీ బాబు,కాకరి బొంజుబాబు, పాడి బాలన్న, శాంత కుమారి,పద్మకుమారి,పూర్ణిమా,రంజిత్ కుమార్,సాంభ,మేరీ, లు పాల్గొన్నారు.

## రూ.13.38 కోట్లు శ్రీ నిధి రుణాలు.. మేనేజర్ ప్రవీణ్

రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త



ఏడు మండలాల్లో గల 664 సంఘాలకు చెందిన 2,303 మంది సభ్యులకు రూ.13 కోట్ల 38 లక్షల శ్రీ నిధి రుణాలను 2024..25 సం. లో ఇవ్వడం జరిగిందని మేనేజర్ ప్రవీణ్ అన్నారు. రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య సమీక్షా సమావేశానికి వచ్చిన ఆయన ప్రభాతవార్తకు వెల్లడించారు. మండలాలు వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. అడ్డతీగల మండలంలో 100 సంఘాల్లో గల362 మంది సభ్యులకు రూ.1కోటి 85 లక్షలు, గంగవరం మండలంలో 42 సంఘాలకు రూ.1 కోటి 19 లక్షలు, రాజవొమ్మంగి మండలంలో 129 సంఘాల్లో గల 342 సభ్యలకు రూ.2 కోట్ల 76 లక్షలు, చింతూరు మండలంలో 46 సంఘాల్లో 167 మంది సభ్యులకు రూ.94 లక్షలు, కూనవరం మండలంలో 83 సంఘాల్లో 304 మందికి రూ.1 కోటి 53 లక్షలు, వి.ఆర్.పురం మండలంలో 66 సంఘాల్లో గల 188 మందికి రూ.1 కోటి23 లక్షలు, ఎటపాక మండలంలో 198 సంఘాల్లో గల 721 మందికి రూ.3 కోట్ల 88 లక్షలు రుణాలను ఇచ్చినట్లు వెల్లడించారు. వై.రామవరం మండలానికి రుణాలను ఇవ్వలేదని ప్రవీణ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ.పి.యం. రామాంజనేయులు, శ్రీ నిధి మేనేజర్ ప్రవీణ్ , సీసీలు కళ్యాణ చక్రవర్తి, రామకృష్ణ, సుధాకర్, సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు

## మృతున్ని కుటుంబానికి సీఐ ఆర్థిక సాయం ....

ఎటపాక: డిసెంబర్ 31 ( ప్రభాత వార్త):



మండల పరిధిలోని మద్ది గూడెం గ్రామంలో దారుణ హత్యకు గురైన బాలుడి కుటుంబానికి ఎటపాక సీఐ కన్నపరాజు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. నాలుగేళ్ల బాలుడు కనితి నాగరాజు సోమవారం హత్యకు గురి అయిన ఘటన తెలిసిందే. మృతదేహాన్ని మంగళవారం ఉదయం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించి పంచనామా నిర్వహించారు. నిరుపేద కుటుంబం కావడంతో బాలుడి అంత్యక్రియలకు సీఐ కన్నపరాజు పదివేల రూపాయల నగదును బాలుడు తల్లిదండ్రులు వెంకటేష్ ,రమ్య లకు అందజేశారు.

## ఉపాధిపనుల్లో మార్చి లోగా 3 లక్షల పనిదినాలు కల్పించాలి

కొయ్యూరు, డిసెంబర్31, ప్రభాతవార్త



ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ పనుల్లో మార్చి నెలాఖరునాటికి 3 లక్షల పనిదినాలు కల్పించాలని ఎన్ ఆర్ జి ఎస్ ప్రాజెక్టు డైరక్టర్ డి వి విద్యా సాగర్ అన్నారు. కొయ్యూరు మండలలో చేపడుతున్న వివిధ పథకాల పనులను మంగళవారం పి డి విద్యాసాగర్, ఎంపీడీవో ప్రసాద్, ఏపిఓ శ్రీనివాస్ లు పరిశీలించారు. చిట్టింపాడు, గదబపాలెం పంచాయితీల్లో గిరి రైతులు సాగుచేస్తున్న పామాయిల్, హార్టికల్చల్, ఇతర పథకాలతో చేపట్టే పనులను, తోటలను పి డి పరిశీలించారు. పలు భూముల్లో రైతులు పండించే తోటలను తనిఖీ చేసిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయా రైతులకు పి డి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎన్ ఆర్ జి ఎస్ కార్యాలయంలో సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పి డి మాట్లాడుతూ ప్రజలకు గ్రామాల్లో కల్పించే పలు అభివృద్ధి పనులైన భూముల సదును చేయటం, గట్ల నిర్మాణం తదితర వాటిని కల్పిస్తూ మార్చి నెలాఖరు లోగా వంద మంది రైతులతో పూర్తి చేయించాలని ఆదేశించారు. కొంతకాలంగా ఖాళీ ఏర్పడిన చిడిపాలెం వి ఆర్ పి పోస్టు భర్తీ చేయాలని కోరగా త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. ప్రతి ఉపాధి కూలీ కి సరాసరి రోజు వారీ 300 రూపాయిలు వేతనం పడేలా పనులు చేయించాలని పి డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, ఏపిఓ శ్రీనివాస్, టి ఏ లు ప్రసాద్, వెంకట, లక్ష్మణ, సుబ్బరావు, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమల్లో కూటమి ప్రభుత్వం -ముందుగానే పింఛన్ల పంపిణీ.



కొయ్యూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చడం తూ. చా తప్పక అమలు చేసే పింఛన్ల పంపిణీ మూడో సారి ముందుగానే పంపిణీ చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు చలవేనని టీడీపీ మాజీ ఎంపీపీ కె. సత్యనారాయణ అన్నారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంలో మంగళవారం కూటమి నాయకులు వరహాలబాబు, మెడి బోయిన చక్రరావు, సాగిన బుజ్జిబాబు, భావన ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ, జనసేన, టీడీపీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంతలు గిరిజనుల పూడ్చాలని ఆందోళన

డుంబ్రిగుడ, రూరల్, డిశంబర్ 31ప్రభాత వార్త

సాగర పంచాయతీ ఆడపవలస రహదారిలో గుంతలు పూడ్చాలని గిరిజన సంఘం ఆధ్వర్యాన గిరిజనులు ఆందోళన చేపట్టారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడారు. ఆంధ్ర, ఒడిశాకు ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా గుంతలు ఏర్పడ్డాయని చెప్పారు. అధికారులు స్పందించకపోవడంతో గతేడాది గ్రామస్థులందరూ కలిసి శ్రమదానంతో గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. నిత్యం రద్దీగా ఉండే రహదారి మరింత ప్రమాదకరంగా మారిందని చెప్పారు. ఇటీవల నాలుగు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అడపవలస రహదారిని మరమ్మతు చేసి ప్రమదాల నివారణకు అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేవ, ప్రసాద్, సింహాద్రి, సుమిత్, వాహనదారులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్రసోపాధ్యాయులు తిరుమలరావుకు బొబ్బిలి రోటరీక్లబ్ సన్మానం

కొత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని కడుము ఉన్నత పాఠశాలలో పని చేస్తూ వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై పాతపొన్నుటూరు యుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పని చేస్తోన్న జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావును విజయనగరం జిల్లా బొబ్బిలి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రోటరీక్లబ్ కారుణ్య ఫౌండేషన్‌లు సంయుక్తంగా ఆదివారం సాయంత్రం బొబ్బిలి రోటరీ కార్యాలయంలో నిర్వహించిన సాహిత్య సమావేశంలో ఆయన ఈ గౌరవాన్ని పొందారు. విజయవాడలో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణ నేపథ్యాన్ని పురస్కరించుకుని ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. రచనలు చేయుటలోను, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం సాహిత్య సేవ గావించుటలోను మిక్కిలి కృషి చేస్తోన్న ఐదుగురు రచయితలను గుర్తించి సత్కరించారు. వారిలో తిరుమలరావు కూడా ఎంపికై ఈ ఘన సన్మానం స్వీకరించారు. సభాధ్యక్షులు రోటరీక్లబ్ విజయనగరం జిల్లా చైర్మన్, కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె.సి.రాజు, ముఖ్యఅతిథి బొబ్బిలి ఎన్.ఆర్.ఐ ఆసుపత్రి ఎం.డి.జనరల్ మెడిసన్ డాక్టర్ ఎన్.అభినవ స్వామినాయుడు, గౌరవ అతిథి ఎన్.ఆర్.ఐ ఆసుపత్రి సీఈఓ బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాసన్, ఆత్మీయ అతిథులు రోటరీక్లబ్ ప్రతినిధులు వి.శ్రీహరి, కె.రామకృష్ణ ప్రత్యేక ఆహ్వానితులు బొబ్బిలి పట్టణానికి చెందిన రచయిత పెదప్రోలు నాగరాజు, బాడంగి గురుకుల పాఠశాల హిందీ ఉపాధ్యాయులు పాలవలస వెంకటేశ్వరరావులు తిరుమలరావు సాహితీ సేవలను కొనియాడారు. అనంతరం తిరుమలరావును శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలరావుతో పాటు సన్మానం పొందిన బొబ్బిలి పట్టణానికి చెందిన రచయిత తాడుతూరి వెంకటరమణారావు, రాజా డిగ్రీ కళాశాల అధ్యాపకులు బేతనపల్లి వేణుగోపాలనాయుడు, తెలుగు ఉపన్యాసకురాలు ఖండాపు జ్యోత్స్న, ఉత్తమ ఉపాధ్యాయిని చిట్టిమోజు ఉషారాణి, ఎన్ఆర్ఐ ఆసుపత్రి సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు, సాహిత్యవేత్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వసప కేజీబీవీలో మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

కొత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని వసప కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి) సోమవారం మండలస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు కొత్తూరు మండల విద్యాశాఖాధికారి-2 ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి సైన్స్ ప్రాజెక్టులతో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో వ్యక్తిగత విభాగంలో పి.హరిణి, ఎంపియుపిఎస్ పాతపొన్నుటూరు పాఠశాల నుంచి గ్రూప్ విభాగంలో టి.లిఖిత మరియు ఎల్.గీతిక (కెజిబివి పాఠశాల) అలాగే ఉపాధ్యాయ విభాగంలో బి.సోమేశ్వరరావు నివగాం ఉన్నత పాఠశాల నుంచి ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు జిల్లాస్థాయికి సెలెక్ట్ కావడం జరిగిందని ఎంఈఓ ఎన్.శ్రీనివాసరావు తెలిపారు.

# వేరుశనగకు ఎకరాకు 4 బస్తాలు జిప్సం వేసి గొప్పు చేసుకోవాలి



కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రబీసీజన్‌లో రైతులు సాగు చేస్తున్న వేరుశనగకు ఎకరాకు 4 బస్తాల జిప్సం వేసి గొప్పు చేయాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిం దరావు అన్నారు. ఆయన మంగళవారం మండలం చిట్టేవలస పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన వ్యవసాయ సిబ్బంది, రైతులతో కలిసి వేరుశనగ, పెసర, మినప సాగులను పరిశీలించారు. మినుము పంటలో 13'0'45 ఒక కేజీ ఒక ఎకరాకు స్ప్రే చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతులకు పలు సూచనలు, సలహాలు తెలిపారు. వీఏఏ టి.శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు రైతులకు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



అధికారులు గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు రైతులకు వరం లాంటివని, భూముల నమోదుతో తప్పులు ఉంటే ఈ వేదిక ద్వారా సరి చేసుకోవాలని స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ కాళ్ల సంజీవరావు అన్నారు. మండలంలోని కోటబొమ్మాళి సచివాలయం పరిధిలో రెవెన్యూ అధికారులు మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చెందిన వివిధ రకాలైన భూముల సమస్యలు పరిష్కరించుకోవడానికి వేదిక రెవెన్యూ సదస్సులేనని అన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప తహాశీల్దార్ సిహెచ్.వి.ఎస్.కె.ప్రసాదరావు, రీసర్వే ఉప తహాశీల్దార్ పి.శ్రీనివాస్, మండల సర్వేయర్ పివిఎస్ఆర్.మూర్తి, ఆర్ఐ డి.పవిత్ర, వీఆర్వో రంగస్వామి, వీఆర్ఏలు, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో ఆయన సేవలు మరువలేనివి

సీతంపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



సీతంపేట మండలం పెదరామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ పదవీ విరమణ చేసిన యలకల చిన్నంనాయుడు ఉపాధ్యాయ వృత్తిలో ఆయన చేసిన సేవలు మరువలేనివని మండల విద్యాశాఖాధికారి ఆనందరావు స్పష్టం చేశారు. మంగళవారం పెదరామలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పని చేసి పదవీ విరమణ కావడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతాంజలి, పూర్వపు ఐటీడీఏ ఉప విద్యాశాఖాధికారి పాలక నారాయుడు, సర్పంచ్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు

సీతంపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చుని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పెద్దపేటకు చెందిన ఆర్ట్స్ ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీ నుంచి వచ్చిన విద్యార్థులతో మంగళవారం ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పీఓ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ఏ విధంగా కృషి చేయాలి, ఎటువంటి ప్రణాళికలు రూపొందించాలి, తాను సివిల్స్‌లో విజయం సాధించడానికి దోహదం చేసే అంశాలు, ప్రణాళికలు వంటి విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జి.చిన్నబాబు, ఏఓ సునీల్, డీడీ అన్నదొర, ఆర్ట్స్ ఎన్‌జీవో డైరెక్టర్ సన్యాసిరావు, ఏఎంఓ కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు అండగా ఉంటా

## -క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే నిమ్మక




వీరఘట్టం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు తాను అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తాను ముందు వరుసలో ఉంటానని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ఆయన స్వగృహం ఎం.రాజపురం గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేయాలని కార్పోరేట్ విద్యాసంస్థల కంటే సర్కార్ విద్యాసంస్థలు ఎంతో ఉత్తమమైన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, జనసేన జానీ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ నాయకులు తాండ్రోతు జగన్నాథరావు, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు నిమ్మక వెంకటరామారావు, గరుగుబిల్లి మండల బాధ్యులు కంద్రక శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఆయన మంగళవారం మండల కొత్తపల్లి పంచాయతీలో గల సచివాలయం, ప్రాథమిక వైద్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అధికారుల హాజరు పట్టిక, పలు రికార్డులను ఆయన పరిశీలించారు. ఇటీవల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదసుసలో ప్రజల నుంచి వినతులు ఎందుకు తక్కువగా వచ్చాయని వీఆర్వో వై.సత్యవతిని ప్రశ్నించారు. రైతులు వరికోతలు, తదితర పొలం పనులలో ఉండడం వలన వినతులు తక్కువగా వచ్చాయని వివరించారు. కాగా సర్వే నెంబర్ 147/2ను గ్రామ కంఠంగా ఉండగా అది రిజిస్టర్ కార్యాలయంలో బందగా కనిపిస్తుందని దానిని సవరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన సూచించారు. సంబంధిత పిహెచ్ పరిధిలో గల ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రికి అవసరమైన భవనాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మౌళిక సదుపాయాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన దువ్వాడ

కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలో పలు కుటుంబాలను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం పరామర్శించారు. మండలంలో గల రామేశ్వరం గ్రామంలో ఎంపీటీసీ పంకు రాము అనారోగ్యంతో బాధ పడుతుండడంతో ఆయనకు పరామర్శించారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన గోపాలరావు కుమారుడు ప్రమాదంలో గాయపడడంతో వారి కుటుంబాలకు పరామర్శించారు. కాగా సరియాపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పిట్ట శ్రీను కూటమి ప్రభుత్వం వలన పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని ఆయనకు భరోసా ఇచ్చారు. రామేశ్వరం సర్పంచ్ మహేష్, కొత్తపల్లి వైసీపీ నాయకులు సింహాచలం, ముత్యాలు,మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఉపాధ్యాయుల తాత్కాలిక సమ్మె విరమణ



సీతంపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని గురుకుల పాఠశాలలు, కళాశాలలో పని చేస్తున్న గెస్ట్ ఉపాధ్యాయులు సమ్మె తాత్కాలిక విరమణ చేయడం జరిగిందని మంగళవారం స్పష్టం చేశారు. గత 41 రోజులుగా ఐటీడీఏ కార్యాలయం ముఖ ద్వారా ఎదుట సమ్మె చేపడుతున్నారు. వీరు డిమాండ్లు పరిష్కరించడానికి సానుకూలంగా గిరిజన శాఖ మంత్రి హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా విరమణ చేయడం జరిగిందన్నారు. వీరి తాత్కాలిక విరమణకు సంఘీభావంగా ఉపాధ్యాయ సంఘాలు మద్దతు పలికారు.

# పెన్షన్‌దారులకు కూటమి ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, డిసెంబర్ 31 ప్రభాతవార్త



లబ్ధిదారులు ఇంటికే వెళ్లి ఒక్కరోజు ముందుగానే పెన్షన్ అందించి వారి కళ్లల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నింపుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్లు టీడీపీ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ అర్హులైన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. అందులో భాగంగా ఒక్కరోజు ముందుగానే అర్హులైన లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛను పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సూపర్‌సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పేదలందరికీ సంక్షేమం అందుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, ననపల కొండయ్య, నాగళ్ల మురళి, సిమ్మ మాధవి, జీడి ప్రసాద్, కూన రాము, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం : వలసల నివారణే లక్ష్యం -టెక్కలి నియోజకవర్గంలో రూ.465 కోట్ల అంచనాతో ఇంటింటికి మంచినీరు-నందిగాం మండలంలో పింఛన్ల పంపిణీ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు

నందిగాం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



తెలుగు ప్రజల నూతన సంవత్సరం ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. నందిగాం మండలం దీనబంధుపురం గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో కలిసి మంగళవారం ఆయన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని, వారి జీవన ప్రమాణాల పెంపునకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో వలసల నివారణ లక్ష్యంగా పనిచేస్తున్నామని, రోడ్డు, రైలు, జల, వాయు మార్గాలలో జిల్లాకు కనెక్టివిటీని పెంచి అన్ని రంగాల్లోనూ ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని సాధించి జిల్లాను అత్యున్నత స్థానంలో నిలబెట్టడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలల్లోనే 1వ తేదీనే పెన్షన్లు ఇస్తున్నామని, అన్న క్యాంటీన్లు పునరుద్ధరించడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మెగా డీఎస్సీ లాంటి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ప్రజాసేవయే పరమావధిగా పనిచేసిన ఎర్రన్నాయుడు ఆశయ సాధన కోసం తమ కుటుంబం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని రామ్మోహన్ నాయుడు అన్నారు.

### రూ.465 కోట్ల ఖర్చుతో టెక్కలి నియోజకవర్గంలో ఇంటింటికి మంచినీరు:



అంతకుముందు బాబాయ్, అబ్బాయి ఇద్దరూ కలిసి పెద్ద తామరపల్లి కూడలి నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మధ్యలో నవగం వద్ద రూ.8.50 లక్షలతో, కల్లాడ వద్ద రూ.4.50 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పింఛన్ల పెంపుతో గ్రామాల్లో పండగ వాతావరణం కనిపిస్తోందని, జనవరి 1న నూతన సంవత్సర వేడుకలకు ఇబ్బంది రాకూడదని ఒక్కరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వంహి తమదని అన్నారు. ఆదివారం ఒకటో తారీకు వచ్చినా, ఇంకేదైనా సెలవు, మరో ఇబ్బంది వచ్చినా ముందు రోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా పేదల కళ్లల్లో ఆనందం నింపేలా పండగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ చేశామని చెప్పారు. ఆర్థిక అసమానతల్లేని సమాజం చూడాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. టెక్కలి నియోజకవర్గంలో రూ.465 కోట్ల ఖర్చుతో ఇంటింటికి మంచినీటి సరఫరాను అందించడానికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. ఆఫ్సోర్ రిజర్వాయర్ నిర్మాణానికి 2014 2019 మధ్య రూ.450 కోట్లు ఖర్చు చేసి సహాయ, పునరావాసం పూర్తి చేస్తే, గత ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. తాజాగా బడ్జెట్లో ఈ ప్రాజెక్టు కోసం రూ.35 కోట్లు కేటాయించామన్నారు. ప్రాజెక్టు పూర్తయితే రెండు మండలాలకు పుష్కలంగా తాగు, సాగునీరు లభిస్తాయని చెప్పారు. తామరపల్లి తూముకొండ మధ్య రెండు లైన్ల రహదారి నిర్మాణానికి గ్రామస్తులంతా సహకరించాలని, ఈ నిర్మాణంలో ఎవరైనా నష్టపోతే వారికి తగు నష్ట పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా హడావుడిగా పనులు మొదలుపెట్టి మధ్యలోనే వదిలేసిందని, గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం టెక్కలి నియోజకవర్గం లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేకపోయిందని దుయబట్టారు. ముందు ముందు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడి వారసులుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరిప్రసాద్, పినకాన అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఏపీటీఎఫ్ 1938 క్యాలెండర్ ఆవిష్కరణ

కవిటి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2025 సంవత్సరం విద్యారంగం మరింత అభివృద్ధిలోకి సాగాలని కవిటి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. ఏపీటీఎఫ్ 1938 వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ మండల విద్యాశాఖ కార్యాలయం కవిటి నందు చేశారు. ఏపీటీఎఫ్ 1938 కవిటి మండల శాఖ ప్రతినిధులు అధ్యక్షులు బి.ధర్మారావు, కార్యదర్శి జి.వంశీ, సీనియర్ కార్యకర్తలు, గౌరవ అధ్యక్షులు బి.రంగారావు, స్టేట్ ఆడిట్ కమిటీ సభ్యులు మొర్రి గోపి, వండి కృష్ణారావు, శ్రీరామ్మూర్తి బిసాయి, భార్గవ్, ప్రకాష్, వెంకటరమణ, కృష్ణచంద్రపాడి, తదితరులు పాల్గొన్నారు.

# యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



జలుమూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నరసన్నపేట మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు టి.సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జనవరి 5, 6, 7, 8 తేదీల్లో కాకినాడలో జరగబోవు స్వర్ణోత్సవ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. యుటిఎఫ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని రాష్ట్రంలో మొనగాడి సంఘంగా వెలుగొందుతుందని ఎన్నో పోరాటాలు ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం పని చేసిందని అటువంటి యుటిఎఫ్‌ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆదరించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి తలమానికంగా ముందున్న సంఘం యుటిఎఫ్అని ఈ మహాసభలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పాఠశాల విద్యాశాఖమంత్రి నారా లోకేష్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు హాజరవుతారని అటువంటి మహాసభలలో ఉపాధ్యాయులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నరసన్నపేట మండల శాఖ అధ్యక్షులు టి.సుధీర్‌కుమార్, ప్రధానకార్య దర్శి కె.ఆదినారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.దమయంతి, ఎ.ఆర్.ఆర్.భూషణరావు, పి.కృష్ణా రావు, పి.తిరుమలరావు, పి.వేణుగోపాలరావు, సిఆర్ఎంటిల జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిరిధర్ పాల్గొన్నారు.

# కొత్తూరులో విస్తృతంగా టీడీపీ నమోదు కార్యక్రమం

కొత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పిలుపు మేరకు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఎమ్మెల్యే సూచనల మేరకు కొత్తూరు మండల ఉపాధ్యక్షులు, తెదేపా నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు నాయకత్వంలో కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు గోగుల చిట్టి బాబు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొత్తూరులో విస్తృతంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. టీడీపీ సభ్యత్వం అనేది పేదలకు భీమాతో సహా జీవితాల్లో ధీమా కలిగిస్తుందని, అలాగే టీడీపీ సభ్యత్వం పేదలకు ఆర్థిక భరోసా అని గోగుల చిట్టిబాబు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శమ్మాన ఉదయ్‌కుమార్, లోతుగెడ్డ వెంకటరమణలు ఉన్నారు.

# మున్సిపాలిటీలో స్వాగత సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రానికి స్వాగతం పలికే తొలి మున్సిపాలిటీకి ప్రవేశించే వాహనదారులకు గమ్యం కూడా తెలియడం లేదని స్వాగత సూచికలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ప్రత్తి విజయ్‌కుమార్ కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోకి ప్రవేశించే ఇరువైపులా గమ్యం చూపిస్తూ స్వాగతం పలికే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్డుకు ఇరువైపులా రాత్రి వేళల్లో వీధిలైట్లు వెలిగించాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి కోరారు. మున్సిపాలిటీలో భవన నిర్మాణాలకు అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ బచ్చు జగన్ కోరారు. పురుషోత్తపురం, రత్తకన్న, బెల్లుపడ మరియు బస్టాండ్‌లలో టాయ్‌లెట్ల నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదించింది. పలు అభివృద్ధి పనులకు దాఖలైన టెండర్లుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

# ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం, కవిటి మండలాల ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పివికె ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఆంధ్రా బాపిస్ట్ చర్చి అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎలియా, ఫెలోషిప్ అధ్యక్షులు ప్రభుదాస్, ఎండిపాల్, ఆంధ్రా బాపిస్ట్ చర్చి ఫాస్టర్ వి.జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త విండ్‌ఫ్రీ మోడల్‌ల ఏసీలకి శామ్‌సంగ్ ప్రతిపాదన

టెక్కలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

భారతదేశపు అగ్రశ్రేణి వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ 2025లో ఒక డజనుకు పైగా ఎయిర్ కండిషనర్ల మోడళ్లను విడుదల చేయాలని యోచిస్తోంది. దక్షిణ కొరియా ఉపకరణాల సంస్థ తన వినియోగదారుల సంఖ్యను విస్తృతం చేసుకోవాలని మరియు పరిశ్రమ నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారతదేశంలో రూమ్ ఏసీ విభాగంలో ప్రాధాన్య బ్రాండ్‌గా మారాలని కోరుకుంటుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. శామ్‌సంగ్ యొక్క కొత్త ఏసీ మోడల్‌లు కంపెనీ యాజమాన్య బెస్పోక్ ఏఐ సొల్యూషన్‌ల ద్వారా అందించబడతాయి. ప్రీమియం ఏసీలను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంటాయన్నారు.

# పేదల కుటుంబాల్లో ఆనందాన్ని నింపిన సీఎం చంద్రబాబు

సంతకవిటి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



పెన్షన్ లబ్ధిదారుడు అకాల మరణం చెందితే చనిపోయిన వ్యక్తి భార్యకి గత ప్రభుత్వం ఆరు నెలలకు ఒకసారి పెన్షన్‌ను మంజూరు చేసేది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నవంబర్ నుంచి భర్త చనిపోయిన 15 రోజుల లోపు పెన్షన్‌కు ధరఖాస్తు చేసుకుంటే 1తేదీకి పెన్షన్ మంజూరు అవుతుంది. మండలం కాకరాపల్లి పంచాయతీ లక్కరాపల్లి గ్రామం తూలుగు అక్కలనాయుడు ఇటీవల కాలంలో మరణించారు. ఆయన భార్య తూలుగు సూరీడమ్మకు పెన్షన్ మంజూరైంది. మంగళవారం సంతకవిటి మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, కాకరాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ బండారు రామకృష్ణ, కూటమి నాయకులతో కలిసి సూరీడమ్మకు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా తూలుగు సూరీడమ్మ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు, రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ మాజీ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు రామారావు, హొంజరాం నీటి సంఘం అధ్యక్షులు వావిలపల్లి సంహాచలం, భావ నారాయణ, తూలుగు వెంకినాయుడు, వావిలపల్లి శ్రీనివాస్, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ : గొట్టాపు వెంకటరమణ

పార్వతీపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండలంలోని నర్సిపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యరకమంలో మంగళవారం ఉదయం సచివాలయం సిబ్బందితో పాటు తెలుగుదేశం మాజీ వైస్ ఎంపిపి కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళి పెన్షన్‌దారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గొట్టాపు వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే బోనెన విజయచంద్ర ఆదేశాల మేరకు తమ గ్రామంలో ఇంటింటికి శెల్లి ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట రపకారం ఒకరోజు ముందే ప్రజలకు పెన్షన్ డబ్బులు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి గొట్టాపు వెంకటరమణతో పాటు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధి బాబుకు పలువురు అభినందనలు



బొబ్బిలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :

లక్ష్మీ జ్యుయలరీస్ అధినేత గ్రంధి బాబుకు ఒక రోజు ముందుగానే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సిబ్బంది, గ్రంధి బందువర్గం ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్యవైశ్యులతో పాటు పాత లక్ష్మి థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన లలితాంబిక సభ్యత్వ నమోదులో రికార్డు

శృంగవరపుకోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఎసి మెంబర్ ప్యానల్ స్పీకర్ కోళ్ళ లలితకుమారి చరిత్ర సృష్టించారు. ఎస్.కోట నియోజకవర్గంలో ప్రస్తుతం 45 వేలకు పైగా టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. అక్టోబర్ 26 నుంచి ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం డిసెంబర్ 30 నాటికి 45 వేకు పైగా సభ్యత్వం నమోదు చేసి కోళ్ల రికార్డు సృష్టించారు. గతంలో జరిగిన సభ్యత్వాల నమోదు కంటే ఈసారి అత్యధిక సంఖ్యలో టీడీపీ నమోదు చేసి కోళ్ల రికార్డు సృష్టించారు. మొత్తం మీద టీడీపీ సభ్యత్వ నమోదులో అతితక్కువ సమయంలో ఎమ్మెల్యే కోళ్ళ రాష్ట్ర జిల్లా స్థాయిలో చరిత్ర సృష్టించారని తెలుస్తుంది.

## డయాలసిస్ బాధితుడుకి ఇంటికి వెళ్ళి పెన్షన్ అందించిన ఎమ్మెల్యే



కొత్తవలస, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నెలా సామాజిక పెన్షన్లను ఇంటి వద్దకే మన కూటమి ప్రభుత్వం పంపిస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఈ నెలో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో స్వయంగా డయాలసిస్ బాధితుడు గొలగాని పోలిరాజు ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో వారికి పది వేలు పెన్షన్ అందించడం జరిగిందని నియోజకవర్గంలో లబ్దిదారులు ఒకరోజు ముందు పండుగ జరుపకున్నట్లు ఆమె తెలిపారు.

## చంద్రబాబునాయుడు డివిజన్ పాలనతో ప్రజలకు మరింత చేరువ

చీపురుపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ పాలనతో కూటమి ప్రభుత్వం ప్రజలకు మరిన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందజేస్తుందని చీపురుపలి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. మంగళవారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజల అదృష్టం మేరకే రాష్టంలో మంచి ప్రభుత్వం వచ్చిందని ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. పేద ప్రజలకు ఇచ్చే పించన్ రెండు వేల నుంచి మూడు వేలు రూపాయలు చేయడానికి జగన్ ప్రభుత్వానికి ఐదేళ్ళపడితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు పాత బకాయిలు మూడు వేలు రూపాయలతో పాటు తరువాత నాలుగు వేలు కలిపి ఇచ్చిన మాట చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ పార్టీ నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులరాజు, శాశ్వత క్రియాశీలక సభ్యత్వాన్ని లక్ష రూపాయలు చెల్లించి తీసుకోవడంతో ఆయనను ప్రతే యకంగా కళా అభినందించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు, మాజీ ఎంపిపి పైల బలరాం, సారేపాక సురేస్‌కుమార్, వెన్నె సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే

కురుపాం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మంగళవారం కురుపాం నియోజకవర్గ కురుపాం మండలం గమ్మ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరితో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి విరేష్ చంద్రదేవ్ పాల్గొని పెన్షను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుడతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటవ తేదీన లబ్దిదారులకు ఇంటి వద్దకి వెళ్ళి పెన్షన్ ఇస్తున్నామని బుధవారం నూతన సంవత్సరం సందర్భం కావడంతో ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నటు ఆమె అన్నారు. సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యఓడుడు కె.కొండయ్య, ఎఎంసి మాజీ చైరమన్ కోలా రంజిత్‌కుమార్, నియోకజవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు బారత్, మాజీ ఎంపిపి రమణమూర్తి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకుఉ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలపై ధ్వజమెత్తిన సభ్యులు

గరివిడి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :



గరివిడి మండల సమావేశంలో పలు సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. అధికార పక్ష నాయకులు కనుసన్నల్లోనే పనులు జరగడంపై వారు మండి పడ్డారు. ఉపాధి, విద్య, వైద్య వ్యవసాయ, వెలుగు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, హౌసింగ్, రెవెన్యూ తదితర శాఖలపై సభ్యులు పలు ప్రశ్నలు సందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎంపిపి మీసాల విజయలక్ష్మి అద్యక్షతన గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో గరివిడి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. వాడి వేడిగా సాగిన సమావేశంలో కోనూరు, కొండపాలెం తదితర గ్రామాట్ల పట్టాలిల్చి స్థలాలు చూపించి రుద్ద చేయడాన్ని సభ్యులు బూడి శ్రీరాములు, లెంక శ్రీరాములు, యడ అప్పారావు తదితర ఆందోళన వ్యక్తం చేశారు. కాపుశంభాంలో 48 ఇళ్లకు సంబందించి పట్టాలు రిజిస్ట్రేషన్ పేరుతో పట్టాలు విఆర్ఓ దగ్గర పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, లబ్దిదారులకు పట్టాలు ఇవ్వకపోవడం దారుణమని కాపుశంభాం పిఎసిఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాముఉనాయుడు ఆక్షేపించారు. వాటిలో 18 పట్టాలకు రిజిస్ట్రేషన్ అయిందన్నారు. పట్టాలు లబ్దిదారులకు ఇవ్వాలని ఆయన కోరారు. కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన సచివాలయ రైతుభరోసా కేంద్రాలు ప్రారంభానికి సిద్దంగా ఉన్నప్పటికీ, రహదారి సమస్య అడ్డంకగా చూపించడంపై ప్రాదేశిక సభ్యులు యడ్ల సూర్యారావు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేయిస్తామని ఉప తహశీల్దార్ పేర్కొన్నారు. చీపురుపలి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పనితీరుపై జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. రోగును చేర్చుకోవడం వైద్యం అందివ్వడంలో సిబ్బంది వైద్యులు అలక్ష్యంగా వ్యవహిరస్తుండటంపై నిండు సభలో ఆయన ఆవేదన చెందారు. ఉపాది పనులు ప్రాధాన్యత క్రమంలో కాకుండా కూటమి నాయకులకి అనుకూలంగా మంజూరు చేయడంపై తాటిగూడ సొసైటీ అధ్యక్షుడు యడ్ల అప్పారావు మండిపడ్డారు. వెదుళ్లవలస ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అద్వాన ఒనగా వైస్ ఎంపిపి గుడివాడ వెంకట శ్రీరాములు నాఉడు, సర్పంచ్ తమ్మినాయుడు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. భోజన నిర్వాహకును తరుచూ మార్చుతుండటంపై కూడా మండి పడ్డారు. గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాలు ఉన్నప్పటికీ ద్రావణం అందివ్వడం లేదని లెంక శ్రీరాములు నాయుడు విద్యాధికారిని ప్రశ్నించారు. కోనూరు జగననన కాలనీకి కొళాయిలు ద్వారా నీటి సరఫరా చేయాలని సర్పంచ్ బూడి కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిడివో సుబ్రహ్మణ్యం, హెచ్‌డిటి దమరసింగి సురేష్, వైస్ ఎంపిపి 2 చిరంజీవి రాజు, తదితర వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



రామభద్రపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎప్పటిలాగానే సాదాసీదాగా జరిగింది. సోమవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గతంలోలాగే స్థానిక సమావేశాల్లో అధికారులు కూడా తమ పందాను మార్చి టీడీపీ నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి సమావేశాన్ని వేదికగా ఉపయోగించుకున్నారు. ముఖ్యంగా రెవెన్యూ పంచాయతీ రాజ్‌శాఖలు వారు తమ తమ పాత బాణీలో టీడీపీ నాయకుల భజనకు ప్రాధాన్యత కల్పిస్తూ మాట్లాడటం గమనార్హం. ఎప్పటిలాగానే ఆయా శాఖల అధికారులు మాట్లాడటం టీడీపీకి చెందిన మామిడివలస ఎంపిటిసి మడక తిరుపతినాయుడు ప్రశ్నించడం, ఆయన ప్రశ్నలకు ఆయనే సమాధానం చెప్పుకోవడం గత సమావేశంలో అడిగాం మూడు నెలలు అయ్యింది అయినా పరిష్కారం కాలేదనడం సరే మరో మూడు నెలలు మీకు సమయం సరిపోతుందా అని సినిమా స్టైల్‌లో ప్రశ్నించడం అందరికీ హాస్యస్పదమైంది. మామిడివలసలో మంచినీటి సరఫరా కోసం సౌర విద్యుత్ ప్రోత్స హంలో ప్రజా ్రతినిధులకు విషయాలు చెప్పండనే మంచి సూచనలు చేసినా ఇరిగేషన్ వ్యాఖ చేపట్టబోయే పనుల్లో మండలంలో మెజారిటీ గ్రామాలు ప్రతిపాదనలు వచ్చిన భూసాయివలస గ్రామంలో గొలుసు చెరువులను కొండబట్టి కాలువ, ఎరకన్న దొర చెరువు పనులను ప్రస్తావించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. విద్యుత్, రెవెన్యూశాఖ పనితీరును మిర్తివలస సర ్పంచ్ మజ్జి రాంబాబు, రొంపల్లి ఎంపిటిసి బవిరెడ్డి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న మంత్రి గుమ్మిడి

పాచిపెంట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పారమ్మ కొండికి బీటి రోడ్డు వేస్తామని వాగ్దానం ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక కోటి 64 లక్షల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణం చేసి మాట నిలబెట్టుకున్న మంత్రి గుమ్మిడి సంద్యారాణి పాచిపెంట మండలం పణుకువలస పంచాయతీ చెరుకుపల్లి గ్రామం నుంచి పారమ్మ కొండ గుడి వరకు సుమారు రెండు కిలోమీటర్లు బీటి రోడ్డు, అర కిలోమీటర్ సిసి రోడ్డును మంగళవారం రాష్ట్ర గిరిజన శాఖ, శివు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా చీపురువలస గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టులో నెలలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నాలుగు నెలల్లో రోడ్డు నిర్మాణం చేపట్టి బీటి రోడ్డు ప్రారంభోత్సవం చేశామనానరు. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమ ప్రభుత్వమని మహిళల కోసం ఉగాది నుంచి ఉచిత బసుస ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట టీడీపీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, రాష్ట్ర టీడీపీ కార్యవర్గ సభ్యుడు సూర్యనారాయణ, పాంచాలి సర్పంచ్ యుగందర్ టీడీపీ సీనియర్ నాయకుటు పి.నరసింగరావు, సి.హెచ్.కనకరాజు, ఎంపిటిసి సభ్యుడు పలె ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ



విజయనగరం, డిసెంబర్ 31 ప్రభాతవార్త :

ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయనగరం మండలం జొన్నవలస గ్రామంలో, విజయనగరం పట్టణం 38వ డివిజన్ బొబ్బాదిపేటలో లబ్దిదారుల ఇంటికి వెళ్ళి పింఛన్లు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు, యశస్విని, పూసపాటి రాజేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తరాంధ్ర తెలగ సమన్వయ సదస్సు

విజయనగరం, డిసెంబర్ 31 ప్రభాతవార్త :



అయ్యన్నపేట సమీపంలో గల జగదాంబ నగర్‌లో ఉత్తరాంధ్ర తెలగ సమన్వయ సదస్సు మంగళవారం జరిగింది. ఉత్తరాంధ్ర తెలగ సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ సందర్భంగా పాల్గొన్నారు. తెలగ కుల హక్కుల సాధన అభివృద్ధి దిశగా పని చేయాలని ఈ సదస్సులో నాయకులు నిర్ణయించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. విజయనగరం అయ్యన్నపేట జగదాంనగర్‌లో మంగళవారం ఉత్తరాంధ్ర తెలగ సమన వ్యయ సదస్సు జరిగింది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి తెలగ సంక్షేమ సంఘాల ప్రతినిదులు నాయకులు ఈ సదస్సులో పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెగల సంక్షేమం సంఘం అధ్యక్షులుగా ఎ.మురళీకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మిరాకిల్ అధినేత లోకం ప్రసాద్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా తెలగ కులస్తులు అన్యాయానికి గురవుతున్నారని ఉత్తరాంధ్ర జిల్లాల్లో వెనుకబడి ఉన్న తెలగ కులస్తులకు రిజర్వేషన్లు పునరుద్దరించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యలపై ఉత్తరాంధ్ర జిల్లాల తెలగ సమన్వయ సంఘం ఐక్యంగా పోరాటం చేస్తుందన్నారు. సంఘం అధ్యక్షుడు ఎజ్జు మురళీకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న తెలగ కులస్తులను ఏకతాటిపైకి తెచ్చి సమస్యలపైఔ పోరాటం చేయాలన్నది తమ అబిమతమని పేర్కొన్నారు. తరుచూ సమన్వయ సమావేశాలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేసి సమస్యలపై పోరాటం సాగిస్తామని పేర్కొనాఏరు. శ్రీకాకుళం జిల్లా ప్రతినిధి అజిత్‌కుమార్, విశాఖ జిల్లా ప్రతినిధి రవీంరద ఠాగూర్ జిల్లాల సంఘాల ప్రతినిదులు నాయకులు ఈ సమన్వయక సదస్సులో పాల్గొన్నారు.

## జయద్వని చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ

బొబ్బిలి:డిసెంబర్31ప్రభాతవార్త:

స్థానిక జయద్వనిచారిటిబుల్‌ట్రస్ట్‌ఆద్వర్యంలో పేదలుకు బట్టలు పంపిణీ చైర్మన్ కోటసూర్యనారాయణ అద్యక్షతని నిర్వహించారు. బొబ్బిలి మండలం సియోనువలసగిరిజన గ్రామంలో, సితానగరం మండలం ఇందిరమ్మ కాలనీలో 50మంది పేదలకు బట్టలు పంణీ చేసారు. మనకు తోచినంత పేదలకు సహాయం చేయడంతో ఆదేవుడు నాకు సృప్తి కలుగుతుందని అన్నారు.

## అభివృద్ధి పథంలో మున్సిపాలిటీ

పార్వతీపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాబోయే కాలంలో మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడపడమే తమ ధ్యేయమని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా కమిషనర్ విలేకర్లతో మాట్లాడుతూ అభివృద్ధి కోణంలో మున్సిపాలిటీ పరంగా తాము తీసుకునే చర్యలు తీసుకుంటున్న చర్యలపై వివరంచారు. ముఖ్యంగా మంచినీటి సమస్యను తీసుకుంటే రాబోయే 30 సంవత్సరాలకు ప్రణాళికతో పట్టణానికి మంచినీటి ఎద్దడి లేకుండా 64 కోట్లతో టెండర్లు పిలవడం జరిగిందని, ప్రస్తుతానికి సర్వే జరుగుతుందని తరువాత పని ప్రారంభమవుతుందని అనా న్నరు. జగన్నాథపురం లో గల యుపిహెచ్ భవన మరమ్మతుల పని పది లక్షలతో పూర్తి చేయడం జరిగిందన్నారు. మహిళా సంఘాలకు 2024 సంవత్సరం ఏప్రిల్ ఉంచి ఇప్పటి వరకు 234 సంఘాలకు 25 కోట్ల 65 లక్షల రూపాయలు బ్యాంకు లింకేజి రూపంలో రునాలు ఇవ్వటం జరిగిందన్నారు. దివ్యాంగులకు పెన్షన్ రూపంలో 4868 మందికి రెండు కోట 14 లక్షల 56 వేల రూపాయలు నెలవారి పెన్షన్ రూపంలో పెంచడం జరుగుతుందన్నారు.

## విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ

నెల్లిమర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త

విద్యార్దులు మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ సూచించారు. సంకల్పం ప్రచార ర్యాలీ కార్యక్రమం మంగళ వారం నెల్లిమర్లలో విద్యార్దులతో నిర్వహించారు. ఈ ర్యాలీని సిఐ జెండ ఊపి లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర ్బంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్దాలకు విద్యార్దులు అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఇందుకు సంబంధించి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్దులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ ఎంఇఓలో ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్, పాఠశాల హెచ ఎం ఆనందమూర్తి, ఆదిత్య పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్దులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## చందక సూరిబాబుకు ఆర్థిక సహాయం

విజయనగరం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రామతీర్థంలో శ్రీరాముని విగ్రహం ధ్వంసం దుర్ఘటన జరిగిన సంఘటన నేపథ్యంలో బాదితుడైన రామతీర్థం చెందిన చందక సూరిబాబు ప్రస్తుతం అనారోగ్య కారణంగా బాధపడుతున్నందున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఐదు లక్షల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మంజూరు చేయించడం జరిగింది ఈ సందర్భంగా సదరు చెక్కును చందక సూరిబాబు చెక్కును పోలిట్ బ్యూరో సభ్యులు మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ అధ యక్షుడు కిమిడి నాగార్జున, శాసనసభ్యులు కోళ్ళ లలితకుమారి, బేబినాయ, ఎపి మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పార్లమెంటు పార్టీ ప్రదాన కార్యదర్వి ఐవిపి రాజు తదితరులు పాల్గొన్నారు. కార యకర్తలను గుర్తించి ఆర్థిక సాయం చేసిన ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి ఎస్ఎంసిలు కృషి చేయాలి

నెల్లిమర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త

పాఠశాలల అభివృద్ధికి మేనేజ్‌మెంటు కమిటిలు కీలక పాత్ర పోషించాలని ఎస్ఎంసిల శిక్షణా కార్యక్రమం రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నగర పంచాయితీలోని జరజాపుపేట ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి కమిటిలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం మంగళ వారం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతినిధులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుల విధులు, బాధ్యతలు, బాలల హక్కులు, చట్టాలు, ప్రజల భాగస్వామ్యం, సామాజిక తనిఖీ, సమావేశాల నిర్వహణ, ప్రాధాన్యం ఇవ్వాల్సిన అంశాలుపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి 146 మంది హాజరయ్యారు. ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్య నారాయణ మూర్తి, ఈపు విజయ్ కుమార్‌లు కోర్సు డైరెక్టర్‌లుగా వ్యవహరించారు. రిసోర్స్ పర్స న్‌లుగా ఆకుండి కిరణ్ కుమార్, కౌలూరు రాజేష్; వాసుదేవా చార్యులు వ్యవహరించారు. జరజాపు పేట పాఠశాల హెచ్‌ఎం రేవల్ల ఆదినారాయణ హాజరయ్యారు. సిఆర్‌పిలు మొయిద అచ్చిం నాయుడు, గరుగుబిల్లి లక్ష్మణరావు, బి.వెంకటరమణ, ఎం.రేవతి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



























తెర

మమత ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్లో ఆమని ప్రధాన పాత్రలో మమత సమర్పించు చిత్రం 'బ్రహ్మాండ' చిత్ర సహనిర్మాత దాసరి మమత మాట్లాడుతూ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫైనల్ మిక్సింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఆడియోను రిలీజ్ చేస్తామని చెప్పారు, నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించాడు. మా దర్శకుడు రాంబాబు ఇప్పటివరకు ఎవరు చూడని చత్తీస్గడ్, కర్ణాటక లొకేషన్‌లలో సినిమాను చిత్రీకరించాం ముఖ్యంగా ఆమని, బలగం జయరాం కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము

# 'బ్రహ్మాండ' రిలీజ్‌కు సిద్ధం!



అని చెప్పారు. ఆడియో రిలీజ్ అవ్వగానే సినిమా విడుదల చేస్తామని అన్నారు. చిత్ర దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యంలో వారి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న చిత్రం ఇది. ఒగ్గు కథ తెలంగాణ జానపద కళారూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఈ చిత్రకథ, స్క్రీన్ ప్లే ప్రేక్షకులను తప్పకుండా రంజింప చేస్తుంది. యాక్షన్స్ అన్ని డివోషనల్ థ్రిల్లింగ్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ వచ్చే విధంగా ఉంటాయి.

నటీనటులు : ఆమని, బలగం జయరాం, కొమరక్క బన్నీ రాజు, కనీకావాద్య, చత్రపతి శేఖర్ అమిత్, దిల్ రమేష్, ప్రసన్నకుమార్, దేవిశ్రీ కర్ణానందం తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' పొంగల్ సాంగ్ రిలీజ్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' మొదటి రెండు పాటలు చార్ట్ బస్టర్ కావడంతో థర్డ్ సింగిల్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. కాన్సెప్ట్ వీడియో, ప్రోమో థర్డ్ సింగిల్ కోసం చాలా క్యురియాసిటీని క్రియేట్ చేసింది. ఫైనల్ గా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫెస్టివ్ బ్యాంగర్ థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన ఈ ట్రాక్ పొంగల్ స్ఫూర్తిని క్యాప్చర్ చేసింది. వెంకటేష్, మైపిలో రోహిణి సోరట్, భీమ్స్ సిసిరోలియో ఎనర్జిటిక్ వోకల్స్‌తో అదరగొట్టారు. భీమ్స్ దీరి అవతార్ ఆలాపనతో పాట ప్రారంభమైయింది, జనవరి చలి వాతావరణం, రంగోలీ వంటి సంక్రాంతికి ముందు జరిగే ఉత్సవాలతో సీన్‌ని అద్భుతంగా సెట్ చేసింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి పండుగను ఘనంగా జరుపుకుంటూ ఫ్రేమ్‌లోకి అడుగుపెట్టినప్పుడు ఎనర్జీ అదిరిపోయింది. ఈ పాట రూరల్ పొంగల్ వేడుకలను అందంగా ప్రజెంట్ చేసింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం పండగ ప్రాముఖ్యతను, ఐక్యత, వేడుకలను అద్భుతంగా వర్ణించింది.

వెంకటేష్ ఎలక్ట్రిఫైయింగ్ పెర్ఫార్మెన్స్ ట్రాక్‌కి ఎనర్జిటిక్ టచ్‌ని యాడ్ చేసింది, వెంకటేష్, భీమ్స్ సిసిరోలియో, మయిపిలో రోహిణి సోరట్‌లు తమ డైనమిక్ వోకల్స్ ఆకట్టుకున్నారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ అద్భుతమైన పండుగ మూడ్‌కు పెర్ఫెక్ట్‌గా వుంది, వెంకటేష్, ఇద్దరు హీరోయిన్స్ సాంప్రదాయ వస్త్రధారణలో ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అదరగొట్టారు. గ్రామీణ సంస్కృతిని వర్ణించే గ్రాండ్ సెట్, సాంగ్‌కి కలర్ ఫుల్ వైబ్‌ని యాడ్ చేసింది, పొంగల్



ఉత్సవాల్లో ఆడియన్స్‌ని ముంచెత్తుతుంది. గ్రాండ్ ప్రొడక్షన్ డిజైన్‌తో కూడిన ఈ ట్రాక్ పర్ఫెక్ట్ పొగల్ సాంగ్‌గా సీజన్‌కు సరైన టోన్‌ను సెట్ చేస్తుంది. ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎ.ఎస్.ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. తమ్మిరాజు ఎడిటర్, స్క్రీన్ ప్లే: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ. యాక్షన్ సన్నివేశాలకు రియల్ సతీష్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా గ్రాండ్ గా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్ మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి.

# పోకిరి నుంచి 'నా గుండె జారిపోయిందే' సాంగ్ లాంచ్



వరుణ్ రాజ్ స్వీయ నిర్మాణంలో, ఆయన హీరోగా నటిస్తున్న సినిమా పోకిరి. ఈ సినిమాలో మమతా హీరోయిన్ కాగా, వికాస్ దర్శకులు. వరుణ్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా, ఈ సినిమాలో నుంచి మొదటి పాటని విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్ర యూనిట్ సినిమా గురించి విశేషాలు పంచుకున్నారు. హీరోయిన్ మమత మాట్లాడుతూ, "ఇది నా ఫస్ట్ ఎక్స్పీరియన్స్. డైరెక్టర్ వికాస్ గారికి, వరుణ్ గారికి థాంక్స్. ఈ సినిమా గురించి చెప్పాలంటే యూనిటీ గుర్తొస్తుంది. ఇదొక మంచి సినిమా. అందరూ ఈ సినిమా ని ఆదరించాలని కోరుకుంటున్నాను." అన్నారు.

డైరెక్టర్ వికాస్ మాట్లాడుతూ, మేము స్టోరీ లైన్ రాసుకున్నప్పటి నుంచి పోకిరి అనే టైటిల్ అనుకున్నాం. వేరే టైటిల్స్ పెడదాం అనుకున్నా పోకిరినే సెట్ అవుతుందని ఈ టైటిల్ సెట్ చేసుకున్నాం. కథ రాసుకున్నప్పటి నుంచి ఈ సినిమా మీద చాలా కేర్ తీసుకున్నాం. ఈ సినిమా బాగా హిట్ అవుతుందని నమ్ముతున్నాం" అన్నారు. హీరో, నిర్మాత వరుణ్ రాజ్ మాట్లాడుతూ, ఈ సినిమా తో గట్టిగా హిట్ కొడతాం. ఈ సినిమా హిట్ అవుతుందని మాకు కాన్ఫిడెన్స్ ఉంది. నేను పవన్ కళ్యాణ్ అభిమానిని. నేను చిరంజీవికి మహేష్ బాబుకి కూడా అంతే అభిమానిని. ఈ సినిమా టైటిల్‌లోనే దమ్ముంది. పోకిరికి ఓనర్ మహేష్ బాబు. మేమంతా అభిమానులం అంతే!

మ్యూజిక్ డైరెక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి పని చేయడం చాలా సంతోషంగా ఉంది. నేను మాట్లాడటం కన్నా నా మ్యూజిక్ మాట్లాడితే బాగుంటుంది అని ఆశిస్తున్నాను. మా సినిమా హిట్ అవుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. బ్యానర్: రాజా మూవీస్, టైటిల్: పోకిరి, దర్శకుడు: వికాస్, నిర్మాత: వరుణ్ రాజు, సమర్పకులు: ప్రమోద్ రాజు, బ్యానర్ : రాజుల మూవీస్, హీరో: వరుణ్ రాజు, హీరోయిన్: మమతా రెడ్డి, సంగీతం: ఉదయ్ కిరణ్, గిరీ, కెమెరా: వెంకీ, వంశీ నటీనటులు: చిత్రమ్ శ్రీను, సూర్య, గంగవ్వ, బెనర్జీ, సత్య ప్రకాష్ తదితరులు. పి ఆర్ ఓ : మధు విఆర్.




# 'బాపు' ఫస్ట్ లుక్ లాంచ్



కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ తన మూడవ ప్రొడక్షన్‌ని అనౌన్స్ చేసింది, ఇది డార్క్ కామెడీ డ్రామా, హ్యూమర్, ఎమోషన్స్ యూనిక్ బ్లెండ్‌తో ప్రేక్షకులను అలరించనుంది. బ్రహ్మాజీ లీడ్ రోల్స్‌లో ఒకరుగా నటిస్తున్న ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కథలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈరోజు హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి 'బాపు' ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. పోస్టర్‌లో హాయిగా డైనింగ్ చైర్‌లో కూర్చున్న ఓ తండ్రి చుట్టూ ఒక కుటుంబం గుమిగూడి, అతనికి ఇష్టమైన వంటకాలను వడ్డించడం కనిపిస్తోంది, ఫ్యామిలీ మెంబర్స్ డిఫరెంట్ ఎక్స్ప్రెషన్స్‌తో కనిపించడం ఆసక్తికరంగా వుంది. బాపు నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఓ వ్యవసాయ కుటుంబం యొక్క ఎమోషనల్ జర్నీగా వుంటుంది. ఓ కుటుంబ సభ్యుడు ఇతరుల మనుగడ కోసం తమ జీవితాన్ని త్యాగం చేయవలసి వచ్చినప్పుడు ఫ్యామిలీ డైనమిక్స్ ఎలా మారుతుందో డార్క్ కామెడీ, హ్యూమర్, ఎమోషనల్ గా హత్తుకునే నెరేటివ్ తో సినిమా ఉండబోతోంది.

కొంత గ్యాప్ తర్వాత బ్రహ్మాజీ లీడ్ రోల్ లో నటించడంతో 'బాపు' పై ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. బ్రహ్మాజీతో పాటు ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, అవసరాల శ్రీనివాస్ వంటి అనుభవజ్ఞులైన నటులను కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ మంచి ఎమోషనల్ ఇంపాక్ట్ తో ఉంటుంది.

ఈ చిత్రానికి వాసు పెండెం డీవోపీగా పని చేస్తున్నారు. ఆర్ఆర్ ధృవన్ మ్యూజిక్ అందిస్తున్నారు. అనిల్ ఆలయం ఎడిటర్. డార్క్ హ్యూమర్, ఎమోషనల్ డెప్త్, ప్రతిభావంతులైన నటీనటులు కలయికలో వస్తున్న ఈ చిత్రం అందరినీ అలరించేలా ఉంటుంది.

నటీనటులు: బ్రహ్మాజీ, ఆమని, అవసరాల శ్రీనివాస్, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఎగుర్ల, రాచ రవి, గంగవ్వ.
నిర్మాతలు: రాజు, సిహెచ్. భాను ప్రసాద్ రెడ్డి,
రచన, దర్శకత్వం: దయా,
సంగీతం: ఆర్ఆర్ ధ్రువన్, సినిమాటోగ్రఫీ: వాసు పెండెం, ఎడిటింగ్: అనిల్ ఆలయం, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీపాల్ మాచర్ల లిరిక్స్: శ్యామ్ కాసర్ల
కాస్ట్యూమ్ డిజైనర్: మైథిలి సీత
పీఆర్వో: వంశీశేఖర్,
పబ్లిసిటీ డిజైన్: వివేక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భరత్ రెడ్డి.

# అభిమానులకు రాకింగ్ స్టార్ యష్ హృదయపూర్వక లేఖ...

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి



రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. అభిమానులకు తన హృదయంలో ప్రత్యేకమైన స్థానం ఇచ్చిన ఈయన వారికి ఓ ప్రత్యేకమైన లేఖను రాశారు. ఈ ఏడాది ముగుస్తున్నందున అందరూ వేడుకలను నిర్వహించుకునే వారు, అలాగే తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకునే అభిమానులు అందరూ ఆరోగ్యం, భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలని యష్ లెటర్‌లో పేర్కొన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనటం కంటే అభిమానులు వారి గొప్ప లక్ష్యాలను చేరుకుంటున్నారని తెలిసి ఎంతో ఆనందపడుతున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. యష్ తన అభిమానులను ఉద్దేశించి రాసిన హృదయపూర్వక లేఖలో ప్రేమను వ్యక్త పరిచే విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను ఆయన గుర్తు చేసుకున్నారు.

ఈ ఏడాది ప్రారంభంలో యష్ పుట్టినరోజు సందర్భంగా.. కర్ణాటకలో గదగ్ జిల్లాలో ముగ్గురు అభిమానులు భారీ కటౌట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో యష్ ప్రమాదంలో చనిపోయిన అభిమానుల కుటుంబాలను ప్రత్యేకంగా వెళ్లి కలిసి నివాళులు అర్పించటమే కాకుండా, ఆ కుటుంబాలకు మద్దతుగా ఉంటామని తెలియజేశారు. ఈ ఘటన తర్వాత తనకు బ్యానర్స్‌ను కట్టటం, ప్రమాదకరమైన బైక్ చేజింగ్‌ల్లో పాల్గొనటం, నిర్లక్ష్యపు సెల్ఫీలు తీసుకోవటం మానుకోవాలని యష్ అభిమానులకు రిక్వెస్ట్ చేశారు. ఇలాంటి చర్యలు చేయటమనేవి.. నిజమైన అభిమానాన్ని చూపినట్లు కాదని ఆయన పేర్కొన్నారు.

మీరు నా నిజమైన అభిమాని అయితే మీ పనిని మీరు శ్రద్ధగా చేయండి, మీ జీవితం మీదే, సంతోషంగా ఉండండి, విజయవంతంగా ముందుకెళ్లండి అని మీడియాలో తన అభిమానులకు యష్ రిక్వెస్ట్ చేశారు. 2019లో ఓ అభిమాని యష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ని కలవాలనుకుని, కలవలేకపోయారు. దీంతో సదరు అభిమాని ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. ఆ సందర్భంలోనూ ఇలాంటి చర్యలు సరైనవి కావని అభిమానులకు యష్ విజ్ఞప్తి చేశారు. త్వరలోనే తన పుట్టినరోజు రానున్న సందర్భంగా ఈసారి యష్, తన అభిమానుల భద్రతకోసం ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. వారు సురక్షితంగా ఉండటమే తనకు లభించిన గొప్ప బహుమతి అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. యష్ ప్రస్తుతం టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్ సినిమా చేస్తున్నారు. ఈ భారీ ప్రతిష్టాత్మకమైన ఎంటర్‌టైనర్‌ను కె.వి.ఎన్.ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్ పై గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో వెంకట్ కె.నారాయణ, యష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'భైరవం' ఫస్ట్ సింగిల్ 'ఓ వెన్నెల' 3న రిలీజ్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి.

ఇప్పుడు మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌నికి స్టార్ట్ చేస్తున్నారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా'భైరవం' ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ జనవరి 3న రిలీజ్ చేస్తున్నారు. సాంగ్ ఎనౌన్స్ మెంట్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ అండ్ మ్యాసీ అవతార్‌లో కనిపించడం అదిరిపోయింది. అదితి శంకర్ పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకున్నారు. పోస్టర్‌లో ప్రజెంట్ చేసిన మాస్ డ్యాన్స్ మూమెంట్ కట్టిపడేసింది. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.



# స్టన్నింగ్ లుక్స్‌లో యంగ్ బ్యూటీ..

నేచురల్ స్టార్ నాని నటించిన 'కృష్ణగాడి వీర ప్రేమ గాథ' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన మెహ్రీన్ పిర్జాదా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ బ్యూటీ.. తన ఫస్ట్ మూవీతోనే మంచి ఫేమ్ తెచ్చుకుంది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా 'మహానుభావుడు', 'రాజా ది గ్రేట్', 'జవాన్', 'ఎఫ్2', 'కవచం', 'ఎంత మంచివాడవురా', 'అశ్వత్థామ', 'మంచి రోజులు వచ్చాయి', 'ఎఫ్3' వంటి సినిమాల్లో నటించి అలరించింది. కానీ అనుకున్నంత స్టార్ డమ్ అయితే రాలేదు. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ఎంగేజ్‌మెంట్ చేసుకుని షాక్ ఇచ్చింది ఈ అమ్మడు. కానీ కొన్ని నెలలకే నిశ్చితార్థం క్యాన్సిల్ అయిందని ప్రకటించింది. ఆ తర్వాత బక్క చిక్కిపోయి కనిపించిన ఈ భామ ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వస్తోంది. ప్రస్తుతం సినిమా ఆఫర్లు లేక సోషల్ మీడియాకే పరిమితం అయింది. అక్కడ నిత్యం లేటెస్ట్, హాటెస్ట్ ఫొటోలు షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా మెహ్రీన్ తన ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. అందులో రెడ్ కలర్ డ్రెస్‌లో హాట్ లుక్స్‌తో ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక వీటిని చూసిన నెటిజన్లు వావ్ లుకింగ్ లైక్ ఎ హాట్ మిర్చి అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

1-1pg10.qxd:1-1pg10.qxd 1/1/02 6:23 AM Page 1



# ఖేల్ రత్నకు నా పేరు పరిశీలించండి

## -భారత్ అగ్రశ్రేణి ఆర్చర్ జ్యోతి సురేఖ



**ఢిల్లీ:** దేశ అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డుకు తన పేరును పరిశీలించాలని భారత అగ్రశ్రేణి ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మండవీయకు సురేఖ లేఖ రాసింది. ఆర్చరీ ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ స్వర్ణ పతకాలతో అత్యంత అరుదైన రికార్డును సురేఖ సొంతం చేసుకుంది. ప్రపంచ ఆర్చరీ చరిత్రలో ఈ ఘనత సాధించిన మూడో క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది.గత 14 ఏళ్లుగాఆర్చరీలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ తాను 62 పతకాలు సాధించినట్లు ఆ లేఖలో పేర్కొంది. ఆసియా క్రీడల్లో 5 బంగారు పతకాలు గెలిచానని, అలాగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 8 పతకాలే కాకుండా, ప్రపంచ క్రీడలు, ప్రపంచ కప్‌లలో మరెన్నో పతకాలు సాధించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది 2024 కాంపౌండ్ విభాగంలో రెండో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిపింది. ఖేల్ రత్న పురస్కారం కోసం కొన్నేళ్లుగా దరఖాస్తు చేసుకుంటున్నానని, నిబంధనల ప్రకారం అత్యధిక పాయింట్లు కలిగి ఉన్నప్పటకీ తుది జాబితాలో తన పేరు ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. గత నాలుగేళ్ల కు సంబంధించి 2020 నుండి 2024లో చేసిన ప్రదర్శనలకు గాను తనకు 132 పాయింట్లు ఉన్నాయని వివరించింది. ఈ పాయింట్ల ప్రకారం ఖేల్ రత్న జాబితాలో కచ్చితంగా అగ్రస్థానంలో ఉంటానని భావిస్తున్నట్లు పేర్కొంది. ఆర్చరీలో మరెవరికీ ఖేల్ రత్న పురస్కారం లభించ లేదన, ఈ అవార్డు లభిస్తే భారత్ ఆర్చరీకి మంచి ప్రోత్సాహం దక్కినట్లవుతుందని జ్యోతి సురేఖ కేంద్ర మంత్రికి పంపిన లేఖలో తెలిపింది.

# ఖేల్ రత్న లిస్టులో మనూభాకర్..



**ఢిల్లీ:** మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు నామినీల జాబితాలో డబుల్ ఒలింపిక్ పతక విజేత, షూటర్ మను భాకర్‌పేరు లేకపోవడం వివాదాస్పదమైన నేపథ్యంలో కేంద్రం తన కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించడం ద్వారా ఆమె పేరును దేశ అత్యున్నత క్రీడా గౌరవానికి నామినేట్ చేయాలని నిర్ణయించింది. ఖేల్‌రత్న పేర్లను కేంద్రం ఇప్పటివరకూ బయటపెట్టకపోయినా మీడియాలో జరుగుతున్న చర్చ మాత్రం క్రీడాశాఖకు తలనొప్పిగా మారింది. దేశ క్రీడారంగంలో అత్యున్నత పురస్కారమైన మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఈ ఏడాది నామినీల నుంచి కేంద్రం పేర్లు ఆహ్వానించింది. అయితే ఇందులో ఈ ఏడాది పారిస్ ఒలింపిక్స్ లో రెండు మెడల్స్ తో సత్తా చాటుకున్న షూటర్ మనూ భాకర్‌ను ఖేల్‌రత్న అవార్డుకు పరిగణనలోకి తీసుకోకపోవడంతో తీవ్రవిమర్శలు వెల్లువెత్తాయి. తన కుమార్తె ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు దరఖాస్తు చేసుకుందని ఆమె తండ్రి ఓవైపు చెప్తుంటే, కేంద్రం మాత్రం తన వద్దకు నామినేషన్ రాలేదని చెప్పడం మొత్తం వివాదానికి కారణమైంది. ఖేల్ రత్న కోసం సిఫార్సు చేసిన అథ్లెట్ల జాబితా నుండి మనూను తొలగించడంతో మొదలైన వివాదం కేంద్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. కేంద్రం తీరుపై అన్ని వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ముఖ్యంగా ఒలింపిక్స్‌లో 2మెడల్స్ కొట్టాక కూడా తన కుమార్తెను ఇలా ట్రీట్ చేస్తారా అంటూ మనూభాకర్ తండ్రి వేసిన ప్రశ్న కేంద్రాన్ని ఇరుకునపెట్టింది. దీంతో సుమోటోగా మనూభాకర్ పేరును ఖేల్ రత్న అవార్డుల జాబితాలోకి తీసుకోవాలని కేంద్రం భావిస్తోంది. ఇక పారిస్ ఒలింపిక్స్ 2024లో మహిళల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి పతకాలు సాధించిన మనూభాకర్ చరిత్ర సృష్టించింది. ఒలింపిక్ క్రీడలలో అత్యుత్తమ భారతీయ అథ్లెట్లలో ఒకరిగా మనూ రికార్డుల్లోకి ఎక్కింది. హర్యానాలోని ఝుజ్జర్ జిల్లాకు చెందిన 22 ఏళ్ల మనూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ఒకే ఒలింపిక్ ఈవెంట్ లో ఇలా రెండు మెడల్స్ సాధించిన ఏకైక క్రీడాకారిణిగా నిలిచింది.

# 2025లో.. టీమిండియా బిజీబిజీ

## ఆసిస్‌తో 3 నుండి తొలి మ్యాచ్

## ఇంగ్లండ్, బంగ్లాదేశ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలతో సిరీస్

**ఢిల్లీ:** నూతన సంవత్సరం 2025లో టీమిండియా బిజీ బిజీ కానుంది. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమితో 2024 సంవత్సరాన్ని ముగించిన భారత్ జట్టు, సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగే ఐదో టెస్టుతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించనుంది. కొత్త ఏడాదిలో టీమిండియా ఆడే మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఈ షెడ్యూల్ ప్రకారం టీమిండియా కొత్త ఏడాదిలో టీ20 కోల్‌కతా, 25న రెండో టీ20 చెన్నై, 28న మూడో టీ20 రాజ్‌కోట్, 31న నాలుగో టీ20 పూణే, ఫిబ్రవరి 2న ఐదో టీ20 ముంబైలో ఇంగ్లడ్‌తో మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 6న తొలి వన్డే నాగపూర్‌లో, 9న రెండో వన్డే కటక్‌లో, 12న మూడో వన్డే అహ్మదాబాద్‌లో నిర్వహిస్తాయి. ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ అనంతరం భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ (వన్డేలు) ఆడుతుంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 20న దుబాయ్‌లో ఇండియా-బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో టీమిండియా తలపడనుంది.. గ్రూప్ దశలో ఫలితాల ఆధారంగా ఛాంపియన్స్ ట్రోఫీలో తదుపరి మ్యాచ్‌లైన సెమీస్, ఫైనల్ ఉంటాయి. కాగా



ఇంటర్నెషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే కీలక మ్యాచ్‌లతోపాటుగా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్; దక్షిణాఫ్రికాలతో కూడా సిరీస్‌లు ఆడాల్సి ఉంది. అయితే ఈ సిరీస్‌లకు సంబంధిన షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. సిడ్నీలో ఆస్ట్రేలియాతో వచ్చే ఏడాది జనవరి 3 నుండి ప్రారంభమవుతున్న కొత్త ఏడాది టెస్టు 7వ తేదీ వరకూ సాగనుంది.. అనంతరం భారత్ జనవరి 22వ తేదీ నుండి ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడుతుంది.. ఐదు టీ20లు, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం ఇంగ్లండ్ భారత్‌లో పర్యటించనుంది. జనవరి 22న తొలి మార్చి 14 నుండి మే 25 వరకూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 జరుగుతుంది. తదుపరి ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం భారత్ ఇంగ్లండ్‌లో పర్యటిస్తుంది. ఈ సిరీస్ జూన్ 20న మొదలవుతుంది. ఈ షెడ్యూల్ జూన్ 20 నుండి 24 వరకూ తొలి టెస్టు లీడ్స్‌లో, జూలై 2 నుండి 6 వరకూ రెండో టెస్టు బర్మింగ్హమ్‌లో,10 నుండి 14 వరకూ మూడో టెస్టు లండన్‌లోని లార్ట్స్, 23 నుండి 27 వరకూ నాలుగో టెస్టు మాంచెస్టర్‌లో, 31 నుండి అగస్టు 4 వరకూ ఐదో టెస్టు లండన్, కెన్నింగ్‌స్టన్ ఓవల్‌లో మ్యాచ్‌లు జరగనున్నాయి.



# లోపాలే టీమిండియా వైఫల్యం

## గైడింగ్ లేమి, చెత్త ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో ఫెయిల్యూర్

**ఢిల్లీ:** సరైన గైడెన్స్‌లేకపోవడం, పేలవ బ్యాటింగ్‌తో పాటు చెత్తనిర్ణయాలు, రిషభ్‌పంత్ నిర్లక్ష్యం షాట్ టీమిండియా ఓటమిని శాసించింది. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా పేలవ ప్రదర్శనతో ఈ విషయం స్పష్టమైంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీతోపాటు కేఎల్ రాహుల్ వైఫల్యం టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది. ఆసీస్ 474 పరుగుల భారీ స్కోర్ చేసిన ఈ పిచ్‌పై భారత బ్యాటర్లు తీవ్రంగా తడబడ్డారు. ఆసీస్ టాప్4 బ్యాటర్లు 50 ప్లస్ రన్స్ చేస్తే.. భారత టాప్4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ మినహా ఎవరూ రాణించలేదు. జైస్వాల్, కోహ్లీ ఆచితూచి ఆడి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ అనసవరం పరుగు కోసం ప్రయత్నించి జైస్వాల్ రనౌటవ్వడం టీమిండియా కొంపముంచింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. లోయరార్డర్‌లో నితీష్ కుమార్ అద్భుత శతకంతో పాటు, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీతో టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కి మ్యాచ్ రేసులోకి వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ యశస్వి జైస్వాల్ మినహా మరే బ్యాటర్ రాణించలేదు. టాప్4 బ్యాటర్లలో యశస్వి జైస్వాల్‌కు అండగా మరో బ్యాటర్ రాణించినా ఫలితం మరోలా ఉండేది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో నిరక్ష్యపు షాట్ ఆడిన రిషభ్ పంత్, రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే తప్పిదం చేశాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి ఓపికగా బ్యాటింగ్ చేసిన రిషభ్ పంత్ మ్యాచ్‌ను డ్రా దిశగా నడిపించాడు. ఈ ఇద్దరి బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్ భారత్ గట్టెక్కినట్లేనని అంతా అనుకున్నారు. 104 బంతులు ఆడిన రిషభ్ పంత్ 103 బంతులు చాలా ఓపికగా బ్యాటింగ్ చేశాడు. ఊరించేలా బంతులేసి సహనం కోల్పోలేదు. అయితే ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో అనవసరపు షాట్ ఆడి వికెట్ పారేసుకున్నాడు. ఈ తప్పిదం టీమిండియా ఓటమిని శాసించింది. మరో 15-20 ఓవర్ల వరకు రిషభ్ పంత్ ఓపికగా బ్యాటింగ్ చేసుంటే ఓటమి తప్పించుకునేది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో భారత పేసర్ల అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు 91 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి 150 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. ఈ పరిస్థితుల్లో యశస్వి జైస్వాల్ చేతుల్లోకి వచ్చిన మూడు క్యాచ్‌లను నేలపాలు చేశాడు. ఈ అవకాశాలతో చెలరేగిన మార్నస్ లబుషేన్, ప్యాట్ కమిన్స్ భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఆసీస్ తక్కువ స్కోర్‌కే పరిమితమయ్యేది. అప్పుడు భారత్ ముందు తక్కువ లక్ష్యం ఉండి గెలవడానికి ఆస్కారం ఉండేది.ఈ మ్యాచ్‌లో రోహిత్ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా విఫలమయ్యాడు. ఫీల్డ్ సెటప్, బౌలింగ్ మార్పుల్లో తడబడ్డాడు. ముఖ్యంగా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆఖరి వికెట్‌ను సాధించలేకపోయాడు. దాంతో నాథన్ లయన్ బోలాండ్ ఆఖరి వికెట్‌కు 61 పరుగులు జోడించారు.

# జింబాబ్వే, అఫ్ఘాన్ తొలి టెస్టు డ్రా

## 197 ఓవర్లలో 699 పరుగుల భారీ స్కోరు

**ఢిల్లీ:** జింబాబ్వే-ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య తొలి టెస్టు డ్రా గా ముగిసింది. మ్యాచ్ చివరి రోజు ఓవర్ నైట్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 515 పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆఫ్ఘన్ 197 ఓవర్లలో 699 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఇక టెస్టు క్రికెట్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. 2021లో అబుదాబిలో జింబాబ్వేతోనే జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ 4 వికెట్లుకు 545 పరుగులు చేసింది.



కాగా జింబాబ్వేతో తొలి టెస్టు ఆఖరి రోజు ఆఫ్ఘనిస్థాన్ కెప్టెన్ హష్మతుల్లా షాహిది 474 బంతుల్లో 246 పరుగులు, 21 ఫోర్లుతో డబుల్ సెంచరీ పూర్తి చేసుకోగా, అఫ్సర్ జజాయ్ 169 బంతుల్లో 113 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి శతకం సాధించాడు. అంతకు ముందు మూడో రోజు రహ్మత్ షా 424 బంతుల్లో 234 పరుగులు, 23 ఫోర్లు, 3 సిక్స్‌లతో డబుల్ సెంచరీ చేశాడు. ఓవరాల్‌గా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో రెండు డబుల్ సెంచరీలు, ఒక సెంచరీ నమోదు కావడం విశేషం. 113 పరుగులతో వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే 34 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 142 పరుగులు చేసింది. మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో రెండు జట్ల కెప్టెన్లు డ్రా కు అంగీకరించారు. రిజల్ట్ రాకపోయినా పరుగుల వరద పారించడం గమనార్హం. కాగా మూడు టీ20, మూడు వన్డే, రెండు టెస్టులు ఆడేందుకు ఆఫ్ఘనిస్థాన్ జింబాబ్వే పర్యటనకు వెళ్లింది. టీ20 సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న ఆఫ్ఘన్, వన్డే సిరీస్‌లోనూ 2-1తో నెగ్గింది. ఇక తొలి టెస్టు డ్రా చేసుకుంది.

# వాణిజ్యం

# ఈ యేడాది పసిడి ఇన్వెస్టర్లకు అనుకూలమే!

**ముంబై, డిసెంబరు 31:** వాస్తవానికి 2024లో పసిడిపై పెట్టుబడులు పెట్టిన వ్యక్తులు నిజంగా గోల్డెన్ డేస్ చూశారు. ఈక్విటీ మార్కెట్లకు ఏమాత్రం తగ్గకుండా గోల్డ్ రాబడులను అందించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అస్థిర ఆర్థిక పరిస్థితులతో పాటు పెరిగిన భౌగోళిక రాజకీయ పరిస్థితులతో సేఫ్ హెవెన్ గోల్డ్ రేట్లు భారీగా పెరగటంతో పెట్టుబడిదారులు మంచి రాబడులను అందుకున్న సంగతి తెలిసిందే. 2010 తర్వాత పసిడి మంచి రాబడులను అందించిన ఏడాదిగా 2024 నిలిచింది. వాస్తవానికి రిటైల్ కొనుగోలుదారులు భారీగా ఆందోళనకు గురైనప్పటికీ పసిడి ధరల పెరుగుదల ఇన్వెస్టర్లను మాత్రం సంతోషంలో ముంచిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటన ప్రకారం రానున్న 2025లో గోల్డ్ రేట్లు మరింతగా పెరగనున్నాయని తెలుస్తోంది.ప్రపంచ వ్యాప్తంగా పెద్ద బ్యాంకులు రానున్న ఏడాది గోల్డ్ రేటు ఔన్సుకు 3,000 డాలర్లకు పెరగవచ్చని అంచనా వేస్తున్నాయి. విలువైన మెటల్ పసిడి ధరలు 2024లో 27 పెరిగి ట్రాయ్ ఔన్స్‌కి 2,617.20 డాలర్లకి చేరాయి. ఇది ఎస్అండ్‌పి 500 అందించిన 25లాభం కంటే మెరుగైన రాబడులను అందించింది. ఈ సంవత్సరంలో క్రూడ్ ఆయిల్ ధరలు కూడా పెరుగుతాయని అంచనాలున్నాయి. సెంట్రల్ బ్యాంక్ రేటు తగ్గింపులు, సురక్షిత మెటల్ లో పెరుగుతున్న పెట్టుబడు లు బంగారం, వెండి ధరలకు మద్దతునిచ్చాయి. అయితే యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపడుతూ అమెరికా అనుకూల విధానాలు ఇతర లోహా లపై ఒత్తిడి తెచ్చాయి. ఈ పరిస్థితులు రానున్న సంవత్సరంలో పసిడి ధరలను ప్రభావితం చేస్తాయని



నిపుణులు చెబుతున్నారు. అమెరికా బ్యాంకింగ్ దిగ్గజాలు 2025లో పసిడి ధర ఔన్సుకు గరిష్ఠంగా 3200 డాలర్లకు చేరవచ్చని అంచనా వేసిన నేపథ్యం లో చాలా మంది గోల్డ్ ఇన్వెస్టర్లు పరిస్థితులను నిశితంగా పరిశీలి స్తున్నారు. అందువల్ల పెట్టుబడిదారులు గోల్డ్ రేట్లు తగ్గిన ప్రతి డిప్‌లోనూ కొనుగోలుకు అవకాశంగా భావించాలని నిపుణులు సూచిస్తున్నారు. పసిడిపై పెట్టుబడి పెట్టాలనుకుంటున్న వారు గోల్డ్ రేట్లు తగ్గినప్పుడల్లా కొత్త పెట్టుబడులను కొనసా గించవచ్చని వారు సూచిస్తున్నారు.

# ఉద్యోగ నియామకాలకు బడా సంస్థల క్యూ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 31:** ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి అధిక మంది యువత ఏఐ, డేటా అనలిటిక్స్ వంటి కొత్త సాంకేతికతలపై ఎక్కువ ఆసక్తి కనబరుస్తున్నారు. ఇక ఈ విభాగాల్లో నియామకాలపై కంపెనీలు సైతం దృష్టిసారించడంతో ఇండియా ఈ యేడాది కాలంలో వర్క్‌ఫోర్స్‌ను మరింత విస్తరించే అవకాశం కనిపిస్తుంది. ఈ కంపెనీల్లో చాలా వరకు నియామకాలు పుంజుకోనున్నాయి. కంపెనీలు కూడా ఇప్పటికే ఉన్న శ్రామిక శక్తి నైపుణ్యాల పెంపుపై దృష్టిసారిస్తున్నాయి. అన్ని రంగాల నియామక విశ్లేషణ ప్రకారం, 2024తో పోలిస్తే 2025లో ఉద్యోగ నియామకాల్లో కనీసం 10 పెరుగుదలను సూచిస్తుంది. సెమీకండక్టర్, స్టార్టప్‌లు, సైబర్ సెక్యూరిటీ, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాలలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలు పెరుగుతాయని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదిత్య మిశ్రా తెలిపారు. డిఎస్ గ్రూప్ కొత్త ఉత్పత్తుల లాంచ్, విస్తరణ ప్రణాళికలకు మద్దతు ఇవ్వడానికి వచ్చే యేడాది తన ఉద్యోగుల సంఖ్యను పెంచుకోవాలని యోచిస్తోంది. అలాగే కోల్‌గేట్ పామోలివ్ కూడా తన శ్రామిక శక్తిని పెంచుకోనుంది. ఇక ఐటీ సేవల సంస్థ టెక్ మహీంద్రా, ఇ-కామర్స్ సంస్థ మీషో క్యాంపస్ రిక్రూట్ మెంట్‌మెంట్ ద్వారా నియామకాలు చేపట్టనుంది. గ్లోబల్ ఆర్గనైజేషన్



భారత్‌లో తమ వ్యాపారాన్ని విస్తరించాలని చూస్తున్నట్లు కోల్గేట్‌పామోలివ్ (ఇండియా) లిమిటెడ్ ఇవిపి హెచ్‌ఆర్ బాలాజీ శ్రీనివాసన్ అన్నారు. వేగవంతమైన వృద్ధిని సాధించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విభిన్నమైన యువ నిపుణులను ఆకర్షించడం ద్వారా సీషో వచ్చే ఏడాది ఇదే వేగాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ సింగ్ తెలిపారు. ఉపాధి అవకాశాలపై ఆయన మాట్లా డుతూ, క్యాంపస్ నియామక ప్రయత్నాలు గణనీ యంగా పెరిగాయన్నారు. గతేడాది కంటే దాదా పు మూడురెట్లు అధికంగా కొత్త నియామకాలు తీసు కోవడమనేది భవిష్యత్తు సన్నద్ధమైన టాలెంట్ పైప్‌లైన్‌ను నిర్మించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందని అన్నారు.

# యూట్యూబర్ల ఆదాయంపైనా టాక్స్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** యూట్యూబ్ ఇకపై కేవలం వీడియో షేరింగ్ ప్లాట్‌ఫారమ్ కాదు. బదులుగా అది గొప్ప ఆదాయ వనరుగా మారింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లో వ్యక్తులు వివిధ రకాల కంటెంట్‌ను పోస్ట్ చేస్తారు. వారు దాని ద్వారా చాలా డబ్బు సంపాదిస్తారు. చాలా మంది యూట్యూబర్‌లు చాలా డబ్బు సంపాదిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆ ఆదాయానికి పన్ను విధించదని కాదు. ఆదాయ వనరు పెరిగినప్పటికీ, అది ఆదాయపు పన్ను చట్టం, 1961 ప్రకారం పన్ను విధిస్తారు. ఈ నియమం ఏమిటో చూద్దాం..యూట్యూబ్ ద్వారా వచ్చే ఆదాయాలు వాణిజ్య ఆదాయ కేటగిరీ కిందకు వస్తాయి. ఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా మొత్తం ఆదాయం కోటి రూపాయలకంటే తక్కువ ఉంటే, డిజిటల్ సృష్టికర్తలు ఆడిట్‌లేకుండా ఐటి రిటర్న్‌లను ఫైల్ చేయవచ్చు. ఒక కోటి రూపాయల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే, రూల్ 6ఎ ప్రకారం ఆడిట్ అవసరం. యూట్యూబ్‌లో వీరి సంపాదన కోటి కంటే ఎక్కువ. వాటిని రూల్ 44ఎబి కింద ఆడిట్ చేయడం తప్పనిసరి. ఈ పనిని ఆడిటర్, చార్టర్డ్ అకౌంటెంట్‌చేయాల్సి ఉంటుంది. మొత్తం ఆదాయం నుండి అన్ని మొత్తాలను తీసివేసిన తర్వాత మిగిలి ఉన్న మొత్తాన్ని నికర పన్ను పరిధిలోకి



వచ్చే ఆదాయం అంటారు. ఒకరి పన్ను బాధ్యత రూ. 10,000 కంటే ఎక్కువ ఉంటే, అతను ముందుగా పన్ను చెల్లించాలి. ఈ అడ్వాన్స్ ట్యాక్స్ ఏడాదికి నాలుగు సార్లు వసూలు చేస్తారు. జూన్ 15 వరకు 15 శాతం, సెప్టెంబర్ 15 వరకు 45 శాతం, డిసెంబర్ 15 వరకు 75 శాతం, మార్చి 15 వరకు 100 శాతం. భారతదేశంలో యూట్యూబ్ నుండి వచ్చే ఆదాయం 18 శాతం చొప్పున జీఎస్‌టికి లోబడి ఉంటుంది. యూట్యూబర్స్ జీఎస్‌టి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

# గత యేడాది అధిక లాభాలు పంచిన ఐపిఒలు ఇవే..

**ముంబై, డిసెంబరు 31:** గత యేడాది దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపిఒల హవా కొనసాగిన విష యం విదితమే. 2024లో మెయిన్ బోర్డు నుంచి మొత్తం 91 ఐపిఒకు రాగా, సుమారు 1.59 లక్షల కోట్లు నిధుల్ని సమీకరించాయి. కాగా పబ్లిక్ ఇష్యూకి వచ్చిన కంపెనీల్లో హ్యుండాయ్ మోటార్స్ ఇండియా, స్విగ్గీ, ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ వంటి టాప్ కంపెనీలున్నాయి. కానీ చిన్న కంపెనీ ఐపిఒలే ఈ యేడాది అత్యధిక లాభాలను ఆర్జించడం విశేసం. కాగా 2024లో అత్యంత విజయవంతమైన ఐపిఒగా జ్యోతి సిఎన్సీ ఆటోమేషన్ నిలిచింది. సుమారు 72 కోట్ల నిధుల్ని సమీకరించాలనే



లక్ష్యంతో జనవరిలో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ ఐపిఒకు సబ్‌స్క్రైబ్ చేసుకున్న ఇన్వెస్టర్లు దాదాపు 309 శాతం లాభపడ్డారు. ఈ జాబితాలో 224 శాతంతో కెఆర్‌ఎన్ హీట్ ఎక్ఛేంజర్, 192 శాతంతో ప్రీమియర్ ఎనర్జీస్ తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఇక అత్యధిక నష్టాలను చవిచూసిన ఐపిఒగా పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ నిలిచింది. మార్చిలో మార్కెట్లోకి వచ్చినప్పటి నుంచి ఈ కంపెనీ షేర్లు 44శాతం క్షీణించాయి. ఆ తర్వాతి స్థానాల్లో కేపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, వెస్టన్ క్యారియర్స్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

# పోస్టాఫీసులో బెస్ట్ సేవింగ్స్ స్కీమ్స్..


**ముంబై, డిసెంబరు 31:** పొదుపు అనేది ప్రజల జీవితాల్లో నిత్యావసరంగా మారింది. పొదుపు లేకుంటే భవిష్యత్తులో ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం కష్టంగా మారడంతో పొదుపు పథకాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దీని కారణంగా అనేక బ్యాంకులు పొదుపు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తున్నాయి. ఆ విధంగా పోస్టాఫీసుల ద్వారా కూడా ప్రభుత్వం పొదుపు పథకాలను అమలు చేస్తోంది. ఈ పరిస్థితిలో 2024లో పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పొదుపు పథకాలకు ఎంత వడ్డీ చెల్లిస్తున్నారో వివరంగా చూద్దాం. పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ ప్రణాళిక: పోస్టాఫీసులద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పోస్టాఫీసు నెలవారీ ఆదాయ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని ఇస్తుంది. ఇది బెస్ట్ అవాంతరాలు లేని పొదుపు పథకంగా పరిగణించబడుతుంది. పోస్టాఫీసుల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కిసాన్ వికాస్ పత్ర పథకం సంవత్సరానికి 7.5 శాతం వరకు అందిస్తుంది. ఇది భారతీయులకు అత్యు త్తమ పథకంగా ఉంది. పోస్టాఫీసుల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్లల కోసం ప్రత్యేక పథకంగా ఉంది. పది సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఈ పథకం పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 8.2 శాతం వడ్డీని అందిస్తుంది. భారత దేశంలోని చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను అమలు చేస్తుంటే, ప్రభుత్వం కూడా పోస్టాఫీసుల ద్వారా ఈ పథ కాన్ని అమలు చేస్తోంది. ఒకటి నుండి



ఐదు సంవ త్సరాల కాల వ్యవధితో ఈ పథకం కోసం ప్రభు త్వం సంవత్సరానికి 6.90 శాతం నుండి 7.50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది.

# రెడ్‌టేప్ ఒక్క షేరు కొంటే 3 షేర్లు ఫ్రీ!

**ముంబై, డిసెంబరు 31:** స్మాల్ క్యాప్ స్టాక్ రెడ్‌టేప్ ఇటీవల కీలక ప్రకటన చేసింది. ఇన్వెస్టర్లకు బంపరాఫర్ ఇచ్చింది. బోనస్‌షేర్లతో పాటు డివిడెండ్ కూడా ప్రకటించింది. ఈక్విటీ షేర్ హోల్డర్లకు 3:1 రేషియోలో బోనస్ షేర్లను ఇచ్చింది. ఈ లెక్కన ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతి షేరుకు అదనంగా 3షేర్లు వస్తాయని చెప్పొచ్చు. అంటే ఇన్వెస్టర్ దగ్గర 100 షేర్లు ఉంటే అదనంగా 300 షేర్లు ఫ్రీగా వస్తాయన్న మాట. ఈ లెక్కన రూ.2 ముఖ విలువతో మొత్తం 41,46,05,700 ఈక్విటీషేర్లను బోనస్‌గా ఇవ్వనున్నట్లు ఈ మేరకు కంపెనీ, స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ఈ మేరకు బోర్డు సభ్యులు ప్రతిపాదించినట్లు వెల్లడించింది. అయితే ఇంకా బోనస్ షేర్లకు సంబంధించి రికార్డు డేట్‌ను ఇంకా ప్రకటించలేదు. దీనిపై త్వరలోనే ప్రకటన వచ్చే అవకాశం ఉంది. రికార్డ్ డేట్ అంటే ఆ తేదీ లోపు కంపెనీ షేర్లను కలిగి ఉన్నట్లయితే వారు బోనస్ షేర్లు పొందేందుకు అర్హత పొందుతారని చెప్పొచ్చు. బోనస్ షేర్లతో పాటు రెడ్‌టేప్ మరో ప్రకటన చేసింది. అర్హులైన ఇన్వెస్టర్లకు రూ. 2 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. దీనికిమాత్రం రికార్డు తేదీని ప్రకటించింది. ఇంటీరియమ్ డివిడెండ్ పొందేందుకు జనవరి 3ను రికార్డుతేదీగా స్పష్టంచేసింది. ఆలోపు షేర్లు ఉన్న వారికి ప్రతి ఈక్విటీషేరుపై రూ.2 అందుతుంది. ఈ కంపెనీ




విషయానికి వస్తే, ఇదిషూ, క్లాతింగ్ మాన్యు ఫ్యాక్చరర్. 1996లో దీనిని స్థాపించారు. హెడ్‌క్వార్టర్స్ ఇండియాలోనే ఉంది. ట్రెండ్ లైన్ డేటా ప్రకారం, ఈ కంపెనీ బోనస్‌షేర్లను ప్రకటించడం ఇదే తొలిసారి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.